విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd. No. H/VJ 47

విశాలాంధ్ర

704867

సంపుటి 26 సంచిక 235 | విజయవాడ 20—12—76 సోమవారం | 6 పేజీలు 30 పైసలు

త్వరలో కొత్త రూపాయి నోట్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 19

కేంద్ర ప్రభుత్వం త్వరలో కొత్త రూపాయి నోట్లు విడుదలచేయబోతుంది. కొత్త నోట్ల డిజైన్‌లో మార్పేమీ వుండదుకాని దీనిపై ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి డాక్టర్ మన్‌మోహన్‌సింగ్ సంతకం మాత్రమే (ఇంగ్లీషులో) వుంటుంది.

ప్రస్తుతం యం. జి. కౌల్ సంతకం వున్న ఒక రూపాయి నోట్లుతో సహా అంతకుముందున్నవి కూడా చెల్లుతాయని అధికార ప్రకటనలో తెలిపారు.

సంక్షిప్త వార్తలు

జమైకా ఎన్నికల ఫలితాలపై హర్షం

హవానా, డిసెంబర్ 19

జమైకా ప్రధాన మంత్రి మిచెల్ మన్లీ పార్టీ విజయంపట్ల మెజారిటీ అలీనదేశాలు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నాయని క్యూబా దినపత్రిక గ్రాన్మా తెలిపింది.

అస్థిరత్వ కుట్రలకు వ్యతిరేకంగా యీ విజయం సాధించినట్లు గ్రాన్మా పేర్కొంది. మన్లీ ప్రభుత్వం దేశంలో విప్లవ పరిణామ క్రమ విధానాన్ని, విదేశాంగ విధానంలో సరైన విధానాన్ని అమలుపరుస్తున్నట్లు గ్రాన్మా తెలిపింది.

ఇరాన్‌లో ఐదు రోజులపాటు పర్యటించేందుకు బల్గేరియా ప్రధాని మంత్రి టోడోరోవ్ నిన్న ఇక్కడకు వచ్చారు.

వివిధ రంగాలలో రెండు దేశాల మధ్య సహకారంపై టోడోరోవ్ ఇరాన్ ప్రధానితో చర్చిస్తారు.

ఒలింపిక్ కమిటీ కార్యాలయంలో బాంబు ప్రేలుడు

మిలాన్: మిలాన్‌లోని ఇటలీ ఒలింపిక్ కమిటీ కార్యాలయం ముందు నిన్న బాంబు ప్రేలుడు సంభవించింది,

చిలీలో జరిగిన డేవిస్ కప్ పోటీలో పాల్గొనాలని కమిటీ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా యీ ప్రేలుడు జరిగినట్లు భావిస్తున్నారు.

స్మగ్లర్లకు శిక్షలు

వార్సా: వందలాది పెయింటింగ్‌లు, బంగారాన్ని స్మగ్లింగ్ చేసిన ముఠా నాయకుడిద్దరికి 25 సంవత్సరాల జైలు శిక్షను విధించారు.

వారిలో ఒకరు కళాఖండాల డీలర్ [illegible] కార్యాలయంలో [illegible]. ఈ ముఠాలోని మరో 10 మందికి నాలుగునుండి పన్నెండు సంవత్సరాల వరకు శిక్షలు విధించారు.

ఈ కేసుపై సంవత్సరంపాటు విచారణ జరిగింది. అనేక సంవత్సరాలుగా యీ ముఠా స్మగ్లింగ్ ద్వారా పోలెండ్‌కు కోట్లాది రూపాయల నష్టాన్ని తెచ్చిపెట్టిందని తీర్పు చెప్పిన న్యాయమూర్తి అన్నారు.

కాంగ్రెస్‌లో అభివృద్ధి నిరోధక, అవకాశవాద శక్తుల చొరబాటు

అప్రమత్తంగా వుండాల్సిందిగా కె. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ ఎ. కె. ఆంథోని విజ్ఞప్తి

కొచ్చిన్, డిసెంబర్ 19

ప్రధాని శ్రీమతి గాంధి కార్యక్రమాలను బలపరుస్తున్నామనే సాకుతో కాంగ్రెస్‌లో చొరబడటానికి ప్రయత్నించే అభివృద్ధినిరోధక అవకాశవాదశక్తులపట్ల అప్రమత్తంగా వుండవలసిందిగా కేరళ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటి అధ్యక్షులు శ్రీ ఎ. కె. ఆంథోని యూత్ కాంగ్రెసు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

ఎర్నాకుళంజిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యాన జరిగిన 21 రోజుల పాదయాత్ర ఉద్యమ ముగింపు సందర్భంగా ఆల్వేల్‌లో గత రాత్రి జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

కేంద్ర సమాచారశాఖ డిప్యూటి మంత్రి శ్రీ ధర్మవీర సిన్హా ప్రసంగిస్తూ భారత్ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవద్దని, సైద్ధాంతికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, స్వంత విధానాలను భారత్ అనుసరించటాన్ని అనుమతించవలసిందిగా విదేశీ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

విదేశీ సహాయంకోసం భారతదేశం దేవురించబోదని ప్రపంచానికి చాటి చెప్పింది. అత్యవసర పరిస్థితి ప్రకటించబడిన తరువాత భారత్‌లో పారిశ్రామికాభివృద్ధి పెరిగింది. ఆర్థిక పరిస్థితికూడా మెరుగుపడిందని ఆయన అన్నారు.

భారత ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకుంటే మీ చేతులు మీరే కాల్చుకొనక తప్పదని విదేశీ ప్రభుత్వాలను ఆయన హెచ్చరించారు.

అదనపు ఉపాధిని కల్పించటం, అక్షరాస్యత కేంద్రాలను ప్రారంభించటంవంటి నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపట్టినయూత్ కాంగ్రెసుకు ఆయన ప్రశంసించారు.

రాష్ట్ర యూత్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యం. వి. సుధీరన్ ప్రసంగిస్తూ తమ కార్యక్రమాలకు ప్రజలనుండి మంచి మద్దతు లభించిందన్నారు.

కేంద్ర పౌర సరఫరాల స్టేట్ మంత్రి శ్రీ ఎ. సి. జార్జి కూడా సభలో ప్రసంగించారు.

ఎర్నాకుళంజిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. శివరామన్ నాయకత్వాన 16గురు సభ్యులుగల యూత్ కాంగ్రెస్ పాదయాత్ర బృందం నవంబరు 27న కుత్తట్టుకులంనుండి బయలుదేరి జిల్లాలోని 112 పంచాయితీలలో మొత్తం 800 కిలోమీటర్ల దూరం పర్యటించి 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని గురించి ప్రజలకు వివరించింది.

కేరళలో సాఫీగా కార్యక్రమాలు

శ్రీ ఆంథోని పత్రికా గోష్ఠి

కోజికోడ్ డిసెంబరు 19

జాతీయ స్థాయిలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల మధ్య తలెత్తిన విభేదాల ప్రభావం కేరళ ఐక్య సంఘటన మంత్రివర్గంపై వుండబోదని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎ. కె. ఆంథోని నేడు యిక్కడ పత్రికల వారితో అన్నారు.

కేరళ ఐక్య సంఘటన కాల పరిమితితో కూడిన కనీసకార్యక్రమంపై పనిచేస్తుందని, జాతీయ స్థాయిలో ఉత్పన్నమైన భిన్నాభిప్రాయాలు కేరళలో పని తీరును తలక్రిందులు చేయాల్సిన అవసరం లేదన్నారు.

ఐక్య సంఘటన తాజాగా కనీస కార్యక్రమాన్ని కూడా రూపొందించుకొంటుందన్నారు.

సంఘటన కమిటీ నియమించిన సబ్‌కమిటీ రేపు సమావేశమౌతుందన్నారు.

నూతన కార్యక్రమానికి రూపకల్పన చేయటమేకాకుండా గతకార్యక్రమాన్నికూడా సమావేశం సమీక్షిస్తుందన్నారు.

అభివృద్ధి సాధనకు వనరుల సమీకరణ

జైపూర్, డిసెంబరు 19

ద్రవ్యోల్బణం లేకుండా త్వరితగతిన అభివృద్ధి రేటును. అవసరమైననిధివనరులను సమీకరించటం ద్వారా సాధించవచ్చునని ప్రణాళిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ శంకర్ ఘోష్ అన్నారు.

"ప్రణాళిక, ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత లక్ష్యాలు-సవాళ్లు"అన్నఅంశంపై మాట్లాడుతూ వ్యవసాయ రంగంతో పాటు అన్ని రంగాలలో నూతన వనరులను సమీకరించాలని, ఇరిగేషన్, విద్యుత్ ప్రాజెక్టులలో నష్టాన్ని తగ్గించుకోవాలని ఆయన అన్నారు.

ప్రభుత్వ వ్యయం పెరుగుతున్న దృష్ట్యా ఉత్పత్తికూడా అదే స్థాయిలో పెరగనట్లయితే ద్రవ్యోల్బణం అనివార్య మన్నారు.

ప్రస్తుత సంవత్సర ధరలపై కొంత వత్తిడి వున్నప్పటికి మొత్తంమీద ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుందన్నారు.

కార్ల అమ్మకంపన్ను 6 శాతానికి తగ్గింపు

కేరళ ప్రభుత్వంచే

తిరువనంతపురం, డిసెంబర్ 19

మోటారుకార్లపై ప్రస్తుత మున్న 12 శాతం అమ్మకంపన్నును కేరళ ప్రభుత్వం 6 శాతానికి తగ్గించింది.

గత జులై 14 వ తేదీననే ఈ పన్నును 15 శాతం నుండి 12 శాతానికి తగ్గించటం జరిగింది.

తేలికరకపు డీసెల్ వాహనాలు, మోటార్ వాహనాల టైర్లు, టెలివిజన్ సెట్లపై కూడా అమ్మకం పన్నును 15 శాతం నుండి 9 శాతానికి, సంవత్సరానికి రు. 7½ల లైసెన్సు ఫీజు చెల్లించే రేడియోలపై అమ్మకం పన్నును 12 శాతం నుండి 9 శాతానికి రాష్ట్ర ప్రభుత్వం తగ్గించింది

కొబ్బరితోటల పెంపకంపై పరిశోధన

న్యూఢిల్లీ, డిసెంబర్ 19

కొబ్బరితోటల పెంపకంపై పరిశోధన. అభివృద్ధిపై కాసరగోడ్‌లో వచ్చేవారంలో జరుగనున్న ప్రథమ అంతర్జాతీయ గోష్ఠిలో 50 మంది విదేశీయులతోసహా 300 మంది శాస్త్రవేత్తలు పాల్గొన నున్నారు.

బంగళాల, విలాస భవనాల నిర్మాణంలోరు. 10కోట్ల దొంగడబ్బు

—బొంబాయి దాడుల్లో వెల్లడి

బొంబాయి, డిసెంబరు 19

ఆదాయపుపన్ను అధికార్ల ప్రత్యేక దళాలు గత జులైనుంచి బొంబాయి పట్టణంలోని 1048 ఇళ్ళపై దాడులు జరిపి, లెక్కచూపని 10 కోట్ల రూపాయలను బంగళాల నిర్మాణానికి, విలాసభవనాల నిర్మాణానికి పెట్టుబడులు పెట్టిన విషయాన్ని కనుగొన్నారు.

ఆదాయపు పన్ను అధికార్లు నేడిక్కడ పై విషయం తెలిపారు.

దాదాపు 1000 విలాస భవనాలపైనా, 64 బంగళాలపైనా దాడిచేసి సర్వే జరిపామని తెలియచేశారు.

ముఖ్యంగా కంపెనీ యజమానుల తాలూకు భవనాలపై దాడులను కేంద్రీకరించారు.

ఒక దిగుమతి వ్యాపారి బంగళాలో ఆరు పడక గదులు, ప్రత్యేక బార్ గది, వీటన్నింటికీ పాలరాతిగచ్చు వేసినట్లు, కప్పుకు అంతా టేకు చెక్క వాడినట్లు అందులో నాలుగు ఎయిర్ కండిషనర్లు ఉన్నట్లు కనుగొన్నారు.

మరో వ్యాపారి బంగళాకప్పు అంతా ఎక్కువ ఖర్చుతోకూడిన "అలంకరణమయంగా" వున్నట్లు కనుగొన్నారు.

పెళ్ళిళ్ల వగైరా ఉత్సవాలకు పెడుతున్న విపరీతఖర్చులు గురించి ఆరాతీయడానికి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఇప్పటికి బొంబాయిలో 23 వేల ఇళ్ళపై దాడిచేసి సర్వే జరిపామని చెప్పారు.

పూరిగుడిసెల్లో జరిపిన సర్వేలను బట్టి వారిలో 15 శాతం మందికి నెలసరి ఆదాయం వెయ్యిరూపాయలు వస్తున్నట్లు, 5 శాతం వారికి నెలకు రు. 2 వేలకుపైగా వస్తున్నట్లు తెలియవచ్చింది.

కర్ట్ వాల్డ్‌హీమ్‌కు చావన్ సందేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 19

డాక్టర్ వాల్డ్‌హీమ్ నాయకత్వాన ఐరాస ప్రతిష్ఠ, సామర్థ్యం మరింత పెరుగగలదని విదేశాంగశాఖమంత్రి శ్రీ వై. బి. చావన్ తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ఐ.రా.స ప్రధాన కార్యదర్శిగా వాల్డ్‌హీమ్ తిరిగి ఎన్నికయిన సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియచేస్తూ పంపిన సందేశంలో శ్రీ చావన్ పై విధంగా తెలియచేశారు.

ప్రధాని శ్రీమతి గాంధీతో జెకోస్లావేకియా విదేశీ వాణిజ్య మంత్రి అండ్రెజ్ బార్ కాక్.

పొరుగు దేశాలకు రాక్షస బల్లుల బహూకరణ

ఇండోనేషియాచే

జకార్తా, డిసెంబరు 19

చరిత్రకు పూర్వం మనుగడ సాగించిన జంతు జాతి అయిన రాక్షస బల్లులను ఇండోనేషియా ఇరుగు పొరుగు దేశాలకు బహూకరిస్తోంది.

గత వారం అధ్యక్షుడు సుహార్తో "కమోడో"గా పిలువబడుతున్న రాక్షస బల్లుల జంటను మలేషియాకు బహూకరించారు.

అరుదైన ఈ జాతిని ఇండోనేషియా దీవిలోని కొమొడోలో మాత్రమే కనుగొనడం జరిగింది.

సూరబాయాకు చెందిన జంతు శాస్త్రజ్ఞుల బృందం గత జూన్‌లో, కొమొడో దీవిపై వాటిని కనుగొన్నట్లు ఇండోనేషియా జూలాజికల్ గార్డెన్స్ అసోసియేషన్ వెల్లడించింది.

సుహార్తో ఇటీవలనే వాటిని థాయ్‌లాండ్‌కు బహూకరించారు.

ప్రభుత్వాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్ఠవంతం చేయడమే అంతర్జాతీయ జంతువుల మార్పిడిలోని ఉద్దేశమని అసోసియేషన్ చైర్మన్ అంటారాకు తెలిపారు.

పి.ఎల్.-480గోధుమతో ప్రవేశించి త్వరితంగావిస్తరిస్తున్న కలుపుమొక్క

పంటలకూ,పశువులకూ,ఆరోగ్యానికికల్గిస్తున్న అపారమైనహాని

కలకత్తా డిసెంబరు 19

పి. యల్. 480 గోధుమ సరఫరాలతో 19[illegible] [illegible] మనదేశానికి వచ్చిన "పార్థీనియం"అనే ప్రమాదకరమైన కలుపు మొక్కను సమూలంగా నిర్మూలించేం[illegible] [illegible] పథకాన్ని రూపొం[illegible].

[illegible] విభిన్న ప్రాంతాలలోని [illegible] ఈ కలుపు మొక్క [illegible].

[illegible] తెల్ల పూవులుగా [illegible] ఈ కలుపుమొక్క [illegible] కర్ణాటక, తమిళ [illegible] జమ్మూ-కాశ్మీర్, [illegible] వ్యాపించింది.

[illegible] ఈ కలుపు మొక్క [illegible] [illegible] చెందిన [illegible] [illegible] అసోసియేషన్ [illegible] చెప్పారు.

[illegible] వచ్చిన కలుపు మొక్కలు, [illegible] కలుపు మొక్కలు, ప్రత్యేకముగా "పార్థినియం" మన వ్యవసాయానికి వాతావరణానికే కాకుండా ఆరోగ్యానికి కూడా ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయని ఈ అసోసియేషన్‌కు చెందిన మాస పత్రిక "సైన్స్ అండ్ అగ్రికల్చర్" తెలియ చేస్తున్నది.

"పార్థినియం" దురద పుట్టించి చర్మాన్ని ప్రత్యేకంగాముఖం,మెడ, చేతుల వద్ద మిక్కిలి కఠిన పరిచి మొసలిమీద వున్నట్టు పగుళ్ల ఏర్పడుస్తుంది.

జంతు జాలానికి కూడా ఈ కలుపు మొక్క తల నొప్పి పుట్టిస్తుంది. పశువులకు జ్వరం తెక్కి వస్తుంది. పాలుకూడా కలుషితమౌతాయనిఅందరిఅభిప్రాయం. వరి, చెరుకు, కూరగాయలు, ప్రత్తి, బంగాళాదుంపలు, ద్రాక్ష, బెండ, చిక్కుళ్ల ఆదితర పంటలను నష్టపరుస్తుంది.

ఈ కలుపుమొక్క చాలా తొందరగా విస్తరిస్తుంది ఒక మొక్కనుండి 5000 మొక్కలు వస్తాయి. ఇవి నీరు, గాలి ద్వారా వ్యాప్తి చెందుతాయి. అన్ని వాతావరణ పరిస్థితులలో యివి ఎదుగుతాయి

ఒక సంవత్సరంలో నాలుగు జీవిత చక్రాలను ఈ మొక్క పూర్తి చేస్తుంది. అనగా ఒక సంవత్సరంలోనే నాలుగు తరాలు అవతరిస్తాయన్నమాట. ఈ విత్తనాల్లో అంకురం చాలా కాలంపాటు సజీవంగా వుంటుంది. 1.5 మీటర్ల ఎత్తు పెరిగే ఈ మొక్కకు అన్ని హంగులు గల ఈ శాఖ, వేరు మండలం వుంటుంది. దీని నిండా తెల్లని పువ్వులు,పూవుల నిండా విత్తనాలు వుంటాయి.

లైసెన్సు మంజూరు

హైదరాబాదు, డిసెంబరు 19

షుగర్ ఫ్యాక్టరీ బాయిలింగ్ పరికరాల ఉత్పత్తికి గాను తణుకు ఆంధ్ర షుగర్ కంపెనీకి ప్రభుత్వం లైసెన్సు యిచ్చింది.

ప్రస్తుతం వెంకటరాయ పురంలో వున్న పరిశ్రమలోనేసంవత్సరానికి 1000 టన్నుల మేరకు పరికరాలను ఉత్పత్తి చేస్తారు.

ఈ కర్మాగారం 101 మందికి ఉపాధి నిస్తుంది.

51 కోట్ల డాలర్లతో చిలీ సైనిక బడ్జెట్

బ్యూనస్ ఎయిర్స్ డిసెంబరు 19

200 శాతం ద్రవ్యోల్బణం, పెరుగుతున్న నిరుద్యోగం, విపరీతంగా తగ్గిపోయిన పారిశ్రామికోత్పత్తితో తలమునకలైవున్న చిలీ తన దేశ సైనికఖర్చులకునూతన బడ్జెటులో 51.1 కోట్ల డాలర్లు కేటాయించింది.

గత పది సంవత్సరాల్లోకన్నా తక్కువ వున్న మొత్తం బడ్జెటు 577.7 కోట్ల డాలర్లలో 8.8 శాతం సైనిక ఖర్చులకు, శాంతి భద్రతలపరిరక్షణకు కేటాయించింది.

సైనిక ప్రభుత్వాన్ని బలపరుస్తున్న "ఎర్సిల్లా" పత్రిక దీనిపై వ్యాఖ్యానిస్తూ 1977 లో చిలీ ఆర్థిక పరిస్థితి యింకా ఎన్నో లేఆఫ్‌లు, ప్రభుత్వ రంగానికి కోతలు, విదేశీమారకం కొరతలు ఎదుర్కొంటుందని వ్రాసింది.

సాంస్కృతిక అంశాలపై విధించిన పన్నులవల్ల చిలీ ప్రజలు, ఇక పత్రికలు ఏమాత్రం కొనలేరని అలెండే ప్రభుత్వ పతనాన్ని హర్షించిన ఈ పత్రిక విచారం వెలిబుచ్చింది.

చిలీభవిష్యత్తు "పూలబాట"గా వుంటుందని ఖజానా మంత్రి జార్జికావస్ చెప్పిన మాటలను ఈ పత్రిక ఉటంకించింది. ప్రస్తుత బడ్జెటువల్ల ద్రవ్యోల్బణం200శాతం స్థాయి నుండి పడిపోతుందని ఆయన అన్నారు.

చిలీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని విశ్లేషిస్తూ భవిష్యత్ ఏమాత్రం ఆశాజనకంగా లేదని ఈ పత్రిక వివరించింది.

ధనికులను మరింత ధనవంతులగావించి, పేదలను మరింత పేదలుగామార్చి దిక్కులేనివారిగా చేస్తుందని మాజీ ఖజానా మంత్రి చేసిన వ్యాఖ్యతో ఈ పత్రిక ఏకీభవించింది.

1970 తో పోల్చుకుంటే 1975 లో పారిశ్రామిక ఉత్పత్తి 23 శాతం పడిపోయింది. నిరుద్యోగం 20 శాతం పెరిగింది.

నూతన బడ్జెట్‌లో 7.5 శాతం ఆరోగ్యానికి, 1.7 శాతం గృహ వసతులకు, 2.6 శాతం ప్రభుత్వ నిర్మాణాలకు, 6.9 శాతం విద్యకు కేటాయించినట్లు "ఎర్సిల్లా" తెలిపింది.

పట్టాలు తప్పిన గూడ్సు రైలు

పాల్‌ఘాట్, డిసెంబర్ 19

ఈరోడ్‌నుండి ఒలవక్కోట వెళుతున్న ఒక గూడ్సు రైలు 8 బోగీలు వలయార్ స్టేషన్‌వద్ద పట్టాలు తప్పాయి.

జంట మార్గంలో ఒకేదానికి ఏర్పడిన ఆటంకం వలన ఈవిధంగా జరిగింది.

అయితే రైళ్ళ రాకపోకలకు ఎట్లాంటి ఇబ్బంది కలగలేదు.

రైలు లైనుకు ఏర్పడిన ఆటంకాన్ని ఈ రోజు సాయంత్రానికి తొలగించడం జరుగుతుందని ఒలవక్కోట రైల్వే డివిజనల్ ఆఫీసు అధికారులు తెలియచేశారు.

కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత పటిష్ఠతకు లియొనిద్ బ్రెజ్నెవ్ అకుంఠితకృషి

చిలీ జైలునుండి విడుదలయిన లూయీకార్వలాన్ ప్రశంస

మాస్కో, డిసెంబరు 19

కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను, సకల విప్లవ శక్తుల ఐక్యతను సంఘటిత పరచేందుకు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రత్యేకించి ప్రధాన కార్యదర్శి లియొనిద్ బ్రెజ్నెవ్ నిర్వహించిన నిరంతర పోరాటాన్ని చిలీ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లూయీ కార్వలాన్ ప్రశంసించారు.



చిలీ ఫాసిస్టుల జైలునుండి విడుదలైన లూయీ కార్వలాన్ విలేకరులతో మాట్లాడుతూ తన విడుదల కొరకు కృషి చేసిన ప్రపంచ దేశాల శాంతి శక్తులకు కృతజ్ఞతలు తెలియచేశారు, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిద్ బ్రెజ్నెవ్ యీ దిశలో చేసిన కృషి అపారమైందన్నారు.

శాంతి కొరకు యీనాడు జరుగుతున్న పోరాటంతో బ్రెజ్నెవ్ పేరు అనివార్యంగా విడదీయరానిదిగా ముడివడి వుంటుందని చెప్పారు.

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యం, శాంతి, సోషలిజంల కొరకు జరుగుతున్న ఉమ్మడిపోరాటానికి సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న పాత్ర ఎంతగానో దోహద పడుతున్నదని కార్వలాన్ ప్రకటించారు.

ఫాసిస్టు నియంతృత్వానికి వ్యతిరేకంగా చిలీ ప్రజలు జరుపుతున్న పోరాటానికి సోవియట్ ప్రజలు,వ్యక్తిగతంగా బ్రెజ్నెవ్‌అందచేసిన అపారమయిన తోడ్పాటుకు, సంఘీభావానికి హృదయపూర్వక కృతజ్ఞతలను చిలీ ప్రజల తరపున కార్వలాన్ తెలియచేశారు.

నిన్న రాత్రి మాస్కోకు చేరుకున్న కార్వలాన్ కుటుంబ సభ్యులతో కలిసి నగరం వెలుపలగల దాచాలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

బ్రెజ్నెవ్‌కు ఆర్డర్ ఆఫ్ లెనిన్

మాస్కో, డిసెంబరు 19

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిద్ బ్రెజ్నెవ్‌కు 70వ జన్మదినోత్సవం సందర్భంగా అతి ఉన్నత "ఆర్డర్ ఆఫ్ లెనిన్"బిరుదును నేడు బహూకరించారు.

ఈసందర్భంగానే ఆయనకు రెండవసారి 'సోవియట్ వీర' బిరుదును కూడా ప్రదానం చేశారు. సోవియట్ వీర బిరుదు చిహ్నమైన "గోల్డ్ స్టార్"ను అధ్యక్షులు నికొలాయ్ పొద్గోర్నీ క్రెమ్లిన్ సభలో బహూకరించారు.

బ్రెజ్నెవ్‌కు సోవియట్ వీర బహుమతి నివ్వటం యిది రెండవసారి.

అవార్డు ప్రదానోత్సవానికి సోషలిస్టు దేశాల కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీల నాయకులు, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు. సైనిక కమాండర్లు, వివిధ దేశాల అధికారులు హాజరైనారు.

కమ్యూనిస్టు పార్టీకి చేసిన సేవలు, ప్రపంచంలో ఉద్రిక్తతల సడలింపుకు చేసిన కృషి, రెండవ ప్రపంచ యుద్ధంలో ఫాసిస్టు శక్తులపై విజయం సాధనలో నిర్వహించినపాత్రకు గుర్తింపుగా యీఅవార్డులనిచ్చారు.

అభినందన సందేశాలు

మాస్కో, డిసెంబర్ 19

లియొనిద్ బ్రెజ్నెవ్ 70 వ జన్మదినోత్సవ సందర్భంగా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ, సుప్రీం సోవియట్ ప్రెసీడియం, సోవియట్ ప్రభుత్వం తరపున ఆయనకు శుభాకాంక్షలు,అభినందనలు తెలియచేశారు.

ఒక అభినందన సందేశాన్ని పంపిస్తూ "సోవియట్ ఉత్తమ పుత్రుడు, కమ్యూనిస్టు పార్టీ, సోవియట్ ప్రభుత్వ, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో అగ్రశ్రేణి నాయకుడు, శాంతి, సామాజిక పురోగతి పోరాటయోధుడు, అచ్చితమైన మార్క్సిస్టు లెనినిస్టు"గా బ్రెజ్నెవ్‌ను అభివర్ణించారు.

గత పన్నెండు సంవత్సరాలుగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి హోదాలో ఆయన నిర్వహించిన ఫలప్రదమైన కార్యకలాపాలు, దేశంలోను,విదేశాలలో లెనినిస్టు విధానం విజయం కావడానికి దోహదం చేసింది. సోవియట్ ప్రజలు, పార్టీజీవితంలోని ప్రధాన ఘటనలలో ఆయన పేరు మిళితమైవుంది.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 25 వ మహాసభ నివేదికలో బ్రెజ్నెవ్ నిర్దేశించిన శాంతికొరకు, అంతర్జాతీయ సహకారం కొరకు, పీడిత ప్రజల విముక్తి కొరకు మరింతగా పోరాటం జరపాలనే అంశం ప్రపంచ శాంతి, మానవ పురోగతి సాధించాలనే సోవియట్ ప్రజల ఆకాంక్షను ప్రతిబింబిస్తుంది.

సోవియట్ యూనియన్‌లోని 15 రిపబ్లిక్‌ల నుండి కూడా బ్రెజ్నెవ్‌కు అభినందన సందేశాలు అందాయి. దేశంలోను, విదేశీ రంగంలోను సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న విధానానికి కార్మికుల,రైతుల మేధావులతోడ్పాటును యీ సందేశాలలో పునరుద్ఘాటించటం జరిగింది.

సోషలిస్టు దేశాల నాయకులు తమ సందేశాలలో ఉద్రిక్తతల సడలింపుకు, కమ్యూనిస్టు, కార్మికవర్గ ఉద్యమాల పటిష్ఠతకు బ్రెజ్నెవ్ చేసిన కృషిని అభినందించారు.

పాకిస్తాన్‌ను క్రుంగదీస్తున్న విదేశీ రుణభారం

న్యూఢిల్లీ, డిసెంబరు 19

ఆర్థికరూపంలోనూ, ఆయుధాల రూపంలోనూ తెచ్చుకుంటున్న విదేశీ అప్పుల కారణంతో పాకిస్తాన్ సగటు పౌరుడు క్రుంగిపోతున్నాడు.

పాక్ సగటు పౌరుడు విదేశ అప్పుల భారంతో క్రుంగి పోతున్నాడు. ఈ అప్పుల మూలంగా పాక్ పౌరుడు తక్కువ వేతనానికే [illegible] పని చేయవలసి వస్తోంది.

1950 నుంచి ఇప్పటికి విదేశ అప్పులపై వడ్డీలుగానే 1000 కోట్లడాలర్లు విదేశాలకు చెల్లించారు అని లాహోర్ వారపత్రిక "వ్యూపాయింట్" తెలిపింది.

ఈ విదేశ అప్పుల మూలంగా దేశంలో వ్యాపార, పారిశ్రామికవర్గం అనే ఒక చిన్న వర్గం తలెత్తిందని, ఆయుధాల అప్పు రూపంలో వచ్చిన సహాయం మూలంగా అల్ప సంఖ్యాక సైనికవర్గం ఒకటి ఉద్భవించి దేశాన్ని 12 ఏళ్ళ పాటు ఏలిందని ఆ పత్రిక వివరించింది.

అనేక పశ్చిమ దేశాలు పాకిస్తాన్‌కు నెరవరి అధిక వడ్డీలతో అప్పు లిచ్చాయి. పాక్ పౌరులు కష్టపడి సృష్టించిన సరుకులన్నీ విదేశాలకే ఎగుమతి అయ్యాయి అని ఆ పత్రిక పేర్కొన్నది.

సాంకేతిక సహాయక కార్యక్రమాల్లో పాల్గొనడానికివచ్చిన నిపుణులేమో దేశంలో రాజకీయ పాత్ర నిర్వర్తించడానికి ప్రయత్నిస్తున్నారని "వ్యూపాయింట్" వివరించింది,

అదే విధంగా విదేశాల్లో తర్ఫీదు పొంది వచ్చిన నిపుణులేమో తాము శిక్షణ పొందిన దేశాల ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారని ఆ పత్రిక విమర్శించింది.

దుబాయ్‌నుండి పశ్చిమ తీరానికి అరికట్టబడిన స్మగ్లింగ్

న్యూఢిల్లీ, డిసెంబరు 19

దుబాయ్‌నుండి పశ్చిమ తీరానికి దొంగ వస్తువుల రవాణా దాదాపు నిలిచిపోయిందని అధికార వర్గాలు నేడు యిక్కడ తెలిపాయి.

సముద్ర తీరాలు, విమానాశ్రయాలు వంటి ప్రాంతాలలో కస్టమ్స్ అధికారులు తీవ్ర నిఘా వేయటంతో ఈ వస్తు రవాణా నిలిచిపోయింది.

ఢాకాలో ప్రేలుడు

ఢాకా, డిసెంబరు 19

ఢాకాలో నిన్న సాయంత్రం జరిగిన రెండు ప్రేలుడులలో 2. మంది గాయపడ్డారు.

గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్పించారు, ప్రేలుడులో నాలుగు ప్రయివేటు కార్లు, ఒక ఆటో రిక్షా దెబ్బతిన్నవి.

సంఘ వ్యతిరేక శక్తులు ప్రేలుడు పదార్థాలను విసిరివేయగా యీ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు.

ఫాలోఆన్‌కు గురైన భారత్; 122 పరుగులకే ఆలౌట్

న్యూఢిల్లీ, డిసెంబరు 19

భారత్, యం. సి. సి. ల మధ్య ఇక్కడ జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టు మ్యాచ్‌లో నేడు భారత్ తన మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 122 పరుగులకే ఆలౌట్ అయి ఫాలో ఆన్‌కు గురైంది.

లంచ్ విరామ సమయం తరువాత 35 నిమిషాలకు భారత్ ఆలౌట్ అయ్యింది.

యం.సి.సి జట్టులోని జాన్‌లీవర్ అత్యద్భుతంగా బౌల్‌చేసి కేవలం 46 పరుగులు ఇచ్చి 7 వికెట్లు తీసుకున్నారు. క్రిస్‌ఓల్డ్ రెండు వికెట్లు, అండర్‌వుడ్ ఒక వికెట్ తీసుకున్నారు.

నిన్న ఆట ముగిసే సమయానికి 4 వికెట్లనష్టానికి భారత్ 51 పరుగులు చేసింది. నిన్న అవుట్ కాకుండావున్న గవాస్కర్ బ్రిజేష్‌పటేల్ నేడు మొదటిగంటలో నిలకడగా బ్యాట్‌చేసి 40 పరుగులు సాధించారు

ఆట రెండవ గంటలో లీవర్ బౌలింగ్‌లో వికెట్‌కీపర్ నాట్ క్యాచ్ చేయగా బ్రిజేష్ పటేల్ 33 పరుగులుచేసి ఔటయ్యారు. తరువాత లీవర్ బౌలింగ్‌లోనే విల్లిస్‌క్యాచ్ చేయగా గవాస్కర్ ఔటయ్యారు.

లంచ్ విరామ సమయానికి ముందు చివరి ఓవర్ చివరి బాల్‌లో అండర్‌వుడ్ బౌలింగ్‌లో విల్లిస్‌క్యాచ్ చేయగా పార్థసారథిశర్మ ఔటయ్యారు. లంచ్ విరామ సమయానికి 7 వికెట్ల నష్టానికి 103 పరుగులు చేసింది.

లంచ్ తరువాత కిర్మాణి 13 పరుగులకు బేడి, చంద్రశేఖర్‌లు ఒక్క పరుగుకూడా చేయకుండాను ఔటయ్యారు. [illegible] 3 పరుగులతో ఔట్ కాకుండా వున్నారు.

మొదటి ఇన్నింగ్స్‌లో యం. సి. సి. 259 పరుగుల ఆధిక్యతను సంపాయించింది.

రెండవ ఇన్నింగ్స్‌లో 1 వికెట్‌కు 82 పరుగులు

ఫాలోఆన్‌కు గురైన భారత జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో నేటి సాయంత్రం ఆటముగిసే సమయానికి ఒక వికెట్ నష్టానికి 82 పరుగులు చేసింది.

రెండవ ఇన్నింగ్స్‌ను సునీల్‌గవాస్కర్, గైక్వాడ్‌లు ప్రారంభించారు. భారత్ స్కోర్ 20 పరుగులు వుండగా విల్లిస్ బౌలింగ్‌లో గైక్వాడ్ 11 పరుగులుచేసి ఔటయ్యారు.

గైక్వాడ్ స్థానంలో వచ్చిన పార్థసారథి శర్మ, గవాస్కర్‌లు కలిసి భారత స్కోరును 82 పరుగులకు పెంచారు.

ఆట ముగిసే సమయానికి గవాస్కర్ 41 పరుగులతో, పార్థసారథి శర్మ 24 పరుగులతో ఆడుతున్నారు.

గ్రంథ సమీక్ష

మహాకవి షేక్స్పియర్

భాష్యకారుడు : లక్ష్మీకాంతమోహన్
వెల రు. 16-00
ప్రకాశకులు : శ్రీ సరస్వతీ బుక్ డిపో
చార్‌కమాన్, హైద్రాబాద్-500002

ఇది మహా నాటక రచయిత షేక్స్పియర్‌పై సవిమర్శక గ్రంథం. ఇందులో ఆయన తాత్విక దృక్పథం, పాత్రలు, సంగీత ప్రియత్వం, పద్య కావ్యాలు వగైరాలపై విమర్శ వుంది.

ఈ గ్రంథం పేరు "మహాకవి షేక్స్పియర్" అని ఎందుకు పెట్టారో అర్థం కావడం లేదు. షేక్స్పియర్ నాటకాల్లో గొప్ప కవిత్వం వున్న మాట నిజం. అయితే ఆయన ప్రధానంగా గొప్ప నాటక రచయిత. ఇందులో ఆయనను దర్శించిందికూడా నాటక రచయితగానే.

పోతే షేక్స్పియర్ రచనా శిల్పం గురించి ఇందులో చాలా తక్కువే రాశారని పిస్తుంది. పాత్ర చిత్రణతో ముఖ్యంగా పాత్రల పరస్పర విరుద్ధ గుణాలను ప్రతిభావంతంగా ప్రదర్శించడంలో ఆయన కాయనే సాటి అంటారు విమర్శకులు.

ఒక వ్యక్తియొక్క ప్రవృత్తి మేరకే అతని ప్రవర్తన వుండదు. అంటే ప్రవృత్తి మేరకే - యాళ్ళకర్ర గీతల్లాగా ప్రవర్తన వుండదు. అనురాగం, అనుకంపంలాటి సద్గుణాలున్న వ్యక్తి కూడా ఒక్కోసారి పరిస్థితులకు లోబడికానీ, లేదా తనలోని దుర్గుణాలు ఆ ప్రత్యేక సందర్భంలో సద్గుణాలను జయించడంవల్ల కానీ - చెడ్డగా అంటే ఎదుటివారికి హాని కలిగించే విధంగా ప్రవర్తిస్తుంటాడు. మళ్ళీ వెంటనే తన ప్రవర్తనపట్ల తానే విచారం చెందుతుంటాడు. ఇలాటి సన్నివేశాలను రూపు కట్టించడంలో షేక్స్పియర్ అద్వితీయుడు. ఈ అంశాన్ని సోదాహరణంగా వివరించి వుంటే బాగుండేది.

షేక్స్పియర్ రాసిన సానెట్ల సంఖ్య ఇవ్వకున్నా అట్టే నష్టంలేదు. కానీ ఆయన నాటకాల్లో తరచుగా కనిపించే కమ్మని కవిత్వం గురించి వివరించకపోవడం లోపమే. ముఖ్యంగా మాక్బెత్ పాత్ర స్వగతాల్లో జాలువారిన కవితా ప్రవంతిని తల్చుకుంటేనే వళ్ళు పులకరిస్తుంది.

ఈ పుస్తకానికి మహాకవి షేక్స్పియర్ అని పేరు పెట్టికూడా ఆయన కవిత్వాన్ని పరామర్శించడం జరగలేదన్నదే బాధ.

మొత్తంమీద లక్ష్మీకాంత మోహన్ ప్రయత్నం హర్షించ తగిందే. బడ్జెట్ సంగ్రహ స్వరూపం లాగా దీన్ని షేక్స్పియర్ సంగ్రహ స్వరూపం అనొచ్చు. నాటక రచయితగా షేక్స్పియర్ అంత స్వరూపాన్ని ఇందులో ప్రతిభావంతంగా ప్రదర్శించలేక పోయారనడం అవాస్తవం కాదనుకుంటా.

—యస్సార్.

విశిష్ట భారతి

రచన :
డా॥ త్రిపురనేని వెంకటేశ్వరరావు
కవిరాజ సాహిత్య విహారము,
గుడివాడ.
వెల: లేదు.

'విశిష్ట భారతి' పేరిట అప్పుడప్పుడు రాసిన సీస పద్యాలను సంకలనం చేశాడు రచయిత. పేజీకొక సీసం పద్యం చొప్పున 73 పద్యాలను ప్రచురించాడు.

ఒక ఉత్పలమాల, మత్తేభం దీనికి అపవాదు.

ఈ పద్య సంపుటిని విద్యాశాఖామాత్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావుకు అంకితం చేశారు- సాహిత్యసామ్రాట్టు బిరుదాంకితు లయిన కవిగారు.

అభ్యుదయకవి అయిన వెంకటేశ్వరరావు 'మన సంస్కృతి' అన్న శీర్షికతో సంస్కృతిని గూర్చి చర్చించారు.

సంస్కృతి లేక ఎదం కల్చర్ అన్న ఆంగ్ల పదానికి అనువాదంగా వాడుతున్నామని, దీని పుట్టుక సూర్యరాయాంధ్ర నిఘంటువు ప్రకారం పూర్వమున్న నిఘంటువులలో లేదని పరిష్కృత, భాష, సంస్కారము: నాగరికత, మతము సిద్ధాంతాలు మాత్రమే సంస్కృతి కాదని, గ్రాంధిక భాషలో 8 పేజీల వ్యాసం వ్రాశారు టాయిన్బీ గాంధీజీ. కాంట్, మూర్, కొవిట్, ఇలియట్‌ల నిర్వచనాల్ని ఉటంకించారు.

"[illegible] వాడుట మనుషుల సంస్కృతికి సంబంధించినదే కాని చెప్పుచున్నాడు" అని నెహ్రూ వ్యాసంలో చెప్పుకొని వ్యాయం చేయుటాడు మానవ యొక్క ప్రభావం సంస్కృతిమీద వుంటుందని ఏ భౌతికవాది [illegible] తలరు.

సాహిత్యాన్ని సంగీతాన్ని, లెస్సను కూడా అన్నిట్లోనూ చర్చించవలసి ప్రయత్నం చేయగా సంస్కృతికి ఎది తమదైన నిర్వచనాన్ని యిచ్చారు. వారి మాటల్లోనే చెప్పాలంటే

"సంస్కృతిలో సూచింపబడిన ఉపవన విధానముగాని [illegible] గాను [illegible] సంచినని గాను భాషలోనే ఎందుకు రాయవలె గ్రంథాలలోను సుందరుడు నాయుడు [illegible] పాదము [illegible] అది యొక్క అంశంమాత్రమే. నాయుడొక్క జీవితానకు కొంత రూపం మిగుల్చినది. వైశిష్ట్యమునిచ్చునది, సంస్కృతి యొక్క యనిర్వచనీయమైన అనుభవ వేద్యమైన నొక యాంత్రిక శక్తి విశేషముల ముద్ర ఫలము. ఒక జాతికేకాక దానికి చెందిన ప్రతి వ్యక్తికి ఒక విలక్షణత నొసంగు నొక దివ్య ప్రభావ విశేషము.

ఇలా సామాజిక పరమైన సంస్కృతిని ఒక బ్రహ్మ పదార్థంచేసి వేశారు. ఇంతకు మించి రాయడానికి ఇది చోటుకాదు. అభ్యుదయ కవులనుకునేవారికి యిలాంటి గందరగోళం ఆలోచనలు యెంతవరకు సమంజసం ?

ఇక కవిత్వానికి వద్దాం.సీస పద్యాలను ధారాశుద్ధిలో బాగానే నడిపారు.అక్కడక్కడా జాతీయాలు, నుడికారాలు సామెతలు బాగానే వాడుతున్నారు. కాని ఛందో బందో బస్తుల తాకిడికి వాటి రూపం అక్కడక్కడా మారింది.

భరతమాత అన్న మకుటంతో యొక్క పద్యాలు శతక సంప్రదాయాలలో నడిచాయి.

"66 పేజీనుండి 73 వ పేజీదాకా వున్న 'అన్నదాత' అన్న మకుటంగల పద్యాలు పుస్తకంలో లేకుంటే బాగుండేవి.

పుస్తకం మొదట్లోవున్నసత్కవిసామ్రాట్టు మహారథులు, అతిరథులు అన్నశీర్షిక కింద వున్న పద్యాలు కవిగారి వంశాన్ని గురించి ప్రబంధ పక్కీలో నడిచాయి.

"భరతమాత"అన్న మకుటంగలపద్యాల్లోని భావాలతో పేచీలేదు. తోగాని యివి. చదువులంటే దేశభక్తిని గూర్చి రాసిన తెలుగు రొమాంటిక్ యుగం పునశ్చరణ అనిపిస్తుంది. కాని అభ్యుదయ కవియైన రచయిత నుండి నూతన దృక్కోణపు వెలుగులు ఆశిస్తారు.- పాఠకులు. అందులో అన్యాయం లేదు.

—కాంచనపల్లి

"అతిథి దేవుళ్ళొస్తున్నారు"

నాటిక
ఆదివిష్ణు
వెల: 2 రూపాయలు
ప్రచురణ : అరుణా పబ్లిషింగ్ హౌస్
విజయవాడ-2

సీతాపతి-పద్మా నవ దంపతులు. చిన్న మూడు గదుల అద్దెఇంట్లో క్రొత్తగాకాపురం పెడతారు. వారి మీదికి ఇంట్లో అడుగు పెట్టి పెట్టగానే పద్మ స్నేహితుడు రాగా ఆమె మతిమరుపు భర్తా, తర్వాత సీతాపతి తోక లేని కోతుల్లాంటి మిత్రబృందమూ, ఆ తరువాత వాళ్ళ ఆఫీసరూ దండెత్తి వాళ్ళకున్న రకరకాల బలహీనతలతో వీళ్ళను సుఖమూ, శాంతి లేకుండా చేస్తారు. వీళ్ళందర్నీ వదలించుకొని చివరకు ఏకాంతాన్ని సాధిస్తారు. అనేక రకాలుగా హాస్యాన్ని ప్రవేశపెట్టారు శబ్దాలంకారం చేసుకొని, మేనరిజమ్స్ ద్వారా, ఇంకా ఎన్నో రకాలుగా, ఆఖరికి రచయిత నవ్వించే ప్రయత్నంలో చాలా పాపులర్ అయిన బూతుజోక్‌ను అంతర్నాటకంగా నడిపించారు. ఇది వారికే చెల్లుతుంది.

సీతాపతిచేత అతని మిత్రుడు కవి శ్రీతో ఇలా అనిపిస్తారు : "అవునా ! ఈ వేదన అర్గ్యుమెంట్‌రా మిమ్మల్ని పాడుచేసేది. ఎప్పుడో ఎక్కడో ఏదో జరిగిందని అది ప్రపంచమంతా వ్యాపిస్తుందని నమ్మిరాస్తారు. ఏ కంటికి కనిపించే ఆవగింజకి మేరు పర్వతమని పేరు పెట్టారు. "ఎంత తెలివిగా ఆలోచించి, అన్వయించి అర్థం చెప్పినా ఆ కలానికి వున్నది. పాఠియో, తెలుకోండో తెలియదు.

పందనోటు

(నాటిక)
రచన: ఆదివిష్ణు
వెల రు. 2-00
ప్రచురణ : అరుణా పబ్లిషింగ్ హౌస్-విజయవాడ - 2

గోవిందరాజులు రిటైరయిన మధ్య తరగతి కుటుంబీకుడు. కేశవరావు అతని కొడుకు, ఉద్యోగి. సుబ్బారావు, కాంతారావు, పద్మనాభం అతని కొడుకులు. కేశవరావు పై ఆపీసరు కేశవరావు కోటు కంపుకొడుతున్నదంటాడు. ఆ మాట ఆఫీసర్‌గాడుకు పద్మనాభంతో అంటాడు.

అతడు కోటు తీసుకెళ్ళి కాల్చేస్తాడు కేశవరావుకు ఓవర్‌డ్యూ పంపరూపాయల యిస్తాడు. తండ్రికి ఏనాడూ ఏమ్మి యివ్వలేకపోయాననుకున్న కేశవరావు పందనోటు తండ్రికిస్తాడు. ఆయన తన చేస్తో డబ్బు యిచ్చి ఇంటర్వ్యూకి పంపిస్తే మనుమడికి ఉద్యోగం వస్తుందని సుబ్బారావుచేతికిస్తాడు సుబ్బారావు దానిమీద లైసెన్సు కట్టకుండా ఆ డబ్బును గతంలో ఇంటర్వ్యూకి సర్దిన తమ్ముడు కాంతారావు కిస్తాడు. పద్మనాభం అన్నతెచ్చి లైసెన్సు ఇదివరకేకట్టే రాడు. అది చూపించగానే కాంతారావు ఆ పందనోటు తమ్ముడు పద్మనాభాని కిచ్చేస్తాడు. పద్మనాభం కొత్తకోటు కుట్టించుకొమని తండ్రికిచ్చేస్తాడు. అంతా ఎవరికి వారే "అతి రహస్యం" బట్టబయలు చేస్తారు. మధ్యతరగతి అభిమానాల్ని ఆప్యాయతల్ని ఇబ్బందుల్ని చక్కగా చిత్రించారు. దాని ద్వారా బాగుంది. అందర్నీ మెప్పించిన 'హనుమాను' పాత్ర ద్వారా హాస్యాన్ని ప్రవేశపెట్టారు.

స్త్రీ పాత్ర లేని, రంగస్థలంలో అనువైన నాటిక.

—ప్రభారామ్.

క్రొంగొత్త అవతారాలలో సి. ఐ. ఏ

సి. ఐ. ఎ. అనే మూడక్షరాలు అమెరికా గూఢచారి సంస్థ అయిన సెంట్రల్ ఇంటెలిజన్స్ ఏజన్సీకి సంగ్రహ నామం. ఇంతటి అప్రతిష్టకరమైన సంస్థ ప్రపంచంలో మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు. ఇది సాగించిన దుష్కృత్యాలకు సంబంధించిన సమాచారం ప్రపంచ పత్రికలలో పతాక శీర్షికల నలంకరించకుండా ఒక వారం కూడా గడవదుమని. లుముంబా, అల్లెండీల వంటి రాజకీయనాయకుల హత్య అలోమా, ఫైడల్ కాస్ట్రో వంటి రాజకీయ నాయకుల హత్యా ప్రయత్నాలలో యీ గూఢచారి సంస్థకు గల పాత్రేమిటో సవివరంగా పత్రికలు వెల్లడించాయి. అమెరికన్ పౌరులకు వ్యతిరేకంగా యీ సంస్థ గూఢచారి చర్యలను సాగించిన వుసంతాలనూ, ఎలాంటి నీతి సూత్రాలకూ కట్టుబడకుండా యిది సాగించే దుర్మార్గాలను సవివరంగా పత్రికలు ప్రచురించాయి. తదనంతరం యిక తప్పుకోలేని పరిస్థితిలో సాగుతోన్న సెనెట్ కమిటీ విచారణలో కూడా యీ గూఢచారి సంస్థ గుట్టలన్నీ రట్టయిపోయాయి. అయితే యిలాంటి విచారణ లేక యీ సంస్థ కార్యకలాపాలను ఏ విధంగానూ ఆపలేకపోయాయి. ఇందులో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు. ఎందుకంటే యీ సంస్థ కార్యకలాపాలన్నీ అమెరికా అనుసరిస్తోన్న 'అస్థిరీకరణ' విధానంలో భాగంగా సాగుతున్నాయి. ఈ విధానం ప్రకారం తన జాతీయ ప్రయోజనాల పరిరక్షణకై యే దేశ అంతర్గత వ్యవహారాలలో నైనా జోక్యం పెట్టుకొనే హక్కు తనకుందని అమెరికా సిగ్గూ లజ్జను ప్రక్కకుపెట్టి మరీ వాదిస్తూంది. అమెరికా అంతగా కాపాడుకోవాలనుకుంటున్న ఆ "జాతీయ ప్రయోజనా లేమిటి ? అమెరికాలోని సైనిక పరిశ్రమాధిపతులు: అమెరికాకు చెందిన బహుళజాతి కార్పొరేషన్‌ల ప్రయోజనాలే, ఆ "జాతీయ ప్రయోజనాలు" ప్రపంచంలోని దేశాలన్నో అందునా తమ రాజకీయ సార్వభౌమాధికారాన్ని, ఆర్థికాభ్యున్నతినీ, స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకొనేందుకు ప్రయత్నించే తృతీయ ప్రపంచ దేశాల్లోనూ, యీ సి. ఐ ఎ. సాగిస్తున్న అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన వార్తలు అనునిత్యమూ పత్రికల కెక్కడమే అందుకు సాక్ష్యాధారాలు."

"అస్థిరీకరణ" అంటే ఏమిటి తృతీయ ప్రపంచ దేశాలలో అధికారంలోలకు పూనుకోవడం, అంతర్జాతీయ రుణాలను వున్నశక్తులు అమెరికా సామ్రాజ్యవాద వర్గాలకు నచ్చనప్పుడూ, ఆ శక్తులు అమెరికా ఆ దేశాలకు కట్టుబడి వుండడానికి నిరాకరించినపుడూ, ఆ దేశాలలో తమ పట్టును కాపాడుకొనేందుకు అమెరికా సామ్రాజ్యవాద వర్గాలు వినియోగించే దుష్ట పథకమే అస్థిరీకరణ మరోలా చెప్తే యితర దేశాలలో తమకు నచ్చని ప్రభుత్వాలను అదిరించో బెదిరించో లొంగదీసుకోవడం, అలా లొంగని ప్రభుత్వాలను పడగొట్టి తమ చెప్పు చేతలకు తలఒగ్గే కీలు బొమ్మ ప్రభుత్వాలను గద్దెకెక్కించడమేమరిఈదుష్టకార్యక్రమాన్ని వారెలా అమలుజరుపుతారు? దీనినిఅమలు జరిపేందుకు వారు సి ఐ ఏ.ను వినియోగిస్తారు. వెంటనేసి.ఐ ఏ.రంగం లో కి పురికి అన్ని రకాల విద్రోహ కార్యకలాపాలకు తలపడుతుంది. ఆ యా దేశాలలోని అభివృద్ధి నిరోధకులతో మొదట చేతులు కలుపుతుంది. వారి సాయంతో ఆ దేశాల రాజకీయ, ఆర్థిక జీవితాలలో అల్లకల్లోలాన్ని సృష్టిస్తుంది. అయితే యీ అల్లకల్లోలాలన్నీ ఆయా దేశాల ప్రభుత్వాలు అనుసరిస్తోన్న ఆర్థిక, రాజకీయ విధానాల ఫలితంగా ఎర్పడినవనీ, యీ పరిస్థితులను, సమస్యలను యెదుర్కొనగల శక్తి అక్కడి ప్రభుత్వాలకు లేనట్లు ప్రచారం చేసి, ప్రజాస్వామికంగా యెన్నికయిన ప్రభుత్వాలను కూల్చదోసి వాటి స్థానే తమకు తోడ్పడిన అభివృద్ధి నిరోధక శక్తుల ప్రభుత్వాలనో, లేక ఫాసిస్టు సైనిక నిరంకుశ ప్రభుత్వాలనో గద్దెకెక్కించేందుకు అనుకూలమైన పరిస్థితులను సి. ఐ. ఎ. సృష్టిస్తుంది. యిందుకు అభివృద్ధి నిరోధక పత్రికలు సాయాన్ని కూడా అది తీసుకుంటుంది. వాటి సాయంతో ఆ దేశాల్లోని ప్రభుత్వాలపై అభూత కల్పనలతో కూడిన కట్టు కథలను ప్రచారంలో పెడుతుంది. ఇందుకు అవసరమయితే ఆయుధాలను అమ్మడం, రక్షణకై యిచ్చే సాయం, దేశాలలోని గౌరంత సమస్యలను కొండంతలు చేయడం, ఆర్థిక దిగ్బంధనం చేయడం, పరిశ్రమలలో ఉత్పత్తిని దెబ్బతీసేందుకై విద్రోహకర చర్యలకు పూనుకోవడం, అంతర్జాతీయ రుణాలను నిరాకరించేలా చేయడం, అవసరమయితే రాజకీయ నాయకులను బలవంతంగా తీసుకొనివెళ్ళి రహస్యంగా దాచడం, లేదా రాజకీయాలలో ప్రముఖ స్థానంలో వున్న వ్యక్తులను హత్యచేయడం, సాయుధ సైన్యాలను తిరుగుబాటుచేసేందుకు ప్రోత్సహించడం లేదా రెచ్చగొట్టడంవంటి అన్నిరకాల అవినీతికరమయిన అమానుష కార్యకలాపాలను సాగించడంలో సి.ఐ.ఏ. అందెవేసిన చెయ్యి. ఈ విషయంలో దానితో పోటీపడే మరో సంస్థ లేదు.

ఉదాహరణకు యిటీవల థాయ్‌లెండ్‌లో జరిగిన సంఘటనలను పరిశీలిద్దాం. థాయ్‌లెండ్‌లోని పౌర ప్రభుత్వాధిపతులుగా వ్యవహరించిన కుక్రిత్‌ప్రమోజ్, అతని సోదరుడు సోనీప్రమోజ్‌లు యిరువురూ దేశంలో స్వతంత్ర విధానాన్ని ప్రవేశపెట్టేందుకూ,పొరుగునవున్న దేశాలతో తమ సంబంధాలను మెరుగు పరచుకొనేందుకూ చేసిన ప్రయత్నాలను సైనిక నాయకత్వమూ, విదేశాలలోని, ముఖ్యంగా అమెరిగా పెట్టుబడిదారులతో సంబంధాలుగల థాయ్‌లెండ్ అభివృద్ధినిరోధకవర్గాలూ తీవ్రంగా యెదుర్కొన్నాయి.

థాయ్‌లెండ్‌లో జరిగిన సైనిక తిరుగుబాటు పథకాన్ని సి. ఐ. ఏ తయారుచేసిందని ఫ్రెంచి వార్తా పత్రిక 'లా హ్యూమనెటే' వెల్లడించింది. థాయ్‌లాండ్‌లో ఎన్నికల సమయంలో అక్కడి ప్రజాస్వామ్యవాదులను హత్య చేసేందుకూ, ఆ దేశంలోని అతి పెద్దదైన మితవాద పక్షలకు సాయం చేసేందుకూ సి. ఐ. ఏ. దాదాపు 15 మిలియన్ల డాలర్లను ఖర్చు చేసిందని కూడా ఆ పత్రిక తెలియజేసింది. థాయ్‌లాండ్ తిరుగుబాటుదార్లు సి.ఐ ఏ పాఠశాలల్లో ప్రత్యేక తర్ఫీదు పొందారని వియత్నాం వార్తాసంస్థ తెలిపింది.

"ముసుగు తొలగిన సి. ఐ. ఏ." అనే గ్రంథంలో రచయిత జి.క్యూ. మార్డొన్స్ సి.ఐ ఏ కార్యకలాపాల పద్ధతులను గురించి, దాని లక్ష్యాలను గురించి సవివరంగా వ్రాశారు. ఆ సంస్థకు సంబంధించిన లోగుట్లన్నింటిని ఆయన వెల్లడించారు. సి. ఐ. ఏ. ఆయా దేశాలలోని పచ్చి మితవాద ముఠాలకు, అభివృద్ధి నిరోధక రాజకీయ పక్షాలకూ ఆర్థిక తోడ్పాటు నివ్వడమే కాదు. ఆ దేశాలలోని నామ పక్ష శక్తులనూ, నామపక్ష దోరణులను "మట్టు పెట్టేందుకు కూడా వెనుకాడదు. అందువల్ల ఆ దేశాల్లోని అభ్యుదయకరమయిన ప్రభుత్వాల సుస్థిరతరా కూలద్రోసేందుకుగాను మితవాద పక్షాలను మరింత సులభంగా వినియోగించుకొనేందుకు బాగా వీలవుతుందనీ ఆ గ్రంథ రచయిత వ్రాశారు.

సి. ఐ. ఏ. సైనిక చర్యలవంటి వాటిలి అమలు జరిపి దౌర్జన్య చర్యల నెలా సాగిస్తుందని విషయాన్ని కూడా ఆయన తన గ్రంథంలో రాశారు. యీ దౌర్జన్య చర్యల ద్వారానో లేదా యితర అక్రమ పద్ధతుల ద్వారానో యితర దేశాల అధినేతలను, ప్రముఖ రాజకీయ వేత్తలను అది హత్య చేయిస్తుంది.

అల్లెండీ ప్రభుత్వంలో ప్రముఖ దూ చిలియన్ దేశభక్తుడూ అయిన అర్లెండో లెటెలియర్ హత్య సి.ఐ ఏ. పథకం ప్రకారమే జరిగింది ఈ హత్య జరిగేందుకు కొంతకాలం ముందు చిలీ అరాచక ప్రభుత్వ గూఢచారి విభాగపు అధిపతులలో ఒకరైన 'దినా' సి ఐ ఏ. అందచేసిన సమాచారం ప్రకారం శాంతియాగోనుండి న్యూయార్క్‌కు వచ్చి, యీ హత్యను జరిపించాడు. "ఈ హత్యకు సంబంధించిన వివరాలు సి .ఐ. ఏ వద్ద లభిస్తాయి" అని న్యూయార్క్‌లోని టాస్ రిపోర్టర్ తెలియచేశాడు.

సి.ఐ.ఏ. సాగించిన యిలాంటి అమానుష కార్యకలాపాలను యెన్నింటినో వుదహరిస్తూ పోవచ్చు. అయితే యిక్కడ పేర్కొనిన యీ కొద్ది వుదాహరణలు యితర దేశాల వ్యవహారాలలోను, అక్కడి ప్రజా జీవితాల్లోనూ అది సాగించిన, సాగిస్తున్న దౌర్జన్య హత్యా కార్యకలాపాలను స్పష్టంగా వివరిస్తాయి. ఇలాంటి దుష్ట కార్యకలాపాలను, దుర్మార్గపు జోక్యాన్నీ వాషింగ్‌టన్‌ప్రభుత్వ విధానంగా చేసుకొంది.

ఇదంతా కూడా ఒక హెచ్చరికచేస్తోంది. "సి.ఐ ఎ, ను గురించి జాగ్రత్త పడండి" అన్నదే ఆ హెచ్చరిక.

బకింగ్‌హాంకాలువకుపలుచోట్లగండ్లు

మరమ్మతుకై బోటు యజమానుల సంఘం విజ్ఞప్తి

నెల్లూరు, డిసెంబరు 18

ఇటీవల సంభవించిన తుపాను, కుంభ వృష్టి మూలంగా బకింగ్‌హాం కెనాల్‌కు చాలాచోట్ల గండ్లు పడ్డాయని, ఇసుక మేట వేసిందని ఫలితంగా సరకు బోటులన్ని 30 బోట్లు కనుపూరు (80 వ మైలు 4 వ ఫర్లాంగు) వద్ద నిలిచిపోయి మద్రాసుకు చేరుకోలేకపోయాయని బకింగ్‌హాం కాలువ బోటు యజమానుల సంఘం తెలిపింది. ఇసుక మేటను తీసివేసి గండ్లు పూడిపించాలని సంఘం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ క్రింది ప్రాంతాలలో ఇసుక మేట తీసివేసి మరమ్మతు చేయాల్సిన అవసరం వుందని కూడా వారు ఆ ప్రకటనలో తెలిపారు.

1. సిద్ధవరానికి ఉత్తరాన అంకమ్మ పుట్టవద్ద 40 అడుగులమేరకు ఇసుక మేట వేసింది.

2. కనుపూరువద్ద 70 అడుగుల ఇసుక మేట.

3. సిద్ధవరం దక్షిణ ప్రాంతంనుంచి స్వర్ణముఖివరకు గండ్లుపడ్డాయి.

4 గోవిందువల్లివద్ద 200 అడుగుల మేర గండిపడింది ఫలితంగా కాలువలోనీరుసముద్రంలోకి ప్రవహిస్తున్నది.

5. స్వర్ణముఖి కాలువవద్ద 90 అడుగుల మేర గండి పడింది.

6. స్వర్ణముఖి నదివద్ద కాలువ అంతా మేట వేసింది. అలాగే తుపిలిపాలెం, కండ్లేరులాకు, కృష్ణపట్నం లాకులు, అనంతపురం ఇంకా అనేకచోట్ల మరమ్మతు చేయాల్సిన అవసరం వుంది.

బోటు యజమానుల సంఘం పై మేరకు ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు (హైద్రాబాద్)కు మెమోరాండం అందజేసింది.

గిద్దలూరు తాలూకాలో చెరువుల మరమ్మతుకు చర్యలు

తాలూకా కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి

గిద్దలూరు, డిసెంబరు 18

ఇటీవల కురిసిన కుంభవృష్టి మూలంగా తెగిపోయిన చెరువులను వెంటనే మరమ్మతు చేయాలని ప్రకాశం జిల్లాగిద్దలూరు తాలూకా కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి చేసింది.

ఈ నెల 15 న జరిగిన సమితి సమావేశానికి శ్రీ దోసపాటి భూపాల్‌రెడ్డి అధ్యక్షత వహించారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి పి. శ్రీరాములు రాజకీయ పరిస్థితిపై వివేదిక ఇన్చారు.

రాష్ట్ర రైతుసంఘ నాయకులు శ్రీ పూల సుబ్బయ్య రాష్ట్ర సమితి నిర్ణయాలను వివరించారు.

తాలూకాలోని కరువు పరిస్థితులపై తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ తుపాకుల బసవయ్య వివరించారు. ఈ క్రింది తీర్మానాలను తాలూకా కమ్యూనిస్టు సమితి ఏకగ్రీవంగా ఆమోదించింది.

తాలూకాలో గత సంవత్సరం అతివృష్టి వలన అపార నష్టం కలిగింది. ఈ సంవత్సరం సకాలములో వర్షాలు పడనందున ముంగారు జొన్న వేయలేదు. కొర్ర, సజ్జ, వేరుశనగ, ఆరుక, కంది తరతర పైరులన్నీ పూర్తిగా దెబ్బ తిన్నవి. చిన్న చెరువుల క్రింద వరిపైరు కూడా దెబ్బతిన్నది. నవంబరులో పడిన వర్షాల వలన చెరువులకు నీరు రాలేదు. అందువలన కంభం చెరువు లాంటి పెద్ద చెరువు క్రింద కూడా రెండవ కారుకు నీరు లేదని ప్రభుత్వం ప్రకటించింది. ఎడతెరపిలేని ముసురువాన, గాలి వలన కంభం చెరువు క్రింద అరటి, చెరకు, ఆకుతోటలకు విపరీత నష్టం సంభవించింది. మెట్టప్రాంతాలలో పొగాకు చాలా వరకు దెబ్బతిన్నది. కాన ప్రభుత్వం వెంటనే ఈ తాలూకాను కరువు ప్రాంతంగా గుర్తించి, పంటలను సక్రమంగా అజమాయిషీచేయించి, పంటలు దెబ్బతిన్న భూములకుశిస్తు రెమిషన్ యివ్వాలి. సహాయ కార్యక్రమాల క్రింద మంజూరు అయినటువంటి గుండ్లమోటు ప్రాజెక్టు పనిని వెంటనే ప్రారంభించాలి. సగిలేరు చానల్ రివిట్‌మెంటును మంజూరు చేసి పని ప్రారంభించాలి. తాలూకాలో తెగిపోయిన మోక్షగుండం చెరువులను, ఇతర తెగిపోయిన చెరువులను, సప్లయ్ ఛానల్స్ లాంటి మైనర్ ఇరిగేషన్ పనులు వెంటనే కరువు పనుల క్రింద చేపట్టాలి. అన్నిరకాల అప్పుల వసూళ్ళను వాయిదావేసి, రైతాంగానికి బ్యాంకులద్వారా సహకార సంఘాల ద్వారా అప్పులు విరివిగా యిప్పించాలి.

(వి. వి.)

రంగస్థలి

ప్రోత్సాహిక కళారంగంలో బ్యాంకు ఉద్యోగుల ఉత్సాహం; బరోడా బ్యాంకు విజయవాడ బ్రాంచి స్టాఫ్ క్లబ్ చొరవ

వినోదం, విజ్ఞానం అందరికీప్రధానమే. కానీ వాటిని అందించే అభిరుచి, అవకాశం అందరికీ వుండదు. అలా రెండూ వుండే కొద్దిమందిలో ఎక్కువమంది ఉద్యోగులు. అందులోనూ 'ఆర్థికం' ప్రశ్న అంతగా వుండనివాళ్ల బ్యాంకులో ప్రోత్సాహిక కళారంగానికి చెందిన వాళ్ళు. వీళ్ళు ముందుకు రావడం, సాహిత్య, సాంస్కృతిక విలువలకు తోడు నిల్వటం అవసరం

ఆ అభిరుచి వుండి, అవసరం గుర్తించి ప్రోత్సాహిక కళారంగంలో తామూ వున్నామంటూ, వుండాలంటూ వుత్సాహంతో ముందుకొచ్చింది "బ్యాంక్ ఆఫ్ బరోడా" విజయవాడ బ్రాంచి.

ఈ స్టాఫ్ క్లబ్ వార్షికోత్సవం నాలుగోదైనా, ప్రధానంగా ప్రథమంగా కళారూపాలకు ప్రాధాన్యత నిచ్చింది. అందుకే స్వయంగా ఓనృత్య నాటికకు రూపకల్పన చేసింది. తన వేదికపై మరో ప్రోత్సాహిక సమాజానికి అవకాశం యిచ్చింది.

అందుకే వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రం డైరెక్టర్ శ్రీ ఎం. శివప్రకాశం ఈ స్టాఫ్ క్లబ్ కళాభిరుచిని, చొరవను అభినందించారు.

ముఖ్య అతిథులుగా వచ్చిన ప్రముఖ చలనచిత్ర దర్శకులు శ్రీ సింగీతం శ్రీనివాసరావు హీరో శ్రీధర్, కెమెరామెన్ బాలూ మహేంద్ర రంగస్థలం ముందుకు వచ్చే అవకాశం కలిగిందంటూ మహదానందం వ్యక్తంచేశారు.

శ్రీ పర్లపాటిసుబ్బారావు, కళాభిరుచిలో కూడా బరోడా బ్యాంకువాళ్ళు ఐశా బ్యాంకు అనిపించుకోవా అన్నారు. ప్రముఖ రంగస్థల నటి శ్రీమతి షహీదా కూడా అభినందనలు తెలిపారు.

ముందుగా బ్యాంకు ఏజెంటు శ్రీ ఆర్. వి. ఆర్. కె. ప్రసాద్, ఎకౌంటెంట్ శ్రీ జగన్మోహనరావు స్వయంగా స్వాగతం పలుకుతూ పరిచయాలు చేసుకోవడం అందరికీ ఎంతో ఆనందం కలిగించింది.

పరుగున్న నృత్యనాటిక

ఈ సందర్భంగా శ్రీ వింజమూరి శివరామారావు రచించగా స్టాఫ్ క్లబ్ వారే స్వయంగా సమర్పించిన నృత్య నాటిక "అక్షయంతే భవిష్యతి" ప్రచారానికి ప్రాధాన్యత నిచ్చినా సంగీత, సాహిత్యాలతోపాటు ఒకటం లోతుల్ని తడిమింది.

కార్మికుల, కర్షకుల శ్రమను, ఆ శ్రమ ఫలితాన్ని దోచుకునే దొరలొత్తుల కుయుక్తలను చూపి, "నేనున్నానంటూ" బ్యాంక్ ఆఫ్ బరోడా ఆశలు రేకెత్తిస్తూ ముగుస్తుంది నాటిక.

కమనీయ, కరుణామయ రాగాలతో సంగీతం కూర్చి తానే భావయుక్తంగాపాడి రూపానికే జీవంపోసిన సంగీత దర్శకుడు శ్రీ రాజారామ్ అభినందనీయుడు. అగళానికి సరిదీటుగా గళం కలిపిన గాయని శ్రీమతి బాలాత్రిపురసుందరి, అందుకు అనుగుణంగా కర్షక యువతిగా అభినయించిన నృత్యకారిణి కుమారి జి. రాజ్యలక్ష్మి యీ రూపానికి మరో ప్రాణం —

రాజారామ్‌తో కలసి గాత్రానికి మరోగాయకుడు సొలస అప్పారావు గళం కలపగా వడ్డీ వ్యాపారిగా శివకుమార్, కార్మికునిగా ఎస్. ఎం. దస్తగిరి, కర్షకునిగా ఎస్. వి. రంగారావు, మరో కర్షకునిగా కె. చిరంజీవి అభినయించారు. నృత్య దర్శకులు ఆనంద్ ఎంత పకడ్బందీగా నృత్యాలు కూర్చినా, తెరవెనుకదే ప్రేచేయి. అందులో భాగస్వాములు క్లారినెట్ కోటయ్య, తబలా నిరంజన్.

"చీమకుట్టిన నాటకం"

తర్వాత యీ స్టాఫ్ క్లబ్ సహకారంతో యితర బ్యాంకుల ఉద్యోగులున్న "విఫా" (విజయవాడ ఫైన్ ఆర్ట్స్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అనుబంధశాఖ) ప్రదర్శించిన నాటిక "చీమకుట్టిన నాటకం" నానాటికీ నాటక రంగంలో హాస్యాస్పదంగా తయారవుతున్న రచన, దర్శకత్వ విలువలను హాస్యధోరణిలో చూపిన యీ నాటికలో 'ప్రేక్షకుని' విమర్శనా దృష్టి హైలైట్.

ఆ పాత్రలో దర్శకుడు ఉదయభాను చక్కగా లీనమై నటిస్తే, 'కృతకమైన విలన్'ని ప్రతిభావంతంగా ప్రదర్శించి మంచి అనుభవమున్న నటుడనిపించుకున్నాడు శేషగిరి శర్మ-కథానాయిక పాటలు సూది పోట్లుగా ఆనందంగా అనుభవిస్తున్నట్లు ఆనందంగా, హుందాగా నటించింది కుమారి మహీజా. ఇంకా పూర్ణచంద్రరావు, జి. వి. రమణ, ఆంజనేయరాజు, శరత్‌చంద్ర, టి. కృష్ణకుమార్, శంకర్, ప్రకాశరావు నటించిన యీ నాటిక రచన యండమూరి వీరేంద్రనాథ్.

మధ్యలో హావభావాల ప్రదర్శనతో, నటనా చమత్కారంతో 'దుర్యోధన' ఏకపాత్రలో శరత్‌చంద్ర భావ ప్రకటనకు ప్రాధాన్యతనిస్తూ మెప్పించడం విశేషం.

ఈ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతను శ్రీ యస్. భాస్కరరావు తదితర సభ్యుల సహకారంతో మోసిన శ్రీ శివకుమార్, శరత్‌చంద్రల కృషి అభినందనీయం. వ్యక్తిగా యీ సభ్యులెంత భారవ హించుకున్నా అంతకన్నా మిన్నగా బ్యాంకుల పాలకులు, అధికారులు తగినఆర్థికతోడ్పాటు, ప్రోత్సాహమిచ్చిసాంస్కృతిక రంగంలో వీరి స్థానాన్ని విస్తరింప జేస్తారని ఆశిద్దాం.

—వీరా

స్వీకారం

చరిత్ర నేర్పుతున్న పాఠాలు
కల్లూరి బసవేశ్వరరావు
వ్యాస సంపుటి: రు. 6.00
యోచన గ్రంథమాల,
కాయినగర్ :: విజయవాడ-8

* * *

కళా సేవక్
(సినిమా, లలిత కళల మాస పత్రిక)
ప్రారంభ సంచిక వెల: 60 పైసలు
ఎడిటర్ : డా॥ సింగరి సోమశేఖర్
కళాసేవక్ కార్యాలయం,
అరితాపేట, (శ్రీనగర్), సత్యనారాయణపురం
(P. O.),
విజయవాడ-520011.

సీతన్నపేటలో పాటల పోటీలు

విజయవాడ సీతన్నపేటలో యీ నెల 26వ తేదీన సీతన్నపేట యువజన సమాఖ్య ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సమాఖ్య కార్యాలయంలో పాటల పోటీలు జరుగుతాయి.

ప్రవేశ రుసుం రు. 3.

సమాఖ్య కార్యాలయంలో శ్రీయుతులు మండవ ధనకోటేశ్వరరావును, లేదా పదాల పైడియ్యను కలసి 24వ తేదీలోగా దరఖాస్తులు అందచేయవలెను.

26వ తేదీ రాత్రి జరిగే బహిరంగసభలో విజేతలకు బహుమతీ ప్రదానం జరుగుతుంది.

అత్యంత ఉత్సాహపూరితంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి 'నున్న శాఖ' మహాసభ

విజయవాడ సమీపంలోని నున్న గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి 'నున్నశాఖ' ప్రథమ మహాసభ యీ నెల 12 న ఎంతో ఉత్సాహపూరితంగా జరిగింది.

శ్రీ భీమవరపు చిన వెంకటరెడ్డి పతాకావిష్కరణతో కార్యక్రమం ప్రారంభమైంది. శ్రీ యం. ఆర్. మోహన్ మహాసభకు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు పురుషోత్తమ పాత్రుడు, సుధాకర్, మదన్, ఈది కొండలరావు, తలశిల వెంకటేశ్వరరావు, సంగాలకోటేశ్వరరావు, రాములు, జనేంద్రదాసు, కిశోర్ బాబు, కె. యస్. టి. శాయి, సీతాలత సందేశాలిచ్చారు.

శ్రీ ఎస్. శివారెడ్డి అధ్యక్షులుగా, శ్రీ ఎ. నాగిరెడ్డి కార్యదర్శిగా, శ్రీ మోహన్‌రెడ్డి కోశాధికారిగా, మరో నలుగురు కార్యవర్గసభ్యులుగా కార్యవర్గం ఎన్నికయింది.

రాత్రి శ్రీ తాడేపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు ప్రజా నాట్యమండలి లక్ష్యాలు, సామాజిక మార్పుకు దోహదం చేసే కళారూపాల ద్వారా ప్రజా నీకాన్ని చైతన్యవంతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు.

శ్రీ కోగంటి గోపాలకృష్ణయ్య జానపద పదాలు పాడి. ఆడి, జనాన్ని ఉత్తేజ పరిచారు.

జిల్లా ప్రజా నాట్యమండలి అధ్యక్షులు శ్రీ కొడాలి ఆదిశేషయ్య. శ్రీయుతులు తోకల కృష్ణారావు, పెనమకూరి శివరావు, కె. యస్. టి. శాయి. శ్రీమతి సీతాలత ప్రజా నాట్యమండలి కార్యకర్తల బాధ్యతలను గుర్తుచేస్తూ, వాటి నిర్వహణకు ప్రజల సహకారం అవసరం మన్నారు.

సభానంతరం అంధోనిపిళ్ళె సంగీతకచేరి చేశారు. తర్వాత నున్న ప్రజా నాట్యమండలి శాఖ శ్రీ హృదయరాజు దర్శకత్వంలో "యథా ప్రజా తథారాజ" నాటకాన్ని" సమర్థవంతంగా ప్రదర్శించారు. ఇందులో ఎన్. శివారెడ్డి, ఎ. నాగిరెడ్డి, షేక్‌జానీ, సి.హెచ్. శివారెడ్డి, గి, జగన్మోహన్‌రెడ్డి, ఎమ్, సాములు, ఎ. శివరామ కృష్ణారెడ్డి, పి. రాబు కోటిరెడ్డి, ఎ. రామకోటి, కొర్రప్రోమ మోహన్‌రెడ్డి, కుమారి జయశ్రీ బి, హెచ్ అమ్మిరెడ్డి నటించారు.

శ్రీయుతులు కొర్రప్రోలు మోహనరెడ్డి, అవుతు నాగిరెడ్డి, నరెడ్ల శివారెడ్డిల నారధ్యంలో కార్యక్రమం ఎంతో క్రమశిక్షణతో ముచ్చటగా జరిగింది.

కళారంగానికి కాంతిపుంజం కుమార్జీ

విజర్డు ఆఫ్ లైటింగ్ "రంగస్థల సార్వభౌమ మొదలగు బిరుదులు పొందిన కీ॥ శే॥ కుమార్జీ కుటుంబ సహాయార్థం శ్రీ సంపత్ కుమార బృందంచే నృత్య ప్రదర్శనలను రాజమండ్రి హిందూ సమాజం ఆడిటోరియంలో ఈనెల 25 న ఏర్పాటు చేస్తున్నారు.

ప్రదర్శనలరోజున వసూలైన మొత్తాన్ని స్వర్గీయ కుమార్జీ కుటుంబానికి అందచేస్తారు,

శ్రీ కుమార్జీ ప్రారంభంలో జకోస్లేవేకియా ఆర్టిస్టువద్ద శిక్షణపొంది, నాటకరంగంలోకి ప్రవేశించారు. అమలాపురంలో కళ్యాణపూర్ణ "బల్లారి రాఘవ కళాసమితి"ని స్థాపించి మొదటిసారిగ "చెట్టుక్రిందపూలు" నాటకాన్ని విజయనగరంలో జరిగిన కళా పరిషత్‌లో ప్రదర్శించి బహుమతులు, ప్రశంసలు పొందారు.

శ్రీయుతులు పీడిద నాగేశ్వరరావు, హరసద్‌రాజు, రావు గోపాలరావు ప్రభృతులతో కలసి అనేక నాటక ప్రదర్శనలు యిచ్చారు.

1956 సంవత్సరంలో ఢిల్లీలో జరిగిన "ఇప్టా" మహాసభలలో ఆంధ్రనాటకరంగ కళోద్ధారకులు. కళా తపస్వి డా॥ గరికపాటి రాజారావుగారి నిర్వహణలో శ్రీ సంపత్, కుమార్ ప్రదర్శించిన "ఆంధ్ర జాలరి", "మ్యాజిక్" వంటి కళా రూపాలకు శ్రీ కుమార్జీ యిచ్చిన కాంతి పుంజాలను ప్రదర్శనలు తిలకించిన విదేశీయులు మంత్రముగ్ధులై శ్రీ కుమార్జీ కళా ప్రతిభను శ్లాఘించారు. అనాడు జరిగిన ప్రదర్శన గురించి ఢిల్లీ దినపత్రికలు పతాక శీర్షికలలో ప్రముఖంగా ప్రచురించాయి.

1960 సంవత్సరములో రాజమండ్రి గౌతమి గ్రంథాలయంలో శ్రీ ఎం. బి. బి. యస్.ఆర్.శర్మ అధ్యక్షతను శ్రీ కుమార్జీకి జరిగిన ఘన సన్మాన సభలో ఆనాటిగవర్నర్ శ్రీ త్రివేది "విజర్డ్ ఆఫ్ లైటింగ్" అను బిరుదు యిచ్చి ఘనంగా సత్కరించారు.

ప్రోత్సాహిక కళాకారులను ప్రోత్సహించ డానికిగాను పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారిచే "కుమార్జీ ఆర్టు ప్రొడక్షన్స్" అను నాటక సంస్థను, ప్రముఖ సినీ దర్శకులు శ్రీ బి యన్ రెడ్డిగారిచే "కుమార్జీ ప్రొడక్షన్స్" అను చిత్ర సంస్థను ప్రారంభింప చేశారు.

హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో సాంకేతిక సలహా దారుగా పనిచేసిన శ్రీ కుమార్జీని మహాసభల నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి ప్రదర్శిస్తున్న "అందరూ బతకాలి" నాటకానికి శ్రీ కుమార్జీ లైటింగ్ ఎఫెక్ట్సు యిచ్చారు.

అమలాపురం హైకులు ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీకుర్మా వేణుగోపాలస్వామి అధ్యక్షతను శ్రీ కుమార్జీ నాటకరంగానికి కావించిన కళాత్మక సేవలకు కృతజ్ఞతగా "రంగస్థల సార్వభౌమ" బిరుదు యిచ్చి ఘన సన్మానం గావించారు.

శ్రీ కుమార్జీ పట్టణ ప్రజానాట్యమండలి మాజీ అధ్యక్షులుగా, గౌతమీ కళాక్షేత్రం ప్రిన్సిపాల్‌గా, శ్రీ గౌతమీ గ్రంథాలయం నాటక మండలి సభ్యులుగా నుండి కళా సంస్థలకు సలహాదారులుగా మంచి కృషి గావించారు. ఆయన ఆధ్వర్యంలో ప్రముఖ సినీ దర్శకులు శ్రీ పి చంద్రశేఖరరెడ్డి, శ్రీ కె. విశ్వనాథగార్లకు సన్మానాలు జరిగాయి.

శ్రీ కుమార్జీ రూపకల్పనలో నిర్మాణమైన టౌన్ హాలు కళా మందిరం, అప్సరా ఆడిటోరియం, శ్రీ నీలం సూర్యరాజు బిల్డింగ్ ఇంకా నగరంలో నిర్మించిన అనేక బిల్డింగ్‌లు కళాత్మకంగా నిలిచిపోతాయి.

కళావేత్తగా, ఆర్టిస్టుగా, పెయింటర్‌గా, బిల్డింగ్ డిజైనర్‌గా బహుముఖ ప్రజ్ఞావంతునిగా ప్రసిద్ధి గాంచిన శ్రీ కుమార్జీ నలుగురు కుమార్తెలను ఇద్దరు కుమారులను, భార్యను ఖేదములో ముంచి 1976 ఆగస్టు 24 న అస్తమించారు.

నిరాధారమైన కీ॥ శే॥ కుమార్జీ కుటుంబాన్ని ఆదుకొనుటలో కళాభిమానులు, కళాపోషకులతోపాటు సహృదయులు శ్రీసంపత్ కుమార్ ఉచితంగా నృత్య ప్రదర్శనయిచ్చి సహకరించడం ప్రశంసనీయం.

శ్రీ సంపత్‌కుమార్ నృత్య ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం గావించుటలో కళాభిమానులు, కళాపోషకులు, కళాకారులు పూర్తి తోడ్పాటును అందించాలి. మానవతా దృక్పథంతో అహరహం కార్యక్రమ విజయానికి కృషి గావిస్తున్న కుమార్జీ కుటుంబ సహాయనిధి కమిటీ సభ్యులు అభినందనీయులు.

— కొట్నాపు లక్ష్మణస్వామి.

బాల నటునికి స్మారక బహుమతి

ఖర్గపూర్ ప్రవాసాంధ్రసవ్యకళా పరిషత్ నాటక, నాటికల పోటీలలో ఉత్తమ బాల నటుడికి అందర్నీ కవ్వించి కదిలించి, యిటీవలే మృత్యువాతపడిన చిరంజీవి టి బాబూరావు పేరున బహుమతి యివ్వడానికి యిటీవల యిక్కడ 'అక్కినేని ఫైన్ ఆర్ట్స్' వారు ఏర్పాటు చేసిన సంతాప సభలో వి. ఎన్. కె. కార్యకర్తలు అంగీకరించారు.

వరికోతలద్వారా వ్యవసాయ కార్మిక సంఘ నిధి

మండపాలెం గ్రామంలో

చల్లపల్లి, డిసెంబరు 15

దివి తాలూకా కాజ శివారు గ్రామమైన మండపాలెం గ్రామంలో వ్యవసాయ కార్మికులు 4 ఎకరాలలో వరికోత కోయగా వచ్చిన మొత్తం రు. 160 ను వ్యవసాయ కార్మికసంఘ నిధికి అందజేశారు.

కోతల కార్యక్రమానికి శ్రీయుతులు పడవల శ్రీకృష్ణ, కొండపల్లి సుబ్బారావు, పులపర్తి పోతురాజు నాయకత్వం వహించారు.

వివిధ రంగాల్లో ఎల్.ఐ.సి. పెట్టుబడులు

హైద్రాబాదు, డిసెంబరు 19

భారత జీవిత భీమా కార్పొరేషన్ యీ సంవత్సరం నవంబరు మాసంలో అస్సాం, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లకు చెందిన విద్యుత్ బోర్డులకు రు. 6¼ కోట్లు పెట్టుబడి అందచేసింది.

1976 డిసెంబరు మాసంలో ఆంధ్రప్రదేశ్. బీహార్, కర్నాటక. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌ల భూమితనఖా బ్యాంకులకు రు. 3.57 కోట్లు పెట్టుబడి అందచేసింది.

గృహ నిర్మాణ కార్యక్రమాలకు సంబంధించి కేరళ, మణిపూర్, ఒరిస్సా, సిక్కిం రాష్ట్రాలకు జీవిత భీమా కార్పొరేషన్ రు. 2.45 కోట్ల పెట్టుబడులు అందచేసింది.

1976 నవంబరులో తమిళనాడు వాటర్ సప్లయి అండ్ డ్రైనేజ్‌బోర్డుకు రు. 4.35 కోట్లు, ప్రైవేట్ రంగంలోని మూడు కంపెనీలకు రు. 70 లక్షలు, నాలుగు పంచదార సహకార సంఘాలకు రు 1.23 కోట్లు పెట్టుబడులంద చేసింది.

ఎస్. ఎఫ్. డి. ఎ. పథకాల వివరణ

నందిగామ, డిసెంబరు 19

నందిగామ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ మాజేటి నాగేశ్వరరావు సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ (ఎస్. ఎఫ్. డి. ఎ.) చేపడుతున్న కార్యక్రమాల గురించి ఆ పథకాలు ఎవరెవరికి వర్తిస్తాయన్న విషయం గురించి వివరించారు.

విస్తరణాధికార్ల, గ్రామాభివృద్ధి అధికార్ల ప్రత్యేక సమావేశంలో ఆయన పై విషయం తెలిపారు

సన్నకారు రైతులు, చిన్న రైతులు వ్యవసాయ కార్మికులు మాత్రమే ఈపథకం క్రింద ప్రయోజనం పొందడానికి అర్హులని ఎస్. ఎఫ్. డి. ఏ. ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ ఎస్. కృష్ణమూర్తి తెలిపారు. డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ డి. రామచంద్రరావు ప్రసంగిస్తూ అర్హతలుగల రైతులను గుర్తించడంపైనా, ప్రయోజనాలను సరిగా వినియోగించుకోవడంపైనా ఎస్. ఎఫ్. డి ఎ. పథకాల విజయం ఆధారపడి వుంటుందన్నారు

ప్రోగ్రెస్ అసిస్టెంట్ శ్రీ జి. గిరిధరరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

నూతన ఆత్మవిశ్వాసాన్ని కలిగించిన అస్సాం కమ్యూనిస్టుపార్టీ నిర్మాణ మహాసభ

అస్సాం రాష్ట్ర కమ్యూనిస్టు సమితి నిర్మాణ ఉపసంఘం నిర్వహించిన రెండవ పార్టీ నిర్మాణ మహాసభ గౌహతిలో నవంబరు 23,25 తేదీల మధ్య జరిగింది. ఈ మహాసభలో రాష్ట్రపార్టీ కార్యవర్గసభ్యులు, జిల్లాపార్టీ కార్యదర్శులతోపాటు జిల్లా పార్టీ నిర్మాణంతో సంబంధంవున్న జిల్లా సమితి సభ్యులుకూడా పాల్గొన్నారు.

జాతీయసమితి కార్యదర్శి శ్రీ యస్. కుమారన్, కార్యవర్గసభ్యులు శ్రీ యం. ఫరూకీ, ఫణిబోరాలు హాజరయ్యారు.

శ్రీయుతులు దులాల్ ఘోష్, హెనోరాం హజారి, జోగెన్ కాగోటిలు మహాసభ ప్రిసీడియంగా వ్యవహరించారు.

మహాసభను శ్రీ కుమారన్ ప్రారంభిస్తూ అతి త్వరగా మారుతున్న పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా పార్టీ నిర్మాణాన్ని పటిష్టవంతం చేయవలసిన అవశ్యకతను వివరించారు.

మహాసభ ఉద్దేశాన్ని రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ ప్రమోద్ గొగొయ్ వివరించారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శివర్గం తరపున శ్రీ అనిల్ బారత్‌కర్ నివేదికను ప్రవేశపెట్టారు. మహాసభలో చర్చలకు ఈ నివేదిక ప్రాతిపదికగా వున్నది.

రాష్ట్రంలోని 10 పరిపాలనా జిల్లాలకుగాను 8 జిల్లాలలో ప్రస్తుతం పార్టీ నిర్మాణం వున్నది. రాష్ట్రంలోని మొత్తం 23 సబ్‌డివిజన్లకుగాను 19 డివిజన్లలో పార్టీశాఖలున్నాయి. ప్రస్తుతం 15 జిల్లా సమితులు, 60 స్థానిక కమిటీలున్నాయి. 1976 ఫిబ్రవరి నాటికి 14,400 పార్టీ సభ్యత్వంతో 645 శాఖలున్నాయి. అప్పటినుండి పార్టీశాఖలు 800కి పెరిగాయి.

పార్టీ సభ్యులలో 11శాతం కార్మికవర్గం, పేద రైతాంగం నుండి వచ్చినట్లు నివేదికలో తెలియచేశారు.

నివేదికపై జరిగిన [illegible] చర్చలో 30 మందిదాకా ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాలలో అనుభవాన్ని చర్చల సందర్భంగా ప్రతినిధులు తెలియచేశారు.

కార్యదర్శివర్గం తరపున శ్రీ ప్రమోద్ గొగొయ్ మహాసభ సిఫార్సులను సమర్పించారు. సిఫార్సులపై రాష్ట్ర పార్టీ కార్యదర్శి వర్గం ఎర్పడింది, వివరాలు రూపొందిస్తుంది. సాధ్యమైనంత తక్కువ సమయంలో బలమైన, సమైక్య నాయకత్వంతో రాష్ట్ర పార్టీ కేంద్రాన్ని పటిష్టవంతం చేయాలనే ప్రధాన సూచన మహాసభ ఎన్నికద్వారా వచ్చింది.

ముగ్గురు నుండి ఐదుగురు వరకు- ముఖ్యమైన కార్యకర్తలతో ప్రతి జిల్లాలో ఏకీకృత నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలనే మరో సూచనకూడా వచ్చింది. జిల్లా సమితుల కార్యదర్శి హోల్‌టైమర్‌గా వుండాలి: ఒక వేళ అతను హోల్‌టైమర్ కాని పక్షంలో సహాయ కార్యదర్శి హోల్‌టైమర్‌గా వుండాలి.

ప్రస్తుతం మూడు కేటగిరిల జిల్లా సమితులున్నాయి. వెయ్యిమందికన్నా ఎక్కువగా సభ్యులున్న సమితులు, 500—1000 మధ్య సభ్యులున్న సమితులు, 500 మంది కన్నా తక్కువ సభ్యులున్న సమితులు. కార్మిక వర్గం, పేద రైతాంగం, వ్యవసాయ కార్మికులనుండి ప్రధానంగా సభ్యులను చేర్చుకోవటం ద్వారా అస్సాంలో పార్టీని విస్తృతం చేయాలని మహాసభ సూచించింది. అలాగే విద్యార్థులు, యువకులు, మహిళల నుండి ఎక్కువమందిని రిక్రూట్ చేసుకోవాలని మహాసభ భావించింది.

రాష్ట్ర స్థాయిలో జరిగిన యీ పార్టీ నిర్మాణ మహాసభ అస్సాం పార్టీలోవున్న కొన్ని సానుకూల అంశాలను ముందుకు తీసుకు వచ్చింది. రాష్ట్రంలో ప్రధాన రాజకీయ శక్తిగా పార్టీని విస్తృతం చేయవచ్చుననే నూతన ఆత్మ విశ్వాసాన్ని యీ మహాసభ కలుగచేసింది.

రాజమండ్రి వార్తలు

రాజమండ్రి, డిసెంబరు18

94 వేల రూపాయల విలువచేసే 30 కుట్టు మిషన్లు 30 సైకిల్ రిక్షాలు, 200 మందికి [illegible]లో రుణాలు ఇటీవల యూనియన్ బ్యాంక్ వారు, 100 మందికి రు. 200 చొప్పున ఇండియన్‌బ్యాంక్‌వారు రుణాలుగాను నేడు విక్రమహాలులో జరిగిన ఒక సభలో ఇచ్చారు. యూనియన్ బ్యాంక్ డెవలప్‌మెంటు మేనేజరు శ్రీ కె. వీరయ్య ఈ సందర్భంగా జరిగిన సభకి అధ్యక్షత వహించారు.

సహకార శాఖామంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ఎక్సైజు శాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి కుట్టు మిషన్లు, ఋణపత్రాలను అందచేశారు.

కుట్టుమిషన్లు అందచేయబడ్డవారిలో 21 మంది మేరకవీధికి చెందిన కళావంతులున్నారు.

యూనియన్ బ్యాంకు ఏజంటు శ్రీ కె. సూర్యనారాయణ స్వాగతం చెప్పారు.

సక్కా సూర్యనారాయణకు సన్మానం

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీచే పారిశ్రామిక ప్రవీణ బిరుదుతో గౌరవింపబడ్డ కాకినాడ ఎస్. ఆర్. ఎం టి. జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా॥ సక్కా సూర్యనారాయణకి మొన్న పట్టణ సిటిజన్ కమిటీ తరపున ఘనసన్మానం జరిగింది.

సహకారశాఖామంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు సభకు అధ్యక్షత వహించారు

రవాణాశాఖామంత్రి శ్రీ చేద్రోలు హనుమయ్య డా॥ సక్కా సూర్యనారాయణ ప్రతిభను ప్రశంసించారు.

ఎక్సైజ్‌శాఖామంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి సావనీర్‌ను ఆవిష్కరించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ యం. వి. యస్. పాపాజీ స్వాగతం చెప్పారు.

శ్రీ కంచుమర్తి శ్రీరాములు సన్మాన పత్రాన్ని చదివారు. శ్రీ బొల్లకవి పద్య రత్నాలను చదివారు.

శాసనమండలి సభ్యులు శ్రీ అన్నిండి బుల్లియ్య, శాసనసభ్యులు శ్రీ పాచవాల సత్తిరాజు, శ్రీమతి గాదం కమలాదేవి, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ చల్లా అప్పారావు, శ్రీ పెద్దాడ పాపారావు, శ్రీ సూర్యనారాయణ ప్రతిభను వివరిస్తూ మాట్లాడారు.

శ్రీ సూర్యనారాయణ ఉచితరీతిని సమాధానం యిచ్చారు.

శ్రీ చవ్వాకుల వీరరాఘవరావు వందన సమర్పణ చేశారు.

తూ. గో. జిల్లా గీత కార్మికుల మహాసభ

గీత కార్మికులు పేదవారని, ప్రభుత్వ సానుభూతి అవసరమని తెలుసు. ఎన్నో సౌకర్యాలు కల్పించాము. దుకాణాలను [illegible], కాంట్రాక్టర్ల సిస్టం రద్దు పరచి వ్యక్తులకి, సొసైటీలకి గీతహక్కు లివ్వడం జరిగింది. కొన్ని పట్టణాలలో గీత కార్మికులకు బాహాటు లేక పోవడంవల్ల దుకాణాలు ప్రవేశించడంవల్ల ప్రభుత్వానికి నష్టం వచ్చినందున పట్టణాలకి సంబంధించి నిబంధన పెట్టాం. రెండు సంవత్సరాలలోగా ఆ సౌకర్యం కూడా కలిగిస్తాం. వృత్తిలో వికలాంగులైన వారికి సహాయంచేసే పథకాన్ని ప్రభుత్వం ఆలోచిస్తోంది, అంటూ రాష్ట్ర ఎక్సైజు శాఖామంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి, నిన్న ఇక్కడి హోమియో పతి కాలేజి ఆవరణలో జరిగిన తూర్పు గోదావరిజిల్లా కల్లుగీత కార్మికుల మహాసభలో ముఖ్య అతిథిగా మాట్లాడుతూ చెప్పారు,

సభకు సహకార శాఖమంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు అధ్యక్షత వహిస్తూ గీత కార్మికుల సమస్యలపట్ల ప్రభుత్వం సానుభూతితో కృషి చేస్తుందని చెప్పారు.

శ్రీ వల్లూరు సూర్యనారాయణ 'తూర్పు గోదావరిజిల్లా గీత కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి స్వాగతం చెప్పారు.

శాసనసభ్యులు శ్రీ [illegible] సుబ్బారావు మహాసభని ప్రారంభిస్తూ చెట్టుకి ఇన్నిలీటర్ల మించి కలుపరాదనే నిబంధనను సడలించాలని, కొంతమంది ధనవంతులు జిల్లాలను పంచుకుని నానా పాటలు పాడి గుత్తాధిపత్యాలను సృష్టించుకుని అధికారులతో ఏకమయి గీతకార్మికులను వేధిస్తున్నారని, సొసైటీల క్రింద వున్న ప్రతి గ్రామంలోనూ కల్లు అమ్ముకొనే సౌకర్యం వుండాలని ఇటీవలి అధిక వర్షాలవల్ల అనేక విధాల నష్టపడిన గీత కార్మికులకి స్టీలు రాయితీలను యిప్పించాలని మునిసిపల్ ఏరియాలో 3 కి.మీ. మేరలో కల్లుగీత గీయరాదనే నిబంధనని సడలించాలని, గీతవృత్తిలో గాయపడినవారికి సహాయాన్ని యివ్వాలని, చెప్పారు.

శ్రీ వాండ్రేసుల సుబ్బారావు మంత్రి శ్రీ సుబ్బారావుకి వినతి పత్రం సమర్పించారు.

శ్రీ మార్గాని రామకృష్ణ గౌడ్ మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డికి వినతి పత్రం సమర్పించారు.

[illegible] శాసన సభ్యులు శ్రీ వంగా సుబ్బారావు గీత కార్మికుల సమస్యలపట్ల తమ పూర్తి సహకారం యిస్తామన్నారు.

జిల్లా గీత కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ దొమ్మేటి నాగేశ్వరరావు, సారా కాంట్రాక్టర్లవల్ల, అధికారులవల్ల గీత కార్మికులు ఎదుర్కొంటున్న బాధలను వివరించారు.

శ్రీ మేడూరి సత్యనారాయణ గుత్త పెట్టుబడిదారి విధానం పోవాలంటున్న రోజుల్లో ఈ సారా గుత్త కాంట్రాక్టర్లను, అదుపులో పెట్టాలని, ప్రతి పూరోను కల్లు అమ్ముకునే సౌకర్యం కలిగించాలన్నారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ చల్లా అప్పారావు, శ్రీ సల్లి నారాయణమూర్తి ఈ సందర్భంగా మాట్లాడారు.

పోలియో సెంటర్

పోలియో వ్యాధికి హోమియో మందు కనుగొన్న డాక్టర్ తాళ్ళూరి శివరామకృష్ణయ్య ఇటీవల రాజమండ్రిలో పోలియో సెంటర్ ప్రారంభించారు,

గుండె జబ్బు నిపుణులు డాక్టర్ సన్యాసిరావు సెంటర్ ప్రారంభోత్సవాన్ని చేశారు.

శ్రీయుతులు నర్ని కేదారేశ్వరుడు, జె. ఎం. యర్. యస్. దాస్, అల భాస్కరరావు, డాక్టర్ రాజ ప్రసాదరావు ప్రభృతులు ప్రసంగించారు.

'సమాచారం' సంపాదకులు శ్రీ సీతారామాంజనేయులు స్వాగతం పలికారు. 'వార్తా ప్రభ' సంపాదకులు భాస్కరరావు వందన సమర్పణ చేశారు.

డిసెంబరు 18 నుండి జగన్నాథ్ ఎక్స్‌ప్రెస్ ఆగ్నేయ రైల్వేచే

కలకత్తా డిసెంబరు 13

ఆగ్నేయరైల్వే యీ డిసెంబరు 18వ తేదీ నుండి జగన్నాథ్ ఎక్స్‌ప్రెస్ హౌరా-మద్రాసు మెయిల్ రైళ్ళలో కొత్త తరహా ఎయిర్ కండిషన్డు కోచ్‌లు ప్రవేశపెడుతోంది. కొత్తరకం కోచ్‌లలో అప్పర్ క్లాసు, ఛైర్‌కార్ వసతులు వుంటాయి ఈ సౌకర్యం వారానికి ఒకమారు వుంటుంది.

హౌరా. మద్రాసు మెయిల్లో శనివారాల్లో హౌరానుండి, సోమవారాల్లో మద్రాసునుండి ఈ కోచ్‌లు నడుస్తాయి. ప్రస్తుతం ఈ రైళ్ళలోవున్న ఎయిర్ కండిషన్డు తరగతి, మొదటి తరగతి, మిశ్రమ కోచ్‌ల స్థానే ఈ కొత్త తరహా కోచ్‌లను ప్రవేశ పెట్టడం జరుగుతోంది ఈ కోచ్‌ల్లో 10 మొదటి తరగతి ఎయిర్ కండిషన్ బెర్తులు, 74 కుర్చీలుంటాయి ప్రస్తుతం హౌరా - మద్రాసు మెయిల్లో మంగళ. గురువారాల్లో హౌరా నుండి గురు, శనివారాలు మద్రాసునుండి నడిచే ఎయిర్ కండిషన్ వసతి సౌకర్యం యథాతథంగా కొనసాగుతోంది.

తుఫాన్ బాధితులకు సహాయం

నెల్లూరు, డిసెంబరు 17

ఇటీవల సంభవించిన తుఫాన్ ఫలితంగా నష్టపడినవారికి సహాయపడేందుకుగాను నెల్లూరు జిల్లా కలెక్టర్‌కు యింతవరకు వచ్చిన మొత్తాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

ముఖ్యమంత్రి సహాయ నిధినుండి రు. 50 వేలు, ప్రధానమంత్రి సహాయ నిధినుండి లక్ష రూపాయలు, వివిధ సంస్థల నుండి రు. 22,729 అందాయి

స్వచ్ఛంద సేవా సంస్థలు, వ్యక్తులు తమ విరాళాలు విరివిగా పంపాలని విజ్ఞప్తి చేశారు.

నర్సాపురం సిబ్బంది

పశ్చిమ గోదావరిజిల్లా సబ్ కలెక్టర్ కార్యాలయం (నర్సాపూర్) సిబ్బంది ఒకరోజు వేతనం రు. 397.10 వరద బాధితుల సహాయార్థం విరాళంగా యిచ్చారు.

సబ్ కలెక్టరు శ్రీ వి. రమాకాంతరెడ్డి, కలెక్టర్ శ్రీ జె రాంబాబును కలుసుకొని ఈనెల 11 వ తేదీన ఈ మొత్తాన్ని అందచేశారు.

ఉపాధ్యాయులకు విజ్ఞప్తి

తుపానువలన నష్టపడిన వారికి సహాయపడేందుకు ఉపాధ్యాయులంతా ముందంజ వేయాలని రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘాధ్యక్షులు శ్రీ యం. ఆదినారాయణ, రాష్ట్ర అధ్య. ప్రాప్తు టీచర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. ని. మస్తానయ్య విజ్ఞప్తి చేశారు. వీరు తమ ఒక రోజు వేతనాన్ని యిచ్చేందుకు నిర్ణయించారు. సోదర ఉపాధ్యాయులంతా ఒకరోజు వేతనాన్ని యివ్వాలని విజ్ఞప్తి చేశారు.

'చీరాల రిపేర్ ప్లాట్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ రాకటపల్లి వెంకటశివరామయ్య, కార్యవర్గ సభ్యులు ఈనెల 6వ తేదీన కల్పనా షోరూములో సమావేశమై ముఖ్యమంత్రి వరద బాధిత సహాయ నిధికి రు. 516 విరాళంగా యివ్వాలని నిర్ణయించారు.

సమావేశానికి శ్రీ అలపాటి వెంకటసుబ్బారాయుడు అధ్యక్షత వహించారు.

కాకినాడ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సిబ్బంది ఛైర్మన్ శ్రీ పంతం రాజారావులు ముఖ్యమంత్రి సహాయనిధికి రు. 3,200 పంపారు.

పెద్దాపురం పోలీసు సిబ్బంది రు. 280 తుపాను నిధికి పంపారు.

మరికొన్ని విరాళాలు

తూర్పుగోదావరిజిల్లా ఎల్లవరం తాలూకా తిమ్మాపురం గ్రామ నెహ్రూ యువజన సంఘ సభ్యులు తుపాన్ బాధితుల సహాయార్థం వసూలుచేసిన రు. 116 జిల్లాకలెక్టర్‌కు అందచేశారు. గ్రామ సర్పంచ్ శ్రీ వేమూరి సూర్యనారాయణ సహకరించారు.

తిరుమల కొండపై నున్న శ్రీ పెరియ జియ్యర్‌స్వామి ముఖ్యమంత్రి వరదబాధితుల సహాయనిధికి రు. 1001 విరాళమిచ్చారు. ఈ మొత్తాన్ని జిల్లాకలెక్టర్ [illegible]ద్వారా ప్రభుత్వానికి అందజేశారు.

హైదరాబాద్ రసాయనాల, ఎరువుల కంపెనీ సిబ్బంది అధికార్లు కార్మికులు తుపాన్ బాధితులకు ఒకరోజు వేతనాన్ని విరాళంగా యిచ్చేందుకు నిర్ణయించారు.

పెన్షన్‌దార్ల సంఘం విజ్ఞప్తి

రాష్ట్రంలోని పెన్షన్‌దార్లు అందరూ ఒక రోజు పెన్షన్‌ను ముఖ్యమంత్రి తుపానుబాధిత నిధికి విరాళం యివ్వాలని విజ్ఞప్తిచేస్తూ గత ఆదివారం యిక్కడ జరిగిన పెన్షన్‌దార్ల కేంద్ర అసోసియేషన్ మేనేజింగ్ కమిటి సమావేశం తీర్మానించింది.

అహార, వ్యవసాయశాఖ సిబ్బంది విరాళం

హైదరాబాద్, డిసెంబరు 19.

ఆహార, వ్యవసాయశాఖ (సచివాలయం) లోని అధికారులు, ఉద్యోగులు ముఖ్యమంత్రి తుపాను బాధిత సహాయక నిధికి ఒక రోజు వేతనాన్ని విరాళం అందచేశారు.

విరాళాల రూపంగా వసూలైన మొత్తం రు. 3,123 ఆహార, వ్యవసాయ శాఖ సిబ్బంది తరపున ఆ శాఖ కార్యదర్శి గత బుధవారం ముఖ్యమంత్రికి స్వయంగా అందచేశారు.

భీమవరంలో

భీమవరం, డిసెంబరు 19

భీమవరం రోటరాక్ట్ క్లబ్ ఆధ్వర్యాన ఇటీవలి వరదలకు గురైన నిరుపేదల సహాయార్థం ప్రజల నుండి విరాళాలు వసూలు చేసే నిమిత్తం ప్రదర్శన జరిగింది.

ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు బియ్యం. సబ్బులు, బట్టలతో బాటుగా రు. 2,500 విరాళాలను వసూలుచేశారు. భీమవరం తహసీల్‌దారు, మున్సిపల్ కమిషనర్ ఇతరులు తమ సహకారం అందించారు.

ప్రకాశం చౌక్ నుండి ప్రారంభమైన ప్రదర్శనలో డి. యన్. ఆర్, కళాశాలకు చెందిన బోవల్ పద్మ విద్యార్థులు, యస్. యస్. యస్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వసూలు చేసిన మొత్తాన్ని పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్ వరద బాధితులకు పంపిణీ చేస్తారు.

క్లబ్బు అధ్యక్షుడు శ్రీ యం. సాయి మాణిక్యాలరావు, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. బాబూరావు, యితర సభ్యులు విరాళాల వసూలు కార్యక్రమాన్ని ప్రారంభించారు,

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్న పోలెండ్ ఉపప్రధాని జె తెజ్‌చామా

అభివృద్ధి నిరోధక శక్తులపై కమ్యూనిస్టుపార్టీ నిరంతరపోరాటం

వినుకొండసభలో శ్రీ దాసరి ఉద్ఘాటన

వినుకొండ, డిసెంబరు 19

దేశంలో, అభివృద్ధినిరోధక శక్తులు ఏ రూపంలోవున్నా వాటికి వ్యతిరేకంగా అభ్యుదయంకోరే వ్యక్తుల, శక్తుల అందరితో కమ్యూనిస్టుపార్టీ నిరంతరం పోరాటం సాగిస్తోందని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ దాసరి నాగభూషణరావు యిక్కడ స్పష్టం చేశారు.

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన యిక్కడ జరిగిన బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ ఈనాడు జాతీయంగా కూడా సామ్రాజ్యవాద వ్యతిరేకప్రవాహం, సామ్రాజ్యవాదఅనుకూల ప్రచారం మధ్య జరుగుతున్న ఘర్షణను వివరించారు.

అందులో భాగంగా దేశంలో మితవాద, అభివృద్ధి నిరోధక శక్తులు పన్నిన, పన్నుతున్న కుట్రలను చాలా జాగ్రత్తగా పరిశీలించి, అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

అలాంటి దశలో ప్రజలెంతో ఆశతో ఎదురు చూస్తున్న 20 అంశాల అమలు వెనుకపట్టు పట్టడం విచారకర మన్నారు.

కనుక రాజకీయ. ఆర్థిక రంగాల్లో అభ్యుదయశక్తులఅందరితోఐక్యతతో, కమ్యూనిస్టుపార్టీ పోరాటం కొనసాగిస్తుందన్నారు. అందులో భాగంగానే జనవరి 1నుండి నిర్దిష్టమైన లక్ష్యంతో కార్యక్రమాన్ని చేపడుతుందని వివరించారు.

శాసన సభ్యులు జిల్లా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ మందపాటి నాగిరెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలో అనావృష్టి, అధిక వర్షాలు, తుపానులవల్ల పంటలుపాడైపోయి యిబ్బంది [illegible] పేద రైతాంగం వ్యవసాయ కార్మికులు, యితర పేదప్రజానీకం అనుభవిస్తున్న బాధలు వివరిస్తూ శిస్తు, రద్దు కోసం యితర సహాయ కార్యక్రమాల కోసం అందరూ తమతమ సంఘాలద్వారా సమైక్యంగా కృషి చేయాలన్నారు.

సభకు శ్రీ యార్లగడ్డ శేషయ్య అధ్యక్షత వహించారు.

బహిరంగసభకు ముందు లక్ష్మీటాకీస్‌లో వినుకొండతాలూకా కమ్యూనిస్టుపార్టీసభ్యుల సానుభూతి పరుల సమావేశం జరిగింది.

తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ వి. శివప్రసాద్ అభివందనలు తెలిపారు.

కృష్ణాజిల్లాలో హంగరీ బృందం పర్యటన

విజయవాడ, డిసెంబరు 18

అయిదుగురు సభ్యులుగల హంగరీ ప్రతినిధివర్గం ఈ నెల 7 నుంచి 9 వరకు కృష్ణాజిల్లాలో పర్యటించింది.

గన్నవరంలోని సీమపందుల పెంపకం కేంద్రాన్ని, మృత పశు వినియోగ కేంద్రాన్ని, విజయవాడలోని మునిసిపల్ కబేళాను, పాలప్రాజెక్టును, కొండపల్లిలోని ఎముకలపొడి కర్మాగారాన్ని వారు సందర్శించారు.

ఈ ప్రతినిధివర్గంవెంట కేంద్రప్రభుత్వ అధికారి శ్రీ వై. జ్వాలాప్రసాద్, డాక్టర్ ఎస్. వి. భాస్కర్ పర్యటించారు.

అర్చకుల కంట్రిబ్యూషన్ రద్దుకు విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 18

తుపాను బీభత్సం మూలంగా అర్చకుల నుండి వసూలు చేసే కంట్రిబ్యూషన్, [illegible] ఫీజులను ఈ సంవత్సరం రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ అర్చక కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. ఆచార్య (తిరుపతి) ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు ఒక వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

20 అంశాల కార్యక్రమం అమలు భగ్నానికి కుట్ర

మాచర్ల, డిసెంబరు 19

20 అంశాల కార్యక్రమం అమలును భగ్నం చేయడానికి, 44 వ రాజ్యాంగ సవరణను బుట్టదాఖలు చేసేందుకు కాంగ్రెస్‌లోని ఒక ముఠా కుట్ర జరుపుతున్నదని రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ దాసరి నాగభూషణరావు హెచ్చరించారు.

ఇటీవల జరిగిన మాచెర్ల తాలూకా కమ్యూనిస్టుసమితి జనరల్‌బాడీ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా హెచ్చరించారు.

అనంతరం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గంగాధరరావు ప్రసంగిస్తూ తుపాను నష్టాలగురించి, ప్రభుత్వం చేయతగు సహాయంగురించి వివరించారు.

శ్రీ టి. రామాంజనేయులు సమావేశానికి అధ్యక్షత వహించారు.

వ్యాగన్‌ల లోడింగ్‌లో ఆగ్నేయ రైల్వే నూతన రికార్డు

కలకత్తా, డిసెంబరు 13.

గత మార్చిలో సగటున రోజుకు 9,605 వ్యాగన్లు లోడింగ్ పూర్తిచేసిన ఆగ్నేయ రైల్వే నవంబరు మాసంలో రోజుకు సగటున 10,076 వేగన్లు లోడింగ్ పూర్తి చేసి నూతన రికార్డుసృష్టించింది.

1974-75 సంవత్సరంకంటే 1975-76 ఆర్థిక సంవత్సరంలో ఆగ్నేయ రైల్వే 3,78,000 వ్యాగనులను అదనంగా లోడింగు చేసింది. ఈ సంవత్సరం నవంబరునాటికే 1,30,554 వేగనులు అదనంగా లోడింగు చేసింది.

1975-76 లో 6 43 కోట్ల మెట్రిక్ టన్నుల ఆదాయార్జక వస్తు రవాణా చేసిన ఆగ్నేయ రైల్వే ఈ సంవత్సరం 7 కోట్ల మెట్రిక్ టన్నుల రవాణా చేయడానికి సంకల్పించింది.

ఈ సంవత్సరం మొదటి 8 మాసాల లోనే 4.6 కోట్ల మెట్రిక్ టన్నుల వస్తువుల రవాణా చేసింది. ఇదే కాలంలో గత యేడాది 4.07 కోట్ల మెట్రిక్ టన్నులు మాత్రమే రవాణా చేసింది.

రచనల గడువు పొడిగింపు

అభ్యుదయ సమితి విజ్ఞప్తి

పాలకొల్లు, డిసెంబరు 19

పాలకొల్లు అభ్యుదయసమితి నిర్వహించ తలపెట్టిన అఖిల భారతస్థాయి వ్యాసరచన పోటీలకు రచనలు నవంబరు 26లోగా పంపవలసిందిగా గతంలో ప్రకటించారు.

రచనలు ఎక్కువగా రానందున తిరిగి రచనలు పంపవలసిన గడువును 1977 జనవరి 31 వరకు పొడిగించారు.

ఒకే కాన్పులో రెండు దూడలుకన్న ఆవు

గొల్లప్రోలు, డిసెంబరు 17

గొల్లప్రోలులో రెండు - సంవత్సరాల క్రితం ఒకే కాన్పులో మూడు దూడలుకన్న ఒక ఆవు మొన్న రెండు దూడలు కన్నది. ఇవి క్షేమంగా వుండటం విశేషం.

ఈ ఆవు యిక్కడి శ్రీ రెల్ల నాగూరయ్యకు చెందినది.

పెండ్లి కానుక

ఉండి, డిసెంబరు 17

ఉండి గ్రామములో వీరపల్లి అప్పారావు కుమారుడు సత్యనారాయణ, చింతపల్లి వెంకటేశ్వర్లు కుమార్తె శారదల వివాహ సందర్భంగా కమ్యూనిస్టుపార్టీకి రు. 15 లు మహిళాసమాఖ్యకు రు. 10లు. యువజనసమాఖ్యకు రు. 5లు కానుకగా యిచ్చారు.

రేడియో

మంగళవారం - డిసెంబరు 21

శక 1898 మార్గశీర్ష 30

హైదరాబాద్-ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళధ్వని; కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 సుభాషితాలు: 6.45 పొలం పనులు; 6.55 విజయవాడ జిల్లా సమాచారాలు: 7.00 వ్యాఖ్య: 7.15 చైతన్య రథం; 7.30 చిత్రసీమ; 8.30 ఎస్. వి. గోవిందాచార్యులు : గానం; 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 ప్రాథమిక పాఠశాలలకు : [illegible] కథ; 12.20 హిందీ పాఠం. 12.40 కార్మికుల కార్యక్రమం; 1.00 చిత్రసీమ 1.20 పాడి - పంట; 1.30 వనితావాణి; 2.10 హైస్కూళ్ళకు 8 వ తరగతికి; 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.15 కర్నాటక సంగీతం 5.30 ఈపాట నేర్చుకుందాం: 5.45 పాట 6.50 స్థానిక ప్రకటనలు, 6.10 [illegible]; 6.25 గ్రామసీమలు: 6.40 మాటా-మంతీ, 7.00 ధరలు, వాతావరణం; 7.15 ఇల్లూ-వాకిలి, 7.45 ఈనాటి విషయం, 8.00 మంచిరోజులు లొచ్చాయి-నాటకం; 8.30 కవి గోష్ఠి; 8.45 [illegible] కుటుంబ సంక్షేమ పద్ధతులు; 9 30 ఆంగ్ల ప్రసంగం; 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం, ఉదయం; 6.00 ప్రసార విశేషాలు, 6.05 దేశభక్తి గేయం; 6.10 భక్తిరంజని; 6.40 సూక్తి ముక్తావళి; 6.45 పొలంపనులు 7.10 చైతన్యరథం; 7.30 లయవిన్యాసం; 7.45 ఒక్కొక్కమెట్టు సమర్పణ : ఎమ్. యస్. ప్రసాద్: 8.30 టి. సీతామహాలక్ష్మి : వయొలిన్: 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 ఉన్నతపాఠశాలలకు; 12.05 టి. సీతామహాలక్ష్మి : వయొలిన్; 12.40 కార్మికుల కార్యక్రమం; 1.00 పొన్నా, పొగడ; 1.05 చిత్రతరంగిణి; 1.20 పసిడి పంటలు; 1.30 వనితావాణి; 2.10 హైస్కూళ్ళకు 2 30 ప్రసారసమాప్తి.

ప్రసారము III

5.15 యువవాణి, 5.30 సంగీతశిక్షణ; 5.45 హిందీపాఠం; 6 05, కబుర్లు; 6.25 ప్రసార విశేషాలు, స్థానిక ప్రకటనలు; 6.30 యువవాణి: 7.00 మార్కెటు ధరలు; 7.15 పంటసీమలు: 7.45 హైదరాబాద్ వలె; 8.00 మంచిరోజులొచ్చాయి. నాటకం, రచన : పోలాప్రగడ సత్యనారాయణమూర్తి: 8.30 అద్భుత ప్రతిభాశాలి: బెల్లంకొండ రామారావు, డి. శేషాద్రిశర్మ ప్రసంగం, 9.15 స్పాట్ లైట్ 10.30 ప్రసార సమాప్తి.

విజయనగరంలో ప్రదర్శనలు

విజయనగరం, డిసెంబరు 18

ఈనెల 16 వ తేదీన పట్టణంలోని కళాశాల విద్యార్థి, విద్యార్థినులు వరదబాధితులకు సహాయం చేయవలసిందిగా కోరుతూ పెద్ద ప్రదర్శన జరిపారు. (వి. వి.)

రు 5000 విలువగల బహుమతులు గెలవండి! ఎంట్రీ ఫ్రీ

సహాయం కొరకు బహుమతులు : వాచీలు, కెమెరాలు టేపురికార్డర్, మొత్తం 68 గల నమూనా రికార్డు ప్లేయర్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్. [illegible]

7	22	19	16
17	12	13	16
14	15	18	11
20	9	8	21

62 (అరువది రెండు) వచ్చేనట్లు పూర్తి చేయాలి. [illegible] గెలుపొందిన వారికి పోస్టేజి, ప్యాకింగ్ చార్జీలు చెల్లించబడు తెలియజేయబడుతుంది. ఎంట్రీయు ఇంగ్లీషు లేదా హిందీలోనే పంపాలి ఒక కుటుంబం నుండి ఒక ఎంట్రీ మాత్రమే అనుమతింప బడుతుంది. మొదట చేరిన ఎంట్రీకి రు 101/- నగదు బహుమతి ఇవ్వబడుతుంది. లావాదేవీలు ఢిల్లీ కోర్టులో. వివరముగింపుతేదీ 3-1-77

SWASTIK TEXTILES, (VT.3)
Post Box No. 9016, Delhi-110032

SOUTH CENTRAL RAILWAY

దక్షిణ మధ్య రైల్వే.

1977 జనవరి మరియు ఫిబ్రవరి అలహాబాద్‌లో పూర్ణ కుంభ మేలా జరుగుతుంది.

గంగా, యమునా, సరస్వతి సంగమ స్థానమైన అలహాబాద్‌లో వచ్చే సంవత్సరం ప్రారంభంలో పూర్ణ కుంభ మేలా జరుగుతుంది. మొదటి స్నానం రోజు 1977 జనవరి 5వ తేదీ, చివరిస్నానంరోజు 1977 ఫిబ్రవరి 4వ తేదీ.

అలహాబాద్ ఏరియాలోని ఈ క్రింద పేర్కొన్న స్టేషన్ల నుండి 31.12.1976 నుండి 18.2 1977 (రెండురోజులు కలిపి) వరకు మధ్యకాలంలో ప్రయాణంచేసే వ్యక్తులు, (i) డ్యూటీమీదవున్న మిలిటరీ ఉద్యోగులు (ii) మూడు సంవత్సరాల లోపు పిల్లలు (iii) ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ వైద్య, ఆరోగ్య కుటుంబనియంత్రణశాఖ అడిషనల్ డైరెక్టర్ లేక జాయింట్ డైరెక్టర్ సంతకాలతో పర్మిటులున్నవారు మినహా మిగతా ప్రయాణీకులు కలరా నిరోధక టీకాలు వేయించుకొన్నట్లు మెడికల్ ఆఫీసరు లేక మెడికల్‌ఆఫీసర్ ఆఫ్ హెల్తు లేక శానిటరీ ఇన్‌స్పెక్టర్ లేక ప్రభుత్వ సర్వీసులోవున్న అసిస్టెంటు ఎపిడమిక్ ఆఫీసర్ లేక స్థానిక సంస్థలో లేక ఏ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ చేతనైనా అధునిక వైద్యంలో రిజిష్టరు కాబడిన మెడికల్ ప్రాక్టీషనర్ (అల్లోపతి) నుంచి పొందిన సర్టిఫికెట్లను ఇండియన్ మెడికల్ కౌన్సిల్ స్థానికశాఖ గౌరవ కార్యదర్శి లేక అధ్యక్షులు ధృవపరచిన సంతకం సీలును కలిగియుండాలి.

టీకాలు వేయించుకోవడం 1976 నవంబరు ఒకటవ తేదీకి ముందు జరిగి వుండాలి.

1. బమ్రౌలి
2. సుబేదార్ గంజ్
3. అలహాబాదు జంక్షన్
4. చియోకి
5. నైని
6. కర్చన
7. తార్వాయి
8. నరై గోపాల్
9. ప్రయాగ
10. ప్రయాగఘాట్
11. పాఫమవు
12. సిరైట్
13. ఇరదత్‌గంజ్
14. అలహాబాద్ సిటీ
15. జూసి
16. దారాగంజ్
17. రామనాథపూర్

టీకాలు వేయించుకొన్నట్లు సర్టిఫికెట్లు చూపించకపోతే పైనుదహరించిన స్టేషన్లలో ప్రయాణీకులకు రైల్వే అధికారులు టిక్కెట్లు యివ్వడం జరగదు. టిక్కెట్లు కావలసిన ప్రయాణీకులు టిక్కెట్ల కౌంటర్లలో కలరా నిరోధక ఇంజెక్షన్‌లు చేయించుకున్నట్లు సర్టిఫికెట్‌లు చూపించాల్సి వుంటుంది.

పై నుదహరించిన స్టేషన్ల మీదుగా ప్రయాణం చేయడానికి టిక్కెట్లు కలిగివున్న ప్రయాణీకులు పైన చెప్పబడిన రీతిలో అట్లాంటి సర్టిఫికెట్‌లు లేకుండాను, పై కేటగిరీలకు సంబంధించిన వారు గాకపోతే పైన పేర్కొన్న ఏ స్టేషన్‌లోను తమ ప్రయాణాన్ని నిలుపు చేయడానికి అనుమతించబడరు.

మేలా జరుగు ప్రదేశంలో పోలీసులుగాని, ఆరోగ్యసిబ్బందిగాని కోరినపుడు ఆ సర్టిఫికెట్‌ను చూపించాల్సి వుంటుంది.

ప్రయాణీకుల సౌకర్యార్థం తిరుగు ప్రయాణం టిక్కెట్లు కూడా యివ్వబడతాయి.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
సికింద్రాబాద్.

PUB 387/76-7

ఇపుడు మరింత కొత్త మెరుగుతో
సరల్
సబ్బు
IMPROVED
Saral
BATH SOAP
Saral
కేవలం 88 పైసలు
(పన్నులు అదనం)
కొత్త తయారీ పద్ధతిలో—సరికొత్త ఆకుపచ్చ రంగుగల పొంగే నురగలు, చిందే కొత్త సువాసనల కొత్త రేపరులో— సరికొత్త సబ్బు.
మీ కుటుంబానికంతటికీ అమూల్యమైన స్నానం సామాన్య ధరలో
హిందూస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి
లింటాస్-SARAL.5-140 TL

శాంతికి, ప్రగతికి ప్రతీక బ్రెజ్నెవ్

ఢిల్లీ సభలో పలువురి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, డిసెంబరు 18

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిద్ బ్రెజ్నెవ్ 70 జన్మదినోత్సవం సందర్భంగా నేడు ఢిల్లీ పౌరులు శుభాకాంక్షలు తెలిపారు.

భారత - సోవియట్ స్నేహ సంఘం (ఇస్కస్) ఆధ్వర్యాన జరిగిన ఒకబహిరంగ సభలో విదేశాంగ మంత్రి శ్రీ వై. బి.చావన్ ప్రసంగిస్తూ భారత ఆర్థిక వ్యవస్థను బలపరుచుకోవడానికి, స్వావలంబన సాధించడానికి సోవియట్ యూనియన్ సహాయం చేస్తోందన్నారు.

అంతర్జాతీయ శాంతి, సోషలిజం, ప్రయోజనాల దృష్ట్యా రెండు దేశాలమధ్య మైత్రీ సహకారాలకు ఎంతో ప్రాధాన్యత వుందని ఆయన చెప్పారు.

బ్రెజ్నెవ్‌కు శుభాకాంక్షలు తెలియచేసే పత్రాన్ని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ కె డి.మాలవీయ చదివి, దానిని సోవియట్ రాయబారి వి. ఎఫ్. మాల్ట్సేవ్‌కు అందచేశారు.

విదేశీ శక్తులకు వ్యతిరేకంగా పోరాటంలో భారత్‌కు సోవియట్ యూనియన్, దాని నాయకులు సహాయం చేశారు. భారత - సోవియట్ మైత్రి సహకార ఒప్పందంతో రెండు దేశాల మధ్య సంబంధాలు ఒక నూతన స్థాయికి చేరుకున్నాయి. భారత్‌లో బ్రెజ్నెవ్ పర్యటన సందర్భంగా సంతకాలు చేసిన నూతన దీర్ఘకాల ఒప్పందాల వల్ల ఈ సంబంధాలు మరింత పటిష్టమయ్యాయి - అని ఆ శుభాకాంక్షల పత్రంలో వుంది.

శ్రీ భూపేష్ ప్రసంగం

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు శ్రీ భూపేష్ గుప్తా ప్రసంగిస్తూ శాంతి, విముక్తి, ప్రగతి దోపిడీ రహిత ఒక నూతన సామాజిక ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు లియోనిద్ బ్రెజ్నెవ్ ప్రతీక అన్నారు.

ఒక కార్మికుని కుటుంబంలో జన్మించిన బ్రెజ్నెవ్ ప్రస్తుతం ప్రపంచ శాంతి కాముక ప్రజలందరిచేత ఎలా గౌరవించబడుతున్నారో శ్రీ భూపేష్ వివరించారు. శాంతి, శాంతియుత సహజీవనాలకై ఆయన చేస్తున్న కృషిని శ్రీ భూపేష్ వివరించారు.

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు, పార్లమెంటు సభ్యులు శ్రీ శశి భూషణ్, సోవియట్ రాయబారి వి. ఎఫ్. మాల్ట్సేవ్‌లు ప్రసంగించారు.

అంతకు ముందు భారత - సోవియట్ మైత్రి సూచకంగా మూడు రోజుల ఫొటో ఎగ్జిబిషన్‌కు శ్రీ వి బి రాజు ప్రారంభోత్సవం చేశారు.

జారియా బొగ్గు క్షేత్రం విస్తరణ

పోలెండ్ సహకారంతో

న్యూఢిల్లీ, డిసెంబరు 18

జారియా బొగ్గుక్షేత్రం పునర్నిర్మాణం, వాయువ్య తీరాన చేపల - ఖనిజాల సర్వే - పోలెండ్ నుండి నౌకల దిగుమతి మొదలైన అంశాలు నేడిక్కడ భారత పోలెండ్‌ల మధ్య జరిగిన ఒప్పందాలలో ఉన్నాయి.

నాలుగు రోజులపాటు జరిగిన భారత్ - పోలెండ్ సంయుక్త కమిషన్ సమావేశంలో వివిధ రంగాలలో సహకార విస్తరణ పథకాలు రూపొందించారు.

నేడు ముగిసిన ఈ సమావేశంలో కేంద్ర ఇంధన మంత్రి శ్రీ కె సి. పంత్, పోలెండ్ ఉపప్రధాని తేజ్‌మా ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జారియా బొగ్గుక్షేత్రాల పునర్నిర్మాణంపై పోలెండు నిపుణులు నివేదిక సమర్పించారు. అక్కడ ఓపెన్ కాస్ట్ మైనింగ్ అవకాశాలుంటాయని భారత్ భావించింది కాని పోలెండ్ నిపుణులు ఆ పద్ధతిని పేర్కొనలేదు. కనుక తమ పద్ధతిని భారత్ పక్షం రూపొందించి రెంటిలో అనువైన పద్ధతిని చేపడతారు. బొగ్గు క్షేత్రాల ప్రణాళిక అభివృద్ధి విధానంలో పోలెండ్ గతంలో మనకు విలువైన సహాయం అందించిందని మంత్రి శ్రీ పంత్ అన్నారు.

ప్రధానితో చర్చలకు అనుకూల పరిస్థితి

శ్రీ ఓ. పి. త్యాగి వెల్లడి

జమ్మూ, డిసెంబరు 18

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో సంప్రదింపులు ప్రారంభించేందుకు దేశంలో రాజకీయ పరిస్థితి అనుకూలంగా వుందని జనసంఘ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యులు శ్రీ ఓంప్రకాశ్ త్యాగి అభివర్ణించారు.

రాష్ట్రపతి ఆమోదముద్ర

44 వ రాజ్యాంగ సవరణ బిల్లుకు

న్యూఢిల్లీ, డిసెంబరు 18

పార్లమెంటు ఉభయసభలు ఆమోదించిన 44 వ రాజ్యాంగ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర లభించింది దీనితో ఈ బిల్లు 1976 రాజ్యాంగ (42 వ సవరణ) చట్టంగా మారింది

గత నెలలో పార్లమెంటు ఆమోదించిన ఈ బిల్లును దేశంలోని రాష్ట్రాలలో సగం కంటే ఎక్కువ రాష్ట్రాలు ధృవీకరించాయి.

సమగ్రమైన ఈ చట్టం పార్లమెంటు ఆధిక్యతను పునరుద్ఘాటిస్తున్నది ప్రాథమిక హక్కులకంటే ఆదేశిక సూత్రాలకు అధిక్యత కల్పించబడింది. రాజ్యాంగం ఉపక్రమణికలో సోషలిజం, సెక్యులరిజం, జాతి సమైక్యతా భావనను చట్టంలో స్పష్టంగా పేర్కొనడం జరిగింది.

దేశంలో సత్వర సామాజిక, ఆర్థిక మార్పులకు అవరోధాలను సమగ్రమయిన ఈ సవరణ తొలగిస్తుంది.

రాజ్యాంగ సవరణలను నేటినుండి న్యాయస్థానాలలో సవాల్ చేయటానికి సవరణ ప్రకారం వీలులేదు. కనీసం 7 గురు న్యాయమూర్తులుగల రాజ్యాంగ బెంచ్ మూడింట రెండు వంతుల మెజారిటీతో తప్ప, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే చట్టాలు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించేందుకు వీలు లేదు.

గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సదన్‌లు

వినోబాభావే సూచన

పౌనార్, డిసెంబర్ 19

ప్రజలకు వైద్య సౌకర్యాలు కల్పించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో "ఆరోగ్య సదన్"లు ఏర్పాటు చేయాలని ఆచార్య వినోబాభావే నేడు డాక్టర్లకు సలహా యిచ్చారు.

అంటు రోగాలపై ఆరవ జాతీయ మహాసభను ప్రారంభిస్తూ దేశంలో అనేక రకాల వ్యాధులు పెరుగుతున్నాయని దీనికి కారణం పేద ప్రజలు పౌష్టికాహారం తీసుకో లేకపోవడం మరికొంతమంది అతిగా తినడంవల్ల వస్తున్నాయన్నారు.

ధనవంతులు తమకున్న దానిలో కొంత భాగాన్ని పేదలకు యివ్వడమే దీనికి పరిష్కార మార్గమని శ్రీ భావే అన్నారు.

లూయీ కార్వలాన్ విడుదల

బ్రెజ్నెవ్ జన్మదినోత్సవంలో పాల్గొనేందుకు మాస్కో పయనం

జూరిచ్ (స్విట్జర్‌లాండ్), డిసెంబరు 19

చిలి సైనిక ప్రభుత్వ నిర్బంధంలో మూడేళ్లు గడిపి నిన్న విడుదలయిన కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లూయీ కార్వలాన్ సతీ సమేతంగా నేడిక్కడికి చేరారని ఫ్రెంచివార్తా సంస్థ ఎ. ఎఫ్. పి. కథనం.

జూరిచ్ విమానాశ్రయంలో ఆగిన ప్రత్యేక సోవియట్ విమానంలో ఆయన మాస్కో బయల్దేరారు. రేపు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ జన్మదినోత్సవాలలో ఆయన పాల్గొనాలని మాస్కోలోని విదేశీ ప్రవాసుల సన్నిహిత వర్గాలు చెప్పినట్లు రాయిటర్ తెలిపింది. ఇతర దేశాల ప్రభుత్వ అగ్రనాయకులకు స్వాగతమిచ్చే వనకోవ్‌కు విమానాశ్రయానికి ఉదయం ఆయన చేరతారని భావిస్తున్నారు.

కార్వలాన్ నిన్న చిలీ రాజధాని శాంటియాగో నుండి [illegible]కి చెందిన బ్రానిఫ్ ఎయిర్ లైన్స్‌లో బయల్దేరారు. గ్రీనిచ్ కాలమానం ప్రకారం సాయంత్రం 6.40 గంటలకు బ్యూనస్‌ఎయిర్స్ (అర్జెంటీనా)కు వెళ్ళిన విమానం డాకార్ (సెనెగల్)గుండా జ్యూరిచ్ చేరింది.

శాంటియాగోలో విమానం ఎక్కిన కార్వలాన్, ఆయన భార్య వెంట పోలీసులు వచ్చారు.

జూరిచ్‌లో క్లోటెన్ విమానాశ్రయానికి వచ్చినతర్వాత అధికారికమైన కారులో ఆయనను సోవియట్ ఏరోఫ్లాట్ విమానం వద్దకు తీసుకువెళ్ళారు.

1973 సెప్టెంబర్‌లో సాల్వెడార్ అలెండీ నాయకత్వాన గల పాపులర్ యూనిటీ ప్రభుత్వంపై సైనిక కుట్ర జరిగిన అనంతరం కమ్యూనిస్టుపార్టీని నిషేధించి ప్రధాన కార్యదర్శి అయిన కార్వలాన్‌ను నిర్బంధించారు. చిలి దక్షిణాన డాసన్ దీవిలో దుర్భరమైన చలిలో కారాగారంలో ఆయన చాలాకాలం గడిపారు. 60 సంవత్సరాల వయసులో, తగిన ఆహారం కూడా లేక ఆరోగ్యం బాగా దెబ్బతిని కంటి చూపు తగ్గినప్పటికీ ఆయన, జైలునుండి ఇచ్చిన ఇంటర్వ్యూలో కూడా చిలీ ఫాసిస్టు నియంతృత్వాన్ని నిరసించారు.

ఆయన విడుదలకై ప్రపంచమంతటా కమ్యూనిస్టులేకాక అనేకమంది స్వేచ్ఛా ప్రియులు, మేధావులు ఉద్యమం సాగించారు.

భారత ప్రధాన కార్యదర్శికూడా ఆయన విడుదలను డిమాండ్ చేస్తూ చిలీ సైనిక ప్రభుత్వానికి లేఖ రాశారు. కార్వలాన్ కుమారుడు ఆల్బర్టో కార్వలాన్ చిలి నియంతల చిత్రహింసలకు గురయి మరణించారు.

బుకోవ్‌స్కీ రాక

సోవియట్ వ్యతిరేకి వ్లాదిమిర్ బుకోవ్‌స్కీ నేడు జూరిచ్ విమానాశ్రయానికి వచ్చారు.

ఆయనవెంట తల్లి, భార్య ఉన్నారు. మాస్కోనుండి ప్రత్యేక ఏరోఫ్లాట్ విమానంలో ఆయన వచ్చారు. అక్కడ విలేకరులతో ఆయన యిలా అన్నారు.

"జూరిచ్‌లో ఉండడం సంతోషంగా ఉంది. ఎందుకంటే నేను స్వేచ్ఛగా ఉన్నందుకూ, కార్వలాన్‌కూడా స్వేచ్ఛ పొందినందుకు".

వ్లాదిమిర్ జైలునుండి మాస్కోవద్ద వున్న లెఫార్టోవో జైలుకునన్ను నిన్న మార్చారు. నన్ను విడుదల చేస్తున్నట్లు ఉదయమే తెలిసింది.

"లూయీ కార్వలాన్ విడుదలకు మార్పిడిగా నన్ను విడుదల చేస్తున్నట్లు అప్పుడు నాకు తెలీదు" అన్నారు.

విద్యాసంస్థలలో పనిదినాల తగ్గింపుకు విజ్ఞప్తి

టీచర్స్ యూనియన్, ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యవర్గాలచే

విజయవాడ, డిసెంబరు 16

ప్రాథమిక, సెకండరీ పాఠశాలల పనిదినాలను 220 నుండి 240 కు పెంచడాన్ని పనిగంటలను గం|| 5-30 నుండి 6 గంటలకు పెంపదాన్ని ఉపసంహరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్సు యూనియన్, ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యవర్గాల సంయుక్త సమావేశం విజ్ఞప్తి చేసింది.

సంయుక్త సమావేశం యిటీవల శ్రీ పి. విజయరామరాజు అధ్యక్షతన యిక్కడ జరిగింది సమావేశం మరికొన్ని తీర్మానాలను చేసింది.

ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలలోని ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి వెంటనే ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్, మెడికల్ సహాయం, ఇంటి అద్దె అలవెన్సులను ప్రభుత్వ ఖర్చుతో అమలు జరపాలని, గుంటూరు, విజయవాడ, విశాఖపట్టణంలోని పై పాఠశాలలలోని టీచింగు, నాన్‌టీచింగు సిబ్బందికి ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమముగా 15 శాతం ఇంటి అద్దె అలవెన్సు మంజూరు చేయాలని కోరింది

ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేయుచున్న 3000 మంది ఉపాధ్యాయులకు గత 9 నెలలుగా తమ పోస్టుల కంటిన్యూ చేయుచూ ఉత్తర్వులులేని కారణంగా జీతాలు చెల్లించుట నిలుపుదల చేయడమైనది. అట్టి ఎయిడెడ్ పాఠశాలల్లోని 3000 ఉపాధ్యాయులకు పోస్టులను కంటిన్యూ చేయుచూ ఉత్తర్వుల నీయవలసిందిగానూ, ఈ సమయమునను ఆ ఉపాధ్యాయులకు చెల్లించవలసిన జీతములను వెంటనే చెల్లించవలసినదిగానూ ప్రభుత్వాన్ని కోరింది.

1968 ఏప్రిల్‌కు పూర్వంనుండిరావలసిన ఉపాధ్యాయుల అరియర్ జీతములను వెంటనే విడుదలచేసి గత 8 సంవత్సరములుగా అపరిష్కృతంగానున్న ఈ సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రభుత్వమును కోరుతూ తీర్మానించడమైనది.

అర్హ, క్రాఫ్ట్ ఉపాధ్యాయులలో హెచ్చు మందికి ఇప్పటికే 45 సంవత్సరాలునిండిన కారణంగానూ, భాషా పండితులకు యస్. యస్. సి. అర్హతను సడలించిన కారణంగాను అర్హత లేని క్రాఫ్ట్ ఉపాధ్యాయులకు యస్ యస్.సి అర్హత నిబంధనను శాశ్వతంగా ఎత్తివేయవలసినదిగా కోరింది.

హెడ్ మాస్టరు క్యాడరులో సహా అన్ని స్థాయిల ఉపాధ్యాయులకు సెలక్షన్ గ్రేడు పోస్టులను ఏర్పరచవలసిందిగానూ, ఇప్పటికే ఏర్పరచిన క్యాడరులకు సెలక్షన్ గ్రేడు పోస్టుల సంఖ్యను విస్తరించి, అమలుపరచే ఆ ఉపాధ్యాయులు ఆ సౌకర్యమును అనుభవించునట్లు చేయవలసినదిగా కోరింది.

ప్రభుత్వం ఇటీవల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు రీ ఫిక్సేషన్ చేయుచూ, మంజూరుచేసిన సెలక్షన్ గ్రేడ్ స్కేలు ఆ ఉపాధ్యాయులకు అధికముగా, హానికరముగానున్నందున ఉపసంహరించవలసినదిగా కోరింది.

రాష్ట్ర విద్యా శాఖలో ప్రస్తుతము విలీనము కాబడిన యస్. యఫ్. స. ఇన్‌స్ట్రక్టరులకు రావలసిన అరియరులు కేంద్ర ప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వముల ద్వారా పూర్వకముగా తిరిగి చెల్లించుటకు ఒప్పుకొనిన కారణముగా రాష్ట్ర నిధులనుండి చెల్లించవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది ఈ ఉపాధ్యాయులకు కరువుభత్యము విలీనకరణ వేతనములు రూపొందించి వారికి నూతన వేతనముల స్కేళ్ళను మంజూరు చేయవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

రాష్ట్రప్రభుత్వం ఈ సంవత్సరం నుంచి ఎలిమెంటరీ పాఠశాలల్లో అమలు జరుపుచున్న 1:40 ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తి అనేక యిబ్బందులు కల్గించుచున్న కారణంగానూ, కొన్నిచోట్ల ఉపాధ్యాయుల రిట్రెంచిమెంటుకు ఆస్కారముగా నున్న కారణముగానూ, విద్యార్థుల సంఖ్య కుటుంబ నియంత్రణ కార్యక్రమము ఫలితముగా తగ్గుచున్న కారణముగానూ, ఉపాధ్యాయుల విద్యార్థుల నిష్పత్తి పూర్వము అమలులో నున్నట్లు 1 20గా నిర్ణయించ వలసినదిగా తీర్మానించడమైనది.

ప్రస్తుతం సెకండరీ గ్రేడ్ పోస్టులలో పనిచేయుచున్న ఇన్-సర్వీస్ బి.ఇడి. ఉపాధ్యాయుల పోస్టులను అప్‌గ్రేడ్ చేయుచూ ఉత్తర్వుల నీయుటద్వారా, రాష్ట్ర విద్యామంత్రి స్టయిపెండరీ టీచరులకు పోస్టులు మంజూరు చేయుచూ, చేసిన వాగ్దానం నెరవేర్చవలసినదిగా రాష్ట్రప్రభుత్వాన్నికోరుతూ తీర్మానించడమయినది

విద్యామంత్రిగారిని, బహిరంగ సభలలో ఉపాధ్యాయులను తూలనాడినందని, విద్యారంగాన్ని కలుషిత మొనర్చు [illegible] ప్రతి వాదములకు తావివ్వరాదని కోరింది

అదే విధముగా ఈ రెండు సంఘముల తరఫున విద్యారంగమునకు సంబంధించిన అంశములకు రాష్ట్ర విద్యారంగంలో ఆరోగ్యవంతమయిన వాతావరణము నెలకొల్పుటలో తోడ్పడవలసిందిగానూ, ఆ విధముగా విద్యారంగంలోని కార్యకర్తలు, అభిమానులు ఉన్నత విద్యా ప్రమాణాలు అభివృద్ధి పరచే తమ ఉత్తమ ధర్మము నిర్వర్తించవలసినదిగానూ కోరుతూ తీర్మానించడమైనది.

కుటుంబ నియంత్రణ కోటాలు పూర్తి చేయని కారణముగా ఉపాధ్యాయుల జీతాలు నిలుపుదల చేయరాదని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది

రు15 వేలవసూలుకు పిలుపు

ఖమ్మంజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నిధికి

ఖమ్మం, డిసెంబరు 19

ఈ సంవత్సరం ఖమ్మంజిల్లాలో వ్యవసాయ సంఘ నిధికి 15 వేల రూపాయలు వసూలుచేయాలని కార్యకర్తలకు పిలుపునిస్తూ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ మహమ్మదరజబ్‌అలీ (ఎం.ఎల్.ఎ) కార్యదర్శి శ్రీ బి. భూపతిరావులు ఒక ప్రకటన చేశారు.

ఖమ్మంజిల్లాలోని 8 తాలూకాలలో 4 వందలకుపైగా గ్రామాల్లో 40 వేల ప్రాథమిక సభ్యత్వంకలిగి బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తున్న వ్యవసాయ కార్మికసంఘం ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాలను పేద ప్రజలకు సక్రమంగా అమలు జరిపేందుకు జిల్లాలోని అనేక ప్రాంతాల్లో పాదయాత్రలు జరపడం. అధికార్లకు మెమొరాండాలు యివ్వడంలో పాటుగా ఇండ్లస్థలాల కోసం, బ్యాంకుల అప్పులకోసం భూసంస్కరణలు అమలుకోసం, బంజరు భూముల పంపకం కోసం, వెట్టిచాకిరీ బానిస విధానం, అప్పులు రద్దు కోసం పోరాటాలు నడిపింది.

20 వేల రూపాయల నిధికి యువజన సమాఖ్యపిలుపు

ఖమ్మంజిల్లాలో యీ సంవత్సరం పోరాట నిధికి 20 వేల రూపాయలు సమకూర్చాలని జిల్లా యువజన సమాఖ్య కార్యవర్గ సమావేశంలో కార్యకర్తలకు పిలుపిచ్చారు.

ఖమ్మంజిల్లా యువజన సమాఖ్యకార్యవర్గ సమావేశం ఈనెల 11 వ తేదీనాడు ఖమ్మం మార్క్సిస్టుభవన్‌లో సంఘ అధ్యక్షులు శ్రీ టి. వి. చౌదరి అధ్యక్షతన జరిగింది.

ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ యస్. రామకృష్ణారెడ్డి జాతీయ,అంతర్జాతీయ పరిస్థితులు, యువజన సమాఖ్య నిర్వహించవలసిన కర్తవ్యాలపైన, కార్యకలాపాలపైన రిపోర్టు యిచ్చారు

జిల్లా కార్యదర్శి శ్రీ నద్ది వెంకటేశ్వరులు ఇటీవల కాలంలో జిల్లాలో జరిగిన కార్యకలాపాలపైన నివేదిక యిచ్చారు

జిల్లాలోఈసంవత్సరం యువజనసమాఖ్య పోరాట నిధిక్రింద 20 వేల రూపాయలు వసూలుచేయాలని, 3 వేలు సంఘసభ్యత్వం చెల్లించి 425 శాఖలు ఏర్పాటు చేయాలని, జిల్లాలో ముమ్మర రాజకీయ కార్యక్రమాలను అమలుజరపాలని నిర్ణయించారు.

4 వ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘ ప్రథమ వార్షికోత్సవం

నందికొట్కూరులో

నందికొట్కూరు, డిసెంబరు 1

ప్రస్తుతం యిస్తున్న ఆర్థిక సహాయాన్ని ప్రకటించకముందే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్న వారికికూడా ఈ సహాయం అందజేయాలని కోరుతూ ఈనెల 12వ తేదీన కర్నూలుజిల్లా నందికొట్కూరు తాలూకా నాలుగవ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘ ప్రథమ వార్షికోత్సవ సభలో తీర్మానించారు

వార్షికోత్సవాన్ని శాసన సభ్యులు శ్రీ ఎద్దారి సుబ్బారెడ్డి ప్రారంభించారు తాలూకా సంఘ అధ్యక్షులు శ్రీ టి. బాల కొండయ్య స్వాగతం పలికారు.

జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ జి. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని మద్దతునిస్తూ తీర్మానించారు. ఉద్యోగుల యిబ్బందులను గమనించి బ్యాంకులు వారికి అప్పులు మంజూరు చేయాలనికోరుతూ తీర్మానించారు.

క్రీడారంగం

జాతీయ జూనియర్ బాడ్మింటన్ పోటీలు

విజయవాడలో జనవరి 11 నుండి

విజయవాడ, డిసెంబరు 17

22 వ జాతీయ జూనియర్ బాల్‌బాడ్మింటన్ పోటీలు విజయవాడలో జనవరి 11 వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు జరగనున్నట్లు కృష్ణాజిల్లా స్పోర్ట్సు కౌన్సిల్ కార్యదర్శి శ్రీ యం సి హెచ్. పున్నయ్య చౌదరి నేడిక్కడ ప్రకటించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ సి యస్. రావు చీఫ్ పాట్రన్‌గా, శ్రీ ఎ బాలకృష్ణ అధ్యక్షులుగా, శ్రీ కె. విశ్వనాధశర్మ ప్రధాన కార్యదర్శిగా, శ్రీ యం. రాబర్ట్ జాన్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, శ్రీ కె. వెంకటకృష్ణయ్య కోశాధికారిగా ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పడింది.

అంతర్ జిల్లా బాడ్మింటన్ పోటీలు

ఆంధ్ర రాష్ట్ర అంతర్ జిల్లా బాల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్స్ కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో యీ నెల 24 నుండి 26 వరకు యస్. ఆర్. ఆర్. స్పోర్ట్సు క్లబ్బు ఆధ్వర్యాన జరుగుతాయి.

9 పురుషుల, 5 స్త్రీల, 4 బాలికల, 9 బాలుర జట్లు పాల్గొంటాయి. పోటీల నిర్వహణకు శ్రీ జె.టి. రాజారావు అధ్యక్షులుగా, శ్రీ ఉదయభాను కార్యదర్శిగా ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటయింది

కృష్ణాజిల్లా ఫుట్‌బాల్ జట్టుకు ఛాంపియన్ షిప్

విజయవాడ, డిసెంబరు 18

ఇటీవల మహబూబ్ నగర్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రూరల్ అంతర్ జిల్లాల ఫుట్‌బాల్ పోటీలలో కృష్ణాజిల్లా ఫుట్‌బాల్ జట్టు ఛాంపియన్‌షిప్‌ను సాధించింది. ఫైనల్స్‌లో విశాఖజిల్లా జట్టును 5-4 గోలులతో ఓడించింది.

కొల్హాపూర్ (మహారాష్ట్ర)లో జరుగనున్న జాతీయ రూరల్ ఫుట్‌బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొనేందుకు ఈ క్రింది కృష్ణాజిల్లా ఆటగాళ్ళను ఎన్నిక చేశారు.

శ్రీయుతులు బి చక్రవర్తి, బి. ప్రభుదాసు, పి. ఎజ్రా, పి. పాల్, కె ఎస్. వి ప్రసాద్, జి. గోపాలరావు, పి. సంజీవరావు.

గన్నవరంలో కబాడీ, బాడ్‌మింటన్ పోటీలు

గన్నవరం, డిసెంబర్ 18

గన్నవరం బ్లాక్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యాన కృష్ణాజిల్లా గన్నవరంలో 1977 జనవరి 10 నుండి జిల్లా స్థాయి కబాడీ, బాల్ బ్యాడ్‌మింటన్ పోటీలు నిర్వహించబడతాయి

పాల్గొనగోరువారు తమ ఎంట్రీలను ఈనెల 30వ తేదీలోగా శ్రీ యం. రత్నదోస్, కార్యదర్శి, బ్లాక్ యూత్ కాంగ్రెస్, గన్నవరంకు పంపాలి.

తుమ్మపూడిలో బాల్ బ్యాడ్‌మింటన్ పోటీలు

తెనాలి తాలూకా తుమ్మపూడిలో యూత్ సెంటర్, ఇస్కస్ ఆధ్వర్యాన 1977 జనవరి 7 నుండి 10 వరకూ సౌత్ ఆంధ్ర రాష్ట్ర బాల్‌బ్యాడ్‌మింటన్ పోటీలు జరుగుతాయి.

పాల్గొనగోరువారు రు 12 ప్రవేశ రుసుముతోపాటు దరఖాస్తులను డిసెంబరు 31 లోగా యం శివలింగ ప్రసాద్, తుమ్మపూడి, గుంటూరుజిల్లాకు పంపాలి.

వరంగల్ జిల్లా క్రీడలు

వరంగల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ 8 వ వార్షికోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా కబాడీ, బాల్ బ్యాడ్ మింటన్, టేబుల్ టెన్నిస్, ఖోఖో (మహిళలకు మాత్రమే) పోటీలు 1977 జనవరి రెండవ వారంలో

నిర్వహించబడతాయి.

పాల్గొనగోరువారు 1977 జనవరి 3 వ తేదీలోగా ఎంట్రీలను పంపాలి.

ప్రకాశం జిల్లా పాఠశాలల క్రీడల పోటీలు

ప్రకాశంజిల్లా సెకండరీ పాఠశాలలు, జూనియర్ కళాశాలల, జిల్లాకేంద్రపు క్రీడల పోటీలు కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యీనెల 12 నుండి 14 వరకు జరిగాయి. 12 వ తేదీన శ్రీ ఎ. ఓబుల్‌రెడ్డి (రిటైర్డ్ పోలీసు సూపరింటెండెంట్), పతాకావిష్కరణ చేశారు. మార్కాపురం డి యస్. పి. శ్రీ బి రామకృష్ణ పోటీలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ క్రీడలలో 11 జూనియర్ కళాశాలలు, 139 ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ముగింపు సభకు మార్కాపురం శాసనసభ్యులు శ్రీఎం నాసర్ బేగ్ అధ్యక్షత వహించారు. కంభం జూనియర్ కళాశాల కమిటీ అధ్యక్షులు, బ్లాకు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ చప్పిడి వెంగయ్య, కళాశాల కమిటీ కార్యదర్శి శ్రీ యం. మూర్తిరెడ్డి, శ్రీ యం. డి. షరీఫ్ ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్, క్రీడా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ డి.పుల్లయ్య శర్మ నివేదిక చదివారు.

శ్రీ యం. డి. షరీఫ్ ఆటలలో విజేతలకు షీల్డు, సర్టిఫికెట్లు పంచినారు. ఓపెన్ సీనియర్సులో వ్యక్తిగత ఛాంపియన్ షిప్ వై.ఎ. రమణ, సీనియర్, ఇంటర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల కంభం, ఆల్‌రౌండు ఛాంపియన్ షిప్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కంభం పొందారు.

సీనియర్స్ వ్యక్తిగత ఛాంపియన్ షిప్ డి సి జనవయ్యకు ఆల్‌రౌండు ఛాంపియన్ షిప్ లభించింది

ఉపాధ్యాయులకు జరిగిన పోటీలలో కబాడీ బ్యాడ్‌మింటన్లలో కనిగిరి వాలీబాల్‌లో అద్దంకి జోన్లు విజయం సాధించాయి.

శ్రీ కె. పిచ్చిరెడ్డి వందన సమర్పణ చేశారు.

కళాశాల టీచర్ల వాలీబాల్ టోర్నమెంట్స్

ఒంగోలులో

ఒంగోలు, డిసెంబరు 11

వెలిది వెంకటేశ్వర్లు మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్సు కమిటీ వారిచే రాష్ట్ర వ్యాపితంగా అన్ని యూనివర్శిటీల అనుబంధకళాశాలలఅధ్యాపకులకు నిన్నటి నుండి 20 వ తేదీవరకు వాలీబాల్ టోర్నమెంట్సు నిర్వహించబడుతున్నాయి.

ఒంగోలు ఎ. బి. యం కళాశాల ఆవరణలో నేటి ఉదయం టోర్నమెంట్సుకు జిల్లా మున్సిఫ్ శ్రీ యం. వీరయ్య ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు కళాశాల కమిటీ కార్యదర్శి శ్రీ యం. భాస్కరరావు అధ్యక్షత వహించారు.

సభలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ శ్రీమన్నారాయణ, డా|| కె. పేరయ్య ఉపన్యసించారు.

ఒంగోలులో ఈ టోర్నమెంట్సు రెండోసారి జరుగుతున్నాయి.

4 వేలమంది ఉద్యోగుల నిర్బంధ పదవీ విరమణ

బీహారులో

పాట్నా, డిసెంబరు 10

ప్రస్తుత సంవత్సరంలో బీహారులో లంచగొండి గెజిటెడ్ అధికారుల అరెస్టుతోపాటు 34 మంది యితరులతోసహా నాలుగు వేల మంది ప్రభుత్వ ఉద్యోగులను నిర్బంధంగా పదవీ విరమణ చేయించడం జరిగింది.



వరదబాధితులకు పంపిణీకిగానూ, నెల్లూరుజిల్లా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్‌ల నుండి రు. 7 వేల విలువైన కొత్త బట్టలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టరు శ్రీ వి. అప్పనరావు, శ్రీయుతులు ఆనం వెంకటరెడ్డి, సంజీవరెడ్డి భక్తవత్సలరెడ్డిలను చిత్రంలో చూడవచ్చును.

మార్చిలో భారత్-అమెరికా సమావేశాలు

వాషింగ్టన్, డిసెంబరు 18

కార్టర్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే భారత్- అమెరికా ఉపసంఘాల సమావేశాలు రెండు దేశాలలో జరగనున్నాయి

నిన్న యిక్కడ జరిగిన భారత్- అమెరికా ఉన్నతస్థాయి సమావేశం తాత్కాలికంగా ఈ నిర్ణయం చేసింది

ఆర్థిక, వాణిజ్య, శాస్త్ర సాంకేతిక సహకారంపై ఉప సంఘాలు వాషింగ్టన్‌లో మార్చి - ఏప్రిల్‌లో జరుగుతాయి. విద్య, సాంస్కృతిక ఉపసంఘాలు ఏప్రిల్ లో సిమ్లాలో సమావేశమవుతాయి

అమెరికా విదేశాంగ శాఖలో నిన్న జరిగిన చర్చలకు భారత రాయబారి శ్రీ కేవల్ సింగ్ హాజరయ్యారు. ఆయన సూచన పైనే చర్చ జరిగింది.

ఉభయ పక్షాలచే ఇప్పటికే అంగీకరించబడిన పథకాలు అమలు చేసేందుకు వీలుగా సంయుక్త కమిషన్ పని విధానానికి ఊపు నివ్వడం ఈ చర్చల లక్ష్యం.

ఈ చర్చలలో అమెరికా పక్షాన ఉప విదేశాంగమంత్రి ఉప సంఘాల అమెరికన్ అధ్యక్షుడయిన ఆల్‌ఫ్రెడ్ ఆథెర్టన్ పాల్గొన్నారు.

ఫరక్కా సమస్యపై 27 న చర్చలు

అధికార ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 18

గంగానది జలాల పంపిణీ వివాదంపై భారత, బంగ్లాదేశ్ మధ్య చర్చలు ఢాకాలో ఈ నెల 27 న తిరిగి ప్రారంభమవుతాయని నేడిక్కడ అధికారయుతంగా ప్రకటించారు.

డిసెంబరు 6 నుండి 8 వ తేదీవరకు ఢాకాలో జరిగిన చర్చలలో పాల్గొన్న భారత ప్రతినిధివర్గమే ఈ దఫా చర్చల్లో కూడా పాల్గొంటుంది.

భారత ప్రతినిధివర్గానికి కేంద్ర వ్యవసాయ నీటిపారుదల శాఖమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నాయకత్వం వహిస్తారు.

సియోల్, డిసెంబరు 18

భారత దక్షిణ కొరియాల వాణిజ్య చర్చలు నేడు ముగిశాయి. ఒకే వస్తువుపై రెండుసార్లు పన్నులు విధించే పద్ధతికిస్వస్తి చెప్పటానికి త్వరలో ఒప్పందం కుదుర్చుకునేందుకు రెండు దేశాలు అంగీకరించాయని దక్షిణ కొరియా విదేశాంగశాఖ ప్రతినిధి తెలియచేశారు.

జాతీయ సమైక్యతా సాధనలో విద్యా సంస్థలకు కీలకపాత్ర

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఉద్ఘాటన

అమృతసర్ డిసెంబరు 18

జాతీయ సమైక్యత, సమగ్రత సాధనలో విద్యాసంస్థలకు కీలకపాత్ర వుందని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడిక్కడ అన్నారు.

63 వ అఖిలభారత సిక్కు విద్యా మహాసభకు ఆయన ప్రారంభోత్సవం జరిపారు. దేశ సమగ్రతకు సిక్కు మతం, గురువులు ఎంతో దోహదం చేశారని, జాతీయ సమైక్యతను గురునానక్ ప్రబోధించారనీ చెప్పారు.

విశ్వజనీన ప్రేమ, సహనం సామాజిక న్యాయం మొదలైన సూత్రాలను ఆయన బోధించారు ఇవి సిక్కులకేకాక సకల మానవాళికే శిరోధార్యమన్నారు.

యువతరానికి శాస్త్ర సాంకేతిక విద్య, వ్యక్తిత్వ నిర్మాణానికి ఆధ్యాత్మిక విద్యను గరపాలన్నారు. అన్ని తరగతుల ప్రజలకు విద్యను, జ్ఞానాన్ని అందిస్తున్న సిక్కు విద్యా సంస్థలను ప్రశంసించారు. గురునానక్ సకల ప్రపంచానికీ, సకల మానవాళికీ సందేశం అందించారన్నారు.

అంతకు ముందు ఆయన రాజసాన్సి విమానాశ్రయానికి వచ్చినపుడు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్ మంత్రివర్గ సహచరులు, కేంద్రమంత్రి శ్రీ జి. యస్. ధిల్లాన్, తదితరులు స్వాగతం పలికారు.

శ్రీ జైల్‌సింగ్ అధ్యక్షోపన్యాసమిచ్చారు. ఉత్తర భారత సంస్కృతి ప్రవాహంలో మిళితమై పంజాబ్ సంస్కృతి, నాగరికత పయనించాయన్నారు. యువతరానికి మాతృభూమిపై ప్రేమ కల్పించే దృష్టితో సిక్కు చరిత్రను అధ్యయనం చేయాలన్నారు.

కులతత్వం, మతతత్వం, వరకట్నం మత్తుమందులు వాడటంవంటి దుర్గుణాలపై మహాసభ నిరంతర పోరాటం సాగించాలన్నారు.

న్యూఢిల్లీలో ఫ్రాన్స్ చలనచిత్రోత్సవాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 18

ఏడు రోజులపాటు జరిగే ఫ్రాన్స్ చలన చిత్రోత్సవాలను కేంద్ర సమాచార ప్రసార మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు భారత్ - ఫ్రాన్సుల మధ్య సంబంధాలను మరింత పటిష్టవంతం చేయడానికి యివి తోడ్పడగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు

రెండు దేశాల మధ్య సాంస్కృతికసహకారంలోనేగాక ఈ చలన చిత్రోత్సవాలు సాంస్కృతిక సంబంధాలను మరింత పటిష్టవంతం చేయడంలో ఒక మైలురాయి అని ఆయన చెప్పారు.

వారం రోజులు అనేక ఫ్రెంచి చలన చిత్రాలను ప్రదర్శిస్తారు. అనంతరం ఈ చలన చిత్రోత్సవాన్ని కలకత్తా, బెంగుళూరు బొంబాయి. [illegible] చేస్తారు.

భారత్‌లో ఫ్రాన్సు రాయబారి జాన్ క్లాడ్ విన్‌క్లర్ ప్రసంగిస్తూ భారత - ఫ్రెంచ్ సాంస్కృతిక సహకార ఒప్పందంలో భాగంగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు

ప్రారంభోత్సవసభ అనంతరం గంట నలభై నిమిషాల "దిహిస్టరీ ఆఫ్ ఎడిక్" అన్న చిత్రాన్ని ప్రదర్శించారు

ఈ చలన చిత్రోత్సవంలో ప్రదర్శించనున్న యితర చిత్రాలు: "జడ్ 1989" సస్పెంట్, ఫ్రాన్స్ [illegible] క్యాట్ టు ఆర్టిస్ట్, దిజిడ్ అండ్ ఆప్యెనస్.

దారిద్య్ర నిర్మూలనకు యువకుల కృషి

శ్రీ సంజయ్‌గాంధి విజ్ఞప్తి

పాట్నా, డిసెంబరు 18

నిరక్షరాస్యత, దారిద్య్ర నిర్మూలనకు యువకులు ముమ్మర కార్యక్రమం చేపట్టాలని, కుటుంబ నియంత్రణ కార్యక్రమ ప్రాముఖ్యతను ప్రచారం చేయాలని శ్రీ సంజయ్‌గాంధీ నేడిక్కడ కోరారు.

5 అంశాల కార్యక్రమం అమలుకు మహిళలు తమ పూర్తి మద్దతు నివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు బీహార్‌లో రెండు రోజులపాటు పర్యటించేందుకు ఆయనభార్య మేనకా గాంధీతో నేడిక్కడకు వచ్చిన సంజయ్‌కు ఘనస్వాగతం లభించింది

చెట్లు నాటడం, కుటుంబ నియంత్రణకు ప్రజలను సంసిద్ధులను చేయుటానికి యువకులు నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు.

అనంతరం సింగ్‌భంజిల్లా భాయిదాసామ్ బయలుదేరి వెళ్లారు ఆయన వెంట బీహార్ ముఖ్యమంత్రి డాక్టర్ జగన్నాథ మిశ్రా, పి. సి. సి. అధ్యక్షులు శ్రీ సీతారామ్ కేసరి ప్రభృతులున్నారు.

జంషెడ్‌పూర్‌లో ఐ. ఎన్ టి యు సి ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు

పాట్నా విమానాశ్రయంలో సంజయ్ గాంధికి స్వాగతం చెప్పిన వారిలో శ్రీయుతులు జగన్నాధ మిశ్రా, సీతారామ్ కేసరి, క్యాబినెట్ మంత్రులు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు వున్నారు. విమానాశ్రయంలో కాంగ్రెస్ సేవా దళ్ సమర్పించిన గౌరవ వందనాన్నిస్వీకరించారు.

20 అంశాలు, 5 అంశాల కార్యక్రమాలను సత్వరం అమలు చేసేందుకు కనీసం జిల్లా స్థాయిలలో నైనా ప్రజల భాగస్వామ్యంతో శిబిరాలు నిర్వహించాలని ఆయన కోరారు

దేశ [illegible] ప్రచారంలో [illegible] రావాల

సింద్రిగా బాయిదాసామ్‌లో ఒకసభలో ప్రసంగిస్తూ శ్రీ సంజయ్‌గాంధి ఆదివాసిలకు విజ్ఞప్తిచేశారు. [illegible] నిర్మూలించేందుకు తీవ్ర పోరాటం జరపాలని ఆయన కోరారు.

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ్ మిశ్రా, పరిశ్రమలమంత్రి శ్రీ ఎల్ పి.సింగ్ యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ తారిక్ అన్వర్‌లు ప్రసంగించారు.

పారిశ్రామికాభివృద్ధి కేంద్రాలకు ప్రారంభోత్సవం

గిరిజనులో గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం నెలకొల్పదలచిన 950 పారిశ్రామికాభివృద్ధి కేంద్రాలకు సంజయ్‌గాంధి నేడు గామరియా వద్ద ప్రారంభోత్సవం చేశారు.

ఈ పథకానికి ప్రారంభోత్సవ సూచకంగా 5 వేల మందికి ఆయన రుణాలను పంపిణీ చేశారు.

గిరిజన ప్రజలలో వరకట్నం సమస్య లేనందుకు సంజయ్ సంతోషం ప్రకటించారు.

టీచర్ల వేతనాలు నిలుపుదల

పాట్నా, డిసెంబర్ 19

కుటుంబనియంత్రణ లక్ష్యాన్ని పూర్తి చేయటంలో విఫలమైనందున బీహారులోని చప్రా ప్రాథమిక పాఠశాలల టీచర్లకు గత రెండు నెలల వేతనాలు నిలిపివేయడమైనదని బీహార్ శాసన మండలిలో విద్యా శాఖా మంత్రి శ్రీ ఎస్. రామేశ్వరి ప్రసాద్ తెలియచేశారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ టీచర్ల వేతనాలు చెల్లించాల్సిందిగా ఆయా అధికారులకు ప్రభుత్వం ఇటీవలనే ఆదేశాలు పంపిందని, ఈ కారణం చేత వేతనాల చెల్లింపును నిలిపివేయవద్దని కోరడం జరిగిందని తెలియచేశారు.

రోడ్లు, భవనాల సిబ్బందికి పింఛన్ పథకం వర్తింపుకై విజ్ఞప్తి

కాకినాడ డిసెంబరు 19

రోడ్లు, భవనాల సిబ్బందికికూడా పింఛన్ పథకం వర్తింపచేయాలని వర్క్‌చార్జ్‌డ్ అనే పద్ధతిని రద్దుచేయాలని, 5 ఏళ్ళ సర్వీసు వున్నవారందరినీ పర్మనెంట్ చేయాలని కాకినాడ డివిజన్ రోడ్లు, భవనాల ఎంప్లాయీస్ యూనియన్ 6 వ మహాసభ తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

ఈనెల 12 వ తేదీన టౌన్‌హాలులో మహాసభ జరిగింది.

తుపాను బాధితులకు ఒక రోజు వేతనం ఇవ్వాలని మహాసభలో సిబ్బంది నిర్ణయించారు.

తొలుత శ్రీ ఎం. వల్లంరాజు యూనియన్ పతాకను ఎగుర వేశారు. కార్మిక నాయకులు శ్రీ జోన్నభట్ల సత్యనారాయణ మహాసభను ప్రారంభించారు. శాసనసభ్యులు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు, శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాదరావు ప్రసంగించారు.

మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ పాలచర్ల వనస రామన్న ప్రసంగిస్తూ కోర్కెల సాధనకు ఐక్యంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం పాలచర్ల వనస రామన్నను అధ్యక్షులుగా, రామచంద్రరావు, సూర్యనారాయణ, కె. వి. రెడ్డిని ఉపాధ్యక్షులుగా చింతవల్లి కృష్ణమూర్తిని ప్రధాన కార్యదర్శిగా. శ్రీ వల్లి నారాయణ, అనుసూరి అప్పారావులు సహాయ కార్యదర్శులుగా మరో 15 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. (వి. వి.)

ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ కార్యాలయ ప్రారంభం

నిజామాబాద్‌లో

హైదరాబాద్, డిసెంబరు 19

ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ నిజామాబాద్ జిల్లా కార్యాలయ నూతన భవనాన్ని, వర్క్‌షాపును ఆగ్రో ఇండస్ట్రీస్‌గృహనిర్మాణశాఖమంత్రి శ్రీ వి. ధర్మారెడ్డి ఈనెల 14 వ తేదీన ప్రారంభించారు.

ఈ భవనాన్ని నిజామాబాద్‌సారంగపూర్ పారిశ్రామిక వాటికలో నిర్మించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శాసనసభ్యులు డా॥ చక్రధరరావు అధ్యక్షతవహించారు. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఎల్.ఎ. శ్రీ ఎం. నారాయణరెడ్డి స్వాగతం పలికారు.

కార్పొరేషన్ పరిశ్రమలను నెలకొల్పే కార్యక్రమాలను శ్రీ నారాయణరెడ్డి వివరించారు.

శ్రీ చక్రధరరావు, శ్రీ రాంగోపాల్ రెడ్డి (ఎం.పి.) ప్రసంగించారు. మంత్రి కార్పొరేషన్ కార్యకలాపాలను అభినందించారు.

శ్రీ ఆర్. ఎస్. మూర్తి వందన సమర్పణ చేశారు.

కృష్ణసాగర్ గిరిజన శిక్షణా శిబిరానికి కేంద్ర బృందంరాక

బూర్గంపహాడ్, డిసెంబరు19

షెడ్యూల్డు కులాల తెగల సంక్షేమ అధ్యయన కేంద్ర బృందం ఈ నెల 14 వ తేదీన ఖమ్మంజిల్లా బూర్గంపహాడ్ తాలూకా కృష్ణసాగర్ గిరిజన, యువజన రెండవ శిక్షణా శిబిరాన్ని సందర్శించారు.

ఈకమటీ అధ్యక్షులు శ్రీ నిహారీలాస్‌కర్ ఈ శిబిరంలో శిక్షణపొందిన 31 మందికి యోగ్యతపత్రాలిచ్చారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. శ్రీనివాసరావు ఈ బృందానికి స్వాగతం పలుకుతూ ఈ శిక్షణా శిబిరానికి గ్రామీణ ప్రాంత సంక్షేమ సంస్థవారు 10 వేల రూపాయల సహాయం చేసినట్లు తెలిపారు. రెండు నెలల శిక్షణ కాలంలో విద్యార్థికి స్టైపెండుగా రు. 150, కుటుంబ ఖర్చులకు రు. 50 ఖర్చు చేశామన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను సరిగా వినియోగించుకోవాలని శ్రీనిహారీలాస్‌కర్ తెలిపారు.

అంతకుముందు యీ బృందం యానంబైలులోవున్న కిన్నెరసాని గురుకుల పాఠశాలను సందర్శించారు.

పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరామమూర్తి స్వాగతం పలికారు.

బూర్గంపహాడ్ తాలూకాలోని అల్లిగూడెంలో ఏర్పాటు చేసిన కుటుంబ నియంత్రణ శిబిరంలో 143 వేసక్టమీ ఆపరేషన్లు జరిగాయి. (వి. వి.)

ఇల్లెందులో ఉపాధ్యాయ సంఘ సమావేశం

ఇల్లెందు డిసెంబరు 19

ఖమ్మంజిల్లా ఇల్లెందులో తాలూకాస్థాయి పంచాయితీరాజ్ ఉపాధ్యాయ సంఘ సమావేశము ఈ నెల 16 న జరిగింది. కామేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పార్థసారథి సమావేశమునకు అధ్యక్షత వహించారు. సుదిమెళ్ళ ఇల్లెందు సమితుల కార్యదర్శులు శ్రీయుతులు కె. రామానుజాచారి, వి సుబ్బయ్య నివేదికలు సమర్పించారు. జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ యల్. యస్. రెడ్డి కార్యదర్శి శ్రీ జి. శంకరయ్య, జిల్లా సంఘ వ్యవస్థాపకులు శ్రీ యస్. హనుమంతరావు మొదలగువారు ఉపాధ్యాయుల బాధ్యతలు, విధులు, తదితర విషయాలపై ప్రసంగిస్తూ ప్రభుత్వం పని గంటలను పెంచుతూ ఇచ్చిన ఉత్తర్వులు ఉపసంహరించుకొనవలెనని కోరుతూ తీర్మానించారు. ముందుగా శ్రీ కె. బదురుద్దీన్ ఆహ్వానితులకు స్వాగతం పలుకగా శ్రీ జి. సాల్మన్ వందనసమర్పణ చేశారు.

తంతి-తపాలాశాఖ ఖమ్మం డివిజన్ సాధించిన ప్రగతి

ఖమ్మం, డిసెంబరు 19

తంతి-తపాలావారోత్సవాల సందర్భంగా యిక్కడ పోస్టాఫీస్ సూపరింటెండెంట్ శ్రీ బి. కృష్ణమూర్తి మాట్లాడుతూ 97: లో ప్రారంభించబడిన ఖమ్మం పోస్టల్ డివిజన్ శీఘ్రగతిన ప్రగతిని సాధించిందన్నారు.

ఇప్పుడు దానికి ఒక హెడ్డాఫీసు, 56 సబ్ పోస్టాఫీసులు, 374 బ్రాంచి పోస్టాఫీసులు, 4 సైకిల్ మొబైల్ పోస్టాఫీసులు వున్నాయని తెలిపారు. కొత్తగూడెంలో త్వరలో మరో హెడ్డాఫీసును తెరవనున్నట్లు తెలియజేశారు.

ఈనాలుగేళ్ళ కాలంలో జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో 14 బ్రాంచి పోస్టాఫీసులు తెరవబడ్డాయి. ఖమ్మం పట్టణానికిప్పుడు 4 బట్వాడా పోస్టాఫీసులు, క్విక్ మెయిల్ సర్వీసు క్లియరెన్సు సెక్షను వున్నాయి.

జిల్లాలోని పోస్టాఫీసులలో 49 పి. సి. ఓ. లున్నాయి. మరో 13 ప్రారంభం కానున్నాయి. ఖమ్మం, కొత్తగూడెం, పోస్టాఫీసుల్లో రెండు టెలిప్రింటర్లు వున్నాయి. భద్రాచలంలో టెలిగ్రాఫ్ శాఖ ఒక భవనాన్ని నిర్మించింది. మరొక భవనం ఖమ్మం హెడ్ పోస్టాఫీసుకై పూర్తి కానున్నది.

అన్నిపోస్టాఫీసులలో సేవింగ్సుబ్యాంకుల నిర్వహణ ద్వారా గ్రామీణ పొదుపుల సేకరించబడ్డాయని వివరించారు.

సాల్మన్‌రాజు మృతి

తెనాలి, డిసెంబరు 19

ఆంధ్ర లూథరన్ ఎడ్యుకేషన్ కమిటీ సభ్యులు, అడ్వొకేట్ శ్రీ బి జె. సాల్మన్ రాజు హైదరాబాద్‌లో యీనెల 14 న మృతి చెందారు.

ఆయన వయస్సు 55 సంవత్సరాలు. ఆయనకు తల్లి, భార్య, ఒక కుమార్తె వున్నారు, ఆయన సతీమణి శ్రీమతి ఏంజెలా సాల్మన్‌రాజు యిక్కడ వి.ఎస్.ఆర్.కళాశాల ప్రిన్సిపాల్.

ఈనెల 15 న వి.ఎస్.ఆర్. కళాశాలలో నాగార్జున యూనివర్శిటీ సెనేట్ సభ్యులు డా॥ కొండాలివీరయ్య అధ్యక్షతన సంతాపసభ జరిగింది. వైస్-ప్రిన్సిపాల్ శ్రీఎం వి ఎస్. ప్రసాదరావు మాట్లాడారు. శ్రీ రాజు మృతికి సంతాపసూచకంగా మధ్యాహ్నం కళాశాల మూసివేయబడింది.

15 వ తేదీన పట్టణంలోని అన్ని కోర్టులలో శ్రీ రాజు స్మృత్యర్థం ఒక గంట పని వాయిదా వేశారు. శ్రీ ఎం వెంకట్రామయ్య అధ్యక్షతన బార్ అసోసియేషన్ సంతాపసభ జరిపింది. తాలూకా హరిజన, హరిజన క్రిస్టియన్ కాంగ్రెస్ ఆధ్వర్యాన మరో సంతాపసభ జరిగింది.

అవిశ్వాస తీర్మానం ఓటమి

షిల్లాంగ్, డిసెంబరు 19

మేఘాలయ ప్రభుత్వంపై ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని శాసనసభ నిన్న త్రోసిపుచ్చింది.



తుపానుబాధితుల సహాయనిధికి రు. [illegible] లక్ష చెక్కును ముఖ్యమంత్రికి అందచేస్తున్న కోరమండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ జి. హెచ్. నికోల్స్. డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆర్. వి. కె. యం. సూర్యారావునుకూడా చిత్రంలో చూడవచ్చు.

మూడేళ్ల ఇంటర్‌కోర్సు

రాజమండ్రి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో

రాజమండ్రి డిసెంబరు 19

విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ వి. రామచంద్రన్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడు సంవత్సరముల ఇంటర్‌మీడియెట్ కోర్సుకి ప్రారంభం జరుపుతూ ఇంటర్ మీడియట్ కోర్సును ప్రయోజనాత్మకంగా రూపొందించుటకు ప్రయోగాత్మకంగా మూడు సంవత్సరాల జాబ్ ఓరియెంటెడ్ కోర్సులను అక్కడ ప్రవేశ పెట్టడం ముదావహంఅన్నారు. కాలేజీప్రిన్సిపాల్ శ్రీ ఎన్. వి. సుబ్బారావు స్వాగతంచెప్పు ఈ ఏడాది కోర్సులో 18 మంది చేరారని బుక్ కీపింగ్, సెక్రటేరియట్‌కోర్సు, టైపు షార్టు హ్యాండ్ మొదలైనవి నేర్పబడతాయన్నారు.

విద్యార్థి నాయకులు శ్రీ రాంబాబు, బి. టి. సుందరి నివేదికలు సమర్పించారు.

శాసనమండలి సభ్యులు శ్రీ తమ్మిరు బుల్లయ్య బాలికల వెయిటింగ్ రూమ్‌కి ప్రారంభోత్సవం జరిపారు.

టి. ఆర్. కె. పరమహంస వందన సమర్పణ చేశారు.

శ్రీ రామచంద్రన్ అభినందన

రాజమండ్రిలో ప్రభుత్వ కాలేజి పి. జి. కేంద్రాన్ని తన బృందంతో సందర్శించిన యు. జి.సి. సభ్యులు శ్రీ వి. రామచంద్రన్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులను వారు చేసిన కృషికి అభినందించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధించిన కాలేజీల్లో ఈ కాలేజీకి మాత్రమే పోస్టుగ్రాడ్యుయేషన్ స్థాయిలో సైన్సు సదుపాయం వుందని, 51 ప్రభుత్వ కళాశాల లుండగా ఇందులో మాత్రమే పి. జి. కోర్సు వుందని పత్రికల వారికి తెలిపారు. ఉన్నత ప్రమాణంగా ఈ కేంద్రాన్ని యింకా పటిష్ఠం చేయాలన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. వి. ఎస్. శర్మ వారికి స్వాగతంపలికారు. బృందంలో శ్రీయుతులు ఎం. గంగాధరరావు, ఎల్. రామచంద్రరావు, వి. హనుమంతరావులు వున్నారు.

శరత్ జయంతి సభ

ప్రసిద్ధ నవలా రచయిత శరత్ జయంతి సభ ఆంధ్రకేసరి యువజన సమితి ఆధ్వర్యాన సమితి కార్యాలయంలో శ్రీ ఇందుకూరి సత్యనారాయణరాజు అధ్యక్షతన జరిగింది.

ముఖ్య అతిథి శ్రీ పోతుకూచి సూర్యనారాయణ శరత్ రచనా వైశిష్ట్యాన్ని, వివరించారు.

శ్రీ బొల్లాప్రగడ అక్కిరాజు, శ్రీ కాజ గోపాలకృష్ణమూర్తి, శ్రీ ఎన్. వి. రమణమూర్తి శరత్ రచనలలోని గొప్పదనాన్ని వివరిస్తూ మాట్లాడారు.

శ్రీ పున్నంరాజు నాగేశ్వరరావు స్వాగతం చెప్పగా శ్రీ మోరపల సన్యాసిరావు వందన సమర్పణ చేశారు.

తగినన్ని ఆహార ధాన్యాల నిల్వలు

శ్రీ షిండే వివరణ

భోపాల్, డిసెంబర్ 19

రాష్ట్ర ప్రభుత్వాలనుండి వచ్చే న్యాయమైన డిమాండ్‌లను అధిగమించ గలిగినంత స్థాయిలో కేంద్రంవద్ద ఆహార ధాన్యాలనిల్వలు వున్నాయని కేంద్ర వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే చెప్పారు

కొన్ని రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలలో కరువు పరిస్థితి ఏర్పడింది, పంజాబ్, హర్యానా, పశ్చిమ యు. పి., రాజస్థాన్‌లలో పంటల పరిస్థితి చాలా మెరుగ్గా వుందని ఆయన చెప్పారు.

కొన్ని ప్రాంతాలలో ఏర్పడిన కరువు పరిస్థితిని, మరికొన్ని ప్రాంతాలలో పంటలు బాగా వున్నందున అధిగమించవచ్చునన్నారు.

కేరళ మున్సిపల్ కార్మికుల ఉపాధిని క్రమబద్ధంచేసే చట్టం

కేరళ ప్రభుత్వంచే

తిరువనంతపురం. డిసెంబరు 18

కేరళలోని వేలాదిమంది మున్సిపల్ కార్మికుల ఉపాధిని క్రమబద్ధం చేసేందుకు చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టింది

వారి వేతనాల నిర్ణయం, సంక్షేమ పథకాలు, ఉపాధికి సంబంధించిన వివాదాల పరిష్కారానికి సంబంధించిన నిబంధనలను ఈ చట్టంలో పొందుపరిచటం జరుగుతుంది.

వ్యవసాయ కార్మికుల చట్టంమాదిరిగానే, రాష్ట్రంలోని తల బరువులుమోసే కార్మికులకు ప్రయోజనం కలిగించేందుకు ఈ బిల్లు ప్రవేశించబడినట్లు నేడు అసాధారణ గెజెట్‌లో చేయబడిన ప్రకటన తెలిపింది.

పెద్దలకు 8 గంటలుగానూ, పిల్లలకు 6 గంటలుగానూ పనికాలం నిర్ణయించబడుతుంది.

బిల్లులోని నిబంధనలు అమలు జరిగేలా చూసేందుకు ఇన్‌స్పెక్టర్లు, మధ్యవర్తిత్వ అధికారులు, అప్పిలేట్ అధికారులను నియమించటం జరుగుతుంది.

బిల్లులోని నిబంధనలను పాటించనివారికి 1000 రూపాయల జరిమానా లేక 6 మాసాల జైలుశిక్ష విధించబడుతుంది

శ్రీ వేమరాజు భానుమూర్తికి పద్మ విభూషణ్ బిరుదు

పంజాబ్ సాహిత్య సమీక్ష బోర్డు సిఫారసు

జలంధర్, డిసెంబరు 18

సిక్కుల మత గ్రంథం "ఆదిగ్రంథ్"ను మొదటిసారిగా తెలుగులోకి అనువదించిన శ్రీ వేమరాజు భానుమూర్తిని "పద్మవిభూషణ్" బిరుదుతో సత్కరించాలని పంజాబ్ సాహిత్య సమీక్ష బోర్డు సిఫారసు చేసింది.

గురునానక్ దేవ్ యూనివర్శిటీ వారు శ్రీ భానుమూర్తికి "డాక్టరేట్" బిరుదు యివ్వవలసిందిగా కూడా సాహిత్య సమీక్ష బోర్డు కోరింది.

శ్రీ వేమరాజు భానుమూర్తి ప్రస్తుతం ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ సమాచార శాఖలో పని చేస్తున్నారు. లోగడ సైన్సు కథ మున్నగు విజ్ఞానశాస్త్ర గ్రంథాలను రచించారు. పత్రికా రచయితగా కూడా చాలా కాలం పని చేశారు.

ధరలను స్థిరంగా వుంచేందుకు నిఘా

రాష్ట్రాలకు శ్రీ మీర్ ఖాసిం విజ్ఞప్తి

జమ్మూ, డిసెంబరు 18

ధరలను సుస్థిరంగా వుంచేందుకుగానూ ధరల ఎగుడు దిగుడులపై తీవ్ర నిఘా వుంచవలసిందిగా కేంద్ర పౌర సరఫరాలు, సహకార శాఖల మంత్రి శ్రీ సయ్యద్ మీర్ ఖాసిం నేడు రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

జమ్మూ వాణిజ్య మండలి సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానమిస్తూ శ్రీ మీర్ ఖాసిం, అక్రమ నిల్వదారులు, అధిక లాభార్జన పరులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ధరల పెరుగుదలను గణనీయంగా అరికట్టిన మొదటిదేశం ప్రపంచంలోభారతేనని ఆయనన్నారు.

ఇండ్లస్థలాలకై పెడన చేనేత కార్మికుల విజ్ఞప్తి

మచిలీపట్నం, డిసెంబరు 19

కృష్ణాజిల్లా మచిలీపట్నం తాలూకా పెడన గ్రామంలో ఆర్. ఎస్. నెం. 267 లో 14.55 ఎకరాల భూమివుంది, ఈ భూమిలో ఇండ్లు నిర్మించుకొనేందుకు చేనేత పెద్దు వర్కర్సు యూనియన్ తరపున 176 మంది దరఖాస్తులు పెట్టుకున్నారు.

ఈ విషయమై కృష్ణాజిల్లా కలెక్టర్, సాంఘిక సంక్షేమ అధికారి, ఆర్. డి. ఓ. లకు, మచిలీపట్నం ఆర్. డి. ఓ కు తెలియచేశారు.

పెడనలో జరిగిన వేసక్టమీ ఆపరేషన్ కార్యక్రమం వివరించేందుకు ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ భూమిని చేనేత కార్మికులకు యిప్పిస్తామని అధికార్లు హామీ యిచ్చారు మచిలీపట్నం ఆర్. డి. ఓ. కూడా తప్పక యిప్పిస్తామని చెప్పారు.

అక్టోబరులో స్పెషల్ తహశీల్దారువచ్చి భూమి పరిశీలించారు. ఇంతవరకూ ఆ భూమిని ఇండ్లు నిర్మించుకొనుటకు ఇవ్వడం జరగలేదు.

ఈభూమిని దక్కించుకోవాలని కొంత మంది భూస్వాములు నగరం వరకూ వెళ్ళి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

కనుక ప్రభుత్వం, అధికారులు పరిశీలించి, చేనేతకార్మికులకు న్యాయం కలిగేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

తుపాను బాధితుల సహాయానికై విజ్ఞప్తి

ఇటీవల వరుసగా మూడు దఫాలు సంభవించిన తుపాన్ కారణంగా పెడన గ్రామములో చేనేత కార్మికులు, ఇతర ప్రాంతాల నుండి మగ్గాల ఫ్యాక్టరీలలో వృత్తిచేసుకొని జీవించేవారు తీవ్ర నష్టానికి గురయ్యారు. ఇండ్లన్నీ కూలిపోయి విలువచేసేవి లేకుండా పోయింది.

ఈ విషయమై మచిలీపట్నం తాలూకా తహశీల్‌దారుకు, ఆర్. డి. ఓ.కు మెమొరాండం యిచ్చారు. ఇంతవరకు సహాయం అందలేదు. ఈ సందర్భంలోనే రు. 2.25 నుండి 2.30 పైసలు కిలో బియ్యం అమ్ముతున్నారు. ఈ పరిస్థితులలో కార్మికులు ఎక్కువగా బాధలకు గురవుతున్నారు. కనుక వెంటనే సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వర్ధమానదేశాలకు ఐ.రా.స సిబ్బంది పెన్షన్ నిధులు

క్యూబా తీర్మానానికి ఆర్థిక కమిటీ ఆమోదం

ఐ. రా. స, డిసెంబర్ 19

ప్రస్తుతం బహుళజాతి కార్పొరేషన్‌లలో పెట్టుబడులుగా ఐక్యరాజ్య సమితి సిబ్బంది పెన్షన్ నిధిని వర్ధమాన దేశాలకు సహాయంగా అందచేయాలని ఐ. రా. స కమిటీ సూచించింది.

ఈ నిధులను బహుళజాతి కార్పొరేషన్ పెట్టుబడులుగా ఉపయోగించుకోవటం ఐక్యరాజ్య సమితి లక్ష్యాలకు విరుద్ధమని క్యూబా ప్రతినిధి నిన్న ఐ రా.స. బడ్జెట్ కమిటీలో పేర్కొన్నారు. ఈనిధులను వర్ధమానదేశాలకు అందచేయాలనే క్యూబా తీర్మానాన్ని కమిటీ ఆమోదించింది.

ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యాన వివిధ సంస్థల ఉద్యోగులు యీపెన్షన్ నిధులను వర్ధమాన దేశాలకు తరలించేందుకు క్యూబా, ఇతర వర్ధమాన దేశాలు చాలకాలంగా ప్రయత్నిస్తున్నాయి.

బహుళజాతి కార్పొరేషన్‌లలో పెట్టుబడిగా వున్న నిధిని లాభకరమైన షరతులపై వర్ధమాన దేశాలకు మళ్ళించవలసిందిగా ప్రధాన కార్యదర్శి కర్ట్‌వాల్డ్‌హీమ్‌ను తీర్మానం కోరుతుంది.

ఈ తీర్మానం జనరల్ అసెంబ్లీ ముందుకు వెళ్ళవలసివుంటుంది. ఈ నిధిలో 100 కోట్ల డాలర్లకు పైగా వున్నాయి. ఇంత పెద్ద మొత్తంలో డబ్బును పెట్టుబడులుగా ఉపయోగించుకుంటున్న బహుళజాతి కార్పొరేషన్ల తరఫున పశ్చిమ దేశాలు యీ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తాయని భావిస్తున్నారు.

జనరల్ అసెంబ్లీ సమావేశం పొడిగింపు

మంగళవారంతో ముగియ వలసి వున్న జనరల్ అసెంబ్లీ సమావేశాన్ని కనీసం ఒక రోజు అయినా పొడిగించటం జరుగుతుందని నిన్న ప్రకటించారు

ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన అనేక డిమాండ్లను ఆమోదించవలసివున్నందున సమావేశ కాలాన్ని పొడిగిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌లో అదనంగా ఫస్టుక్లాస్ బెర్తులు

హైదరాబాదు, డిసెంబరు 19

ఢిల్లీ-హైదరాబాదుల మధ్య నడిచే ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా మరో ఫస్టుక్లాస్ బోగిని ఏర్పాటు చేస్తారు.

ట్రాఫిక్‌ను అధ్యయనం చేసిన తర్వాత 22 బెర్తులలో యీ బోగిని ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది. దీనితో ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌లో ఫస్టు క్లాసు బెర్తుల సంఖ్య 100 కి పెరుగుతుంది.

ప్రస్తుతం యీ రైలులో 450 సెకండ్ క్లాస్ స్లీపర్ బెర్తులు, 10 ఎయిర్ కండిషన్ ఫస్టుక్లాసు బెర్తులు, 34 ఎయిర్ కండిషన్ చెయిర్‌కార్ సీట్లు, 80 సెకండ్‌క్లాస్ సీట్లు వున్నాయి.

చేతి వస్తువులకు బహుమతులు

హైదరాబాదు, డిసెంబరు 19

అఖిలభారత చేతి వస్తువుల వారోత్సవాల సందర్భంగా ఉత్తమ కళాకారులకు లేపాక్షి చేతి వస్తువుల ఎంపోరియంలో బహుమతులు అందజేశారు. ఈ ఉత్సవాలు డిసెంబరు 8-14 తేదీలలో జరిగాయి.

పరిశ్రమల శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీ కె. సి. ఆర్థర్ కళాకారులకు బహుమతులిచ్చారు.

ఫిలిగ్రి, హిమ్రు, కలంకారి, బిద్రి,చెక్క బొమ్మలు, నిర్మల్‌బొమ్మలు, కాంస్య వస్తువులకు యీ బహుమతులు లభించాయి.

శ్రీమతి దిల్‌షాద్ మృతిపట్ల సంతాపం

హైదరాబాద్, డిసెంబర్ 19

ఇస్కస్ జాతీయసమితి మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి దిల్‌షాద్‌చారి అకాల మరణంపట్ల ఇస్కస్ రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పద్మావతిశాస్త్రి, శాంతీ, సంఘీభావ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ గూడవల్లి నాగేశ్వరరావులు తీవ్రసంతాపాన్ని వ్యక్తంచేశారు.

శ్రీమతి దిల్‌షాద్‌చారి కీర్తిశేషులైయిన సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది శ్రీ ఎ. యస్. ఆర్. చారి సతీమణి.

శాంతి సంఘీభావ ఉద్యమాల నిర్వహణలో ప్రముఖపాత్ర వహించిన శ్రీమతి దిల్‌షాద్ చారి మరణం శాంతి, సంఘీభావ ఉద్యమాలకు తీరని లోటని శ్రీమతి పద్మావతి శాస్త్రి, శ్రీ గూడవల్లి నాగేశ్వరరావుఅన్నారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

బ్యాంక్ ఉద్యోగుల మహాసభకు ఆహ్వాన సంఘం ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబర్ 19

ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఎ.పి.బి.ఇ.ఎఫ్.) 15 వ మహాసభ నిర్వహణకు ఇటీవల కర్నూల్‌లో జరిగిన విస్తృత సమావేశంలో కర్నూల్‌జిల్లా సహకార కేంద్రబ్యాంక్ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు శ్రీ కె ఇ మాదన్న అధ్యక్షులుగా ఆహ్వాన సంఘం ఏర్పడింది.

ఎ.పి బి ఇ.యఫ్. మహాసభలు రాయలసీమ ప్రాంతంలో జరగడం ఇదే ప్రథమం. మూడు రోజులపాటు జరిగే యీ మహాసభలు ఫిబ్రవరి మాసాంతంలోగాని,మార్చి ప్రారంభంలోగాని జరుగుతాయి.

రాష్ట్రవ్యాపితంగా వేలాది బ్యాంక్ ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తూ 800 మంది ప్రతినిధులు, పరిశీలకులు మహాసభకు హాజరవుతారని భావిస్తున్నారు.

మహాసభలను విజయవంతం చేసేందుకు పెద్దఎత్తున నిధులుసేకరించాలని కర్నూలులో జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

కర్నూల్ జిల్లాలోని ప్రతి బ్యాంక్ ఉద్యోగినుండి లెవీ రూపంలో నిధులు వసూలు చేయాలని సమావేశం నిర్ణయించింది. అలాగే ఉద్యోగుల ఉద్యమ అభిమానులు సానుభూతిపరులనుండి కూడ విరాళాలు సేకరించవలెనని. ఒక సావనీర్‌ను కూడ ప్రచురించాలని సమావేశం నిర్ణయించింది.

ఆహ్వాన సంఘంలో శ్రీయుతులు వెంకటరామిరెడ్డి (ఆలూరు), పహమదాలీ (కర్నూల్), కొండారెడ్డి (బనగానపల్లి), రామచంద్రరావు (కర్నూల్), రామిరెడ్డి (అనంతపురం), వెంకటేశ్వర్లు (గుత్తి) ఉపాధ్యాయులుగా వుంటారు. శ్రీ నరసింహరెడ్డి కార్యదర్శిగాను, శ్రీ పుల్లయ్య కోశాధికారిగా మరో 35 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు.

హరిజన కుటుంబ సభ్యుల హత్య

హంతకుల అరెస్టు

గుల్బర్గా, డిసెంబరు 19

బల్కీ తాలూకా హెగ్గోత్రి గ్రామంలో హరిజన కుటుంబ సభ్యులను హత్యచేసిన ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు.

ఈ హత్యాకాండలో మరో నలుగురికి సంబంధం వున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు వీరు ఈనెల 2 వ తేదీన కత్తులు, కటార్లు తీసుకుని హరిజన కుటుంబంపై దాడిచేసి, తండ్రినీ కుమారుని, కోడలిని దారుణంగా చంపివేశారు.

భారత్-వియత్నాంల సాంస్కృతిక ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెంబరు 18

భారత్, వియత్నాముల నడుమ సాంస్కృతిక ఒప్పందంపై సంతకాలు చేశాయి హనోయ్‌లో ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

ఈ ఒప్పందానికై వియత్నాం సోషలిస్టు రిపబ్లిక్ విదేశాలతో సాంస్కృతిక సంబంధాలకు సంబంధించి కమిషన్ అధిపతి శ్రీ ఒకోన్‌ఫుస్, భారత రాయబారి శ్రీ సి. ఆర్. గరేకేఖాన్‌లు సంతకాలు చేశారు.

సంతకాలు జరిగే ఉత్సవంలో వియత్నాం సాంస్కృతిక శాఖమంత్రిగుయన్‌వాన్‌హియూ ఉపవిదేశాంగమంత్రి ఫాన్‌హియాన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

కాన్పూర్‌లో ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్సు క్లబ్

కాన్పూర్, డిసెంబరు 19

కాన్పూరులో ఈ నెల 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్సు క్లబ్‌ను ఉత్తరప్రదేశ్ గవర్నర్ డా. చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సభకు కాన్పూర్ విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ అధ్యక్షత వహించారు. పలువురు ఆంధ్రులు సభలో పాల్గొన్నారు.

వరికోతలద్వారా పలుచోట్ల నిధి సేకరణ

గన్నవరం, డిసెంబరు 19

గన్నవరం తాలూకా దావాజీగూడెం పార్టీ శాఖ ఆధ్వర్యాన అల్లాపురం దావాజీగూడెం పార్టీ సభ్యులు సానుభూతిపరులు గత వారంలో మూడు దినాలుగా వరికోత కట్టివేతల కార్యక్రమంనిర్వహించి మొత్తం రు. 705 లు. కమ్యూనిస్టుపార్టీ నిధికి సమర్పించారు.

ఈ కార్యక్రమానికి శాఖా కార్యదర్శి శ్రీ గొంది వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి శ్రీకోట్ని రాఘవులు, ఇతర ముఖ్యులు శ్రీ కంభంపాటి వెంకటరామబ్రహ్మం, శ్రీ ముక్కామల ఉమా మహేశ్వరరావు. శ్రీ కొండా వీరాస్వామి ప్రభృతులు నాయకత్వం వహించారు.

డిసెంబరు 7 న అల్లాపురంలో 35 మంది స్త్రీలతో సహా మొత్తం 10 మంది మొదటి దళంలో పాల్గొని 5 ఎకరముల వరికోత కోసి వచ్చిన రు. 500 లు పార్టీ నిధికి సమర్పించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావటానికి శ్రీయుతులు వీర్ల కొన్కడెరావు, ఆవల రామారావు, మరీదు సాంబశివరావు, వాయుదుల్లా ఖాన్, వజ్రె బుల్లయ్య, చిట్యాల లాలు, శ్రీమతి మల్లవల్లి వీరమ్మ ప్రభృతులు తీవ్రమైన పట్టుదలతో కృషిచేశారు.

డిసెంబరు 10 న దావాజీగూడెం హరిజనవాడ నుండి 25 మందితో కూడిన రెండవ దళం 3½ ఎకరముల కట్టివేత కట్టి వచ్చిన రు. 100 లు నిధికి సమర్పించారు యీ కార్యక్రమం విజయవంతం కావటానికి శ్రీయుతులు తరివాడి వీరయ్య, లాం అర్జునరావు, తరివాడి సుబ్బారావు ప్రభృతులు గట్టి కృషి జరిపారు.

డిసెంబరు 11 న దావాజీగూడెం నుంచి 55 మందితో కూడిన మూడవ దళం 10 ఎకరములు కట్టివేత కట్టి వచ్చిన రు. 300 లు నిధికి సమర్పించారు. ఈకార్యక్రమం సఫలంకావటానికి శ్రీయుతులు చిగురుపాటి వెంకటేశ్వరరావు, తెన్నేటి రాఘవులు, డెంకల వీరన్న ప్రభృతులు బాగా సహాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో 70 సంవత్సరాలకు పైబడిన వృద్ధులుకూడా విశేష కార్యదీక్షతో పాల్గొనడం ప్రత్యేక విశేషం.

మార్టేరు సెంటర్‌లో

తణుకు తాలూకా మార్టేరు సెంటరులో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన నెగ్గిపూడిలో గత నెల30 న 5 ఎకరాలవరి చేనును వ్యవసాయ కార్మికులు పార్టీ కార్యకర్తలు పార్టీ నిధి నిమిత్తం కోసారు. దీనికి శ్రీయుతులు పల్లారెడ్డి, అబ్దుల్లా, పాలపర్తి బాదిరెడ్డి, బి రెడ్డి అప్పారావు పద్మ ఆంజనేయులు, పూనాల ఏసయ్య, ఏసురత్నంలు నాయకత్వం వహించారు

వెలగలేరులో

తణుకు తాలూకా వెలగలేరులో 60 మంది వ్యవసాయ కార్మికులు పార్టీ నిధికోసం 4½ ఎకరాలు వరికోతకోసి ఒక్కరోజులో పూర్తిచేశారు. ఈకార్యక్రమానికి తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీయుతులు ఓస్తారి వెంకటస్వామి, జయరాం, లాల్‌సాహెబ్, మేటపాటి తిరెడ్డి, పల్లారెడ్డి, యార్లగడ్డ బుల్లయ్య, నలివెలిలాగన్న, కాశిం అప్పారావు తదితరులు నాయకత్వం వహించారు



అల్లాపురం, దావాజీగూడెం పార్టీ సభ్యులచే వరికోత

సత్యవరంలో

తణుకు తాలూకా సత్యవరంలో 35 మంది ఒక ఎకరం వరికోతకోసి పార్టీ నిధికి యిచ్చారు. ఎర్రజెండాలు చేబూని పూరేగింపుగావెళ్ళ వరికోత కోయబంవల్ల అత్యంత వుత్సాహ వాతావరణంఏర్పడింది ఈ కార్యక్రమానికి శ్రీయుతులు లాల్, కబ్దుల్లా, కర్రా పాటియ్య, బొంకుసుబ్బారావు, అబ్బా బస్తుడు నాయకత్వం వహించారు.

రేపాక గ్రామంలో

పరకాల తాలూకా రేపాక గ్రామంలో శ్రీ వై. రామదాసు (జిల్లా వ్యవసాయ కార్మిక నాయకులు) నాయకత్వాన వ్యవసాయ కార్మికులు రెండెకరాల వరి కోసి, వచ్చిన కూలి రు. 128 వ్యవసాయ కార్మిక సంఘానికి విరాళ మిచ్చారు.

రేగలగడ్డలో

మిర్యాలగూడెం కమ్యూనిస్టు సమితి రేగలగడ్డ గ్రామశాఖ ఆధ్వర్యాన ఈ నెల 2 వ తేదీన 40 మంది వ్యవసాయ కార్మికులు డప్పులతో వూరేగింపుగావెళ్ళి నాలుగు ఎకరాలలో వరికోసి వచ్చిన మొత్తాన్నిపార్టీ శాఖకు విరాళంగా యిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి శ్రీ గొల్లగొప్పు సోములు. శ్రీ దాబయ్య శ్రీ పెదకాశయ్య, శ్రీ అక్కల శ్రీరాములు,శ్రీ మోటూరి పరంధామయ్య, శ్రీ పల్లపు దాసు వెంకులు, గోవర్ధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు. తాలూకా కమ్యూనిస్టుపార్టీ ఇందులో పాల్గొన్న కార్మికులను అభినందించింది.

గుంటూరు తాలూకా నంబూరు గ్రామ వ్యవసాయ కార్మిక సంఘ ఆధ్వర్యాన 12 మంది కార్యకర్తలు ఐదు ఎకరాల్లో వరికోసి తద్వారా వచ్చిన 175 రూపాయలు సంఘ నిధికి యిచ్చారు.

ఈ కార్యక్రమాలలో జిల్లా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ చౌన్నల శివారెడ్డి, శ్రీ పుట్టిపత్తి దేవదానం, శ్రీ రఫియుద్దీన్, శ్రీ బూసం వీరారెడ్డి గ్రామశాఖ కార్యదర్శి పాల్గొన్నారు.

ఈడూరు గ్రామంలో

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు తాలూకా ఈడూరు గ్రామంలో ఈ నెల 13వ తేదీన 70 మంది వ్యవసాయ కార్మికులు 5 ఎకరాల వరి కోసి వచ్చిన ఆదాయాన్ని కమ్యూనిస్టు పార్టీ నిధికి యిచ్చారు.

స్థానిక కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు శ్రీయుతులు సికిలే రామన్న, శ్రీ కాకర్ల రాధాకృష్ణ, పెరికెల కేశవరావు, పెరికెల, మహంకాళి, చదువాసుల బులివెంకన్న, పరిచ్చ పుంగన్న, కోరాడ అప్పలస్వామి పిల్లి నరసన్న తదితరులు పాల్గొన్నారు.



అల్లాపురం దావాజీగూడెం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘ నిధికి వరికోతల దృశ్యం

సంవత్సరంలో 26 వేల అపరేషన్లు

కృష్ణాజిల్లాలో

మచిలీపట్నం, డిసెంబరు 19

కృష్ణాజిల్లాలో ఈనెల 10వ తేదీనాటికి ఒక సంవత్సరంలో మొత్తం 26.587 కుటుంబనియంత్రణ ఆపరేషన్లు నిర్వహించారు. జిల్లాకలెక్టర్ శ్రీ ఎ.ఎస్. రావు అధ్యక్షతన ఇక్కడ జరిగిన జిల్లా స్థాయి కుటుంబనియంత్రణ సమీక్ష కమిటీ సమావేశంలో పై విషయం తెలిపింది. ఈజిల్లాలో 1977 మార్చి ఆఖరు నాటికి నిర్వహించవలసిన కుటుంబనియంత్రణ ఆపరేషన్ల లక్ష్యం 34 వేలు.

చల్లపల్లి, అవనిగడ్డ, మచిలీపట్టణం,గుడివాడ, పామర్రు, పద్రపాక, నూజివీడు, విస్సన్నపేట, నందిగామ, జగ్గయ్యపేట, మైలవరంలో ఈ నెల 20 నుంచి జనవరి 20 వరకు ప్రత్యేక కుటుంబనియంత్రణ శిబిరాలు నిర్వహించటానికి సమావేశంలో నిర్ణయించారు

తుపాను బాధితులకు రుణాలు

ఇటీవల తుపాను సందర్భంగా ఇప్పు నష్టపోయిన వారికి ఒక్కొక్క కుటుంబానికి రు. 100 చొప్పున మచిలీపట్నం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అప్పు అందచేసింది.

మొత్తం 208 కుటుంబాలకు పై విధంగా రుణ సహాయం అందచేసింది.

లారీ క్రిందపడి ఒక వ్యక్తి మృతి

పోలవరం, డిసెంబరు 19

తూర్పు గోదావరిజిల్లా వెంకటాపురం పంచదార ఫ్యాక్టరీకి చెరుకు తీసుకు వెళుతున్న లారీ ఈ నెల 14 వ తేదీన శ్రీ గొర్రెల సాంబశివరావు పైగా వెళ్ళింది.

సాంబశివరావు, ఆయన తమ్ముడు పంచదార ఫ్యాక్టరీ పనినుండి తిరిగి ఇంటికి సైకిల్‌పై వెళుతున్న సందర్భంలో ఈ దుర్ఘటన జరిగింది. లారీ నెంబర్ ఎ. ఎ. ని 257.

పోలవరం సబ్‌ఇన్‌స్పెక్టర్ లారీ డ్రైవరును అరెస్టుచేసి, కేసు దర్యాప్తుచేస్తున్నారు. పంచదార ఫ్యాక్టరీలో పిస్తుసు 12 గంటలు పనిచేస్తున్నట్లు తెలుస్తుంది.

రు. 5000/- విలువైన బహుమతులు గెలవండి !

సహాయం కొరకు (ఎంట్రీ ఫీ లేదు)

మొత్తం 38గల నమూనా మొదటిబహుమతి: 1 టెలివిజన్ లేక రు. 3000/-, 2వ బహుమతి: (4) టేపురికార్డరు, లేక రేడియోగ్రాం. 3వ కన్సొలేషన్ బహుమతులు రు. 270/- చేసే 3 బాండ్ నేషనల్ హెచ్ ట్రాన్సిస్టర్ సెట్ సగంధర కే. ప్రమోటర్ల నిర్ణయమే చివరిది. మొట్టమొదట చేరినఎంట్రీకి రిస్టువాచి ప్రత్యేక బహుమతి. మీరు చేయవలసినది: నమూనాలో ఇచ్చిన ప్రకారం సాదా కాగితంపై 16 ఖాళీ గదులనుగీయండి. 3 (మూడు) నుండి 18 (పదునెనిమిది) వరకు అంకెలను ఒకఅంకె ఒకసారిమాత్రమే ఉపయోగించిఏటు కూడినా మొత్తం 4 (నలుబదిరెండు) వచ్చునట్లు పూర్తిచేయాలి. ఫలితాల తరువాతగెలుపొందినవారికిపోస్టేజి, ప్యాకింగ్ ఛార్జీలుచెల్లించుటకు తెలియజేయబడుతుంది. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో పంపండి. ఉచిత ఫలితాలకు వ్రాయండి. ఒక కుటుంబం ఒకఎంట్రీనే పంపాలి. లావాదేవీలుఢిల్లీ కోర్టులో. ముగింపు 4-1-1977.

2	17	14	5
12	7	8	11
9	10	13	6
15	4	3	16

VOICE ELECTRONICS (VA.42)
8834, Multani Daanda, New Delhi-110055.

శ్రద్ధాంజలి

ప్రకాశంజిల్లా తిమ్మసముద్రం
గ్రామ వాస్తవ్యురాలు
శ్రీమతి కరణం
నాగరత్నమ్మ గారు
చీరాల రవి నర్సింగ్ హోంలో
ది 9-12-76 గురువారం
స్వర్గస్థురాలైరి.
వీరి వయస్సు 71 సం॥లు.

వీరు గొప్ప దాతలు. ఒంగోలు పట్టణమున 1972లో తమ అల్లుడు, కూతురు పేర్లతో స్థాపించబడిన "వెలిది వెంకటేశ్వర్లు & మంగమ్మ కళాశాల"కు రు. 1,50,000 లు విరాళము యిచ్చి కళాశాల వ్యవస్థాపకురాలైరి. ఈమె కుమార్తె కీ. శే. మంగమ్మగారు కూడా ఈ కళాశాలకు రు. 1½ లక్షకుపైన ధనమును యిచ్చుటయేగాక, తన యావదాస్తిని కరణం రామయ్య & నాగరత్నమ్మ ధర్మసంస్థకు సంక్రమింపజేసి, విద్యా వైద్య సహాయములు, పేద విద్యార్థులకు సహాయము వగైరా ఆశయములు గలిగి ఆ సంస్థకు వ్యవస్థాపకురాలైరి. శ్రీమతి నాగరత్నమ్మగారు, కీ.శే. వెలిది వెంకటేశ్వర్లు, కీ. శే. మంగమ్మగార్లు తమ స్వగ్రామము అయిన తిమ్మసముద్రము నందు ఉన్నతపాఠశాల నిర్మాణమునకు రు. 10,000 లు విరాళము, రెండు ఎకరముల భూమినిచ్చిరి. శ్రీమతి నాగరత్నమ్మగారు తమ యావదాస్తిని "శ్రీ కరణం రామయ్య & నాగరత్నమ్మ ధర్మసంస్థ" తిమ్మసముద్రమునకు సంక్రమింపజేసిన మహాధన్యురాలు. ఈమె తన కుమార్తెతోపాటు శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానమున కుటీరము, వృషిశేశ్వరమున గది నిర్మించి దైవభక్తిని ప్రకటించిన భక్తురాలు. స్త్రీ సంక్షేమము కొరకు వేటపాలెములోని దేశాయిపేటనందు ప్రసూతికేంద్రమును, విద్యార్థుల ఉపయోగార్థము విజయవాడ 'లయోల కళాశాల'లో హాస్టలు గదులు కట్టించి తమ సంఘ సేవాతత్పరతను తెలిపిరి. వారి ఆత్మకు శాంతి చేకూర్చ వలసిందిగా భగవంతుని ప్రార్థించుచూ శ్రద్ధాంజలి ఘటించుచున్నాము.

ఇట్లు

వెలిది వెంకటేశ్వర్లు & మంగమ్మ కళాశాల
పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు,
ప్రిన్సిపాలు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది
మరియు విద్యార్థిని, విద్యార్థులు.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు పి. డబ్ల్యు. డి. రిజిష్టర్డు కాంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధి చెందిన ఫరములనుండి సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం దారునిచే కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1.	బెల్లంపల్లి డివిజన్ సంబారంవద్ద మహావీర్ ఖని నెం 5 ఇన్‌క్లైన్‌కు డ్రైవింగ్ ఇన్‌క్లైన్‌కు షెడ్ల పని, మానసరీ సైడ్‌వాల్సు మరియు ఆర్చ్‌డ్ రూఫ్ నిర్మాణం.	రు. 2,33,000/-	రు. 4,760/-	రు. 20/-	[illegible]	12 నెలలు

1. టెండరు ఫారములు 3-1-1977 సాయంత్రం 4 గంటల వరకు అమ్మబడును.
2. టెండర్లు 4-1-1977 సాయంత్రం 5 గంటలవరకు స్వీకరించబడును.
3. టెండరు 7-1-77 మధ్యాహ్నము 12.00 గంటలకు తెరువబడును.
4. టెండరు ఫారములు వాటితోపాటు పరిమాణము మరియు నమూనాలు కొరకు పనికి ఎదురుగా చూపిన మొత్తం అకౌంట్సు ఆఫీసర్ (1) ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పోస్టు, లేదా అడిషనల్ జనరల్ మేనేజర్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ బెల్లంపల్లి పోస్టు లేదా అడిషనల్ జనరల్ మేనేజరు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రామగుండం డివిజను పోస్టు, గోదావరి ఖని వారికిఆఫీసు పనిచేయు రోజులలో ఉదయం 9.00 గంటలనుండి సాయంత్రం 4.00 గంటల లోపల చెల్లించి పొందవచ్చును.

ఎర్నెస్టుమనీ డిపాజిట్‌ను అకౌంట్సు ఆఫీసర్ (1) కొత్తగూడెం కాలరీస్ లేదా అడిషనల్ జనరల్ మేనేజరు బెల్లంపల్లి కాలరీస్ బెల్లంపల్లి లేదా అడిషనల్ జనరల్ మేనేజరు రామగుండం డివిజన్ పోస్టు, గోదావరి ఖని వారికి నగదు చెల్లించిగాని లేదా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ వారిపేర ఎండార్స్ చేసిన బ్యాంకు ఫిక్సెడ్ డిపాజిట్ రసీదు దాఖలు చేసిగాని పొందవచ్చును. ఎర్నెస్టుమనీ రసీదు లేక బ్యాంకు ఫిక్సెడ్ డిపాజిట్ రసీదు టెండరుకు జతపరచి పంపాలి. టెండరువున్న సీలు కవరుమీద దీని రిఫరెన్సు వ్రాయాలి. అట్లు చేయనట్లయితే టెండరు అంగీకరించబడదు. ఎర్నెస్టుమనీ క్రింద పెండింగ్ బిల్సు, డిపాజిట్లు సర్దుబాటు చేయమని వచ్చిన అభ్యర్థనలు అంగీకరించబడవు. బ్యాంకు గ్యారంటీయు అంగీకరించబడవు.

ఏ కారణాలు తెలుపకనే ఏ టెండరునైనా పూర్తిగా లేక పాక్షికంగా అంగీకరించుటకు లేనా ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు క్రింది సంతకందారుకి అధికారము కలదు.

కాంట్రాక్టర్లు 1970 కాంట్రాక్టు లేబరు చట్టం (రెగ్యులేషన్ అండ్ అబాలిషన్) మరియు 1971 కాంట్రాక్టు లేబర్ సెంట్రల్ నిబంధనలు (రెగ్యులేషన్ అండ్ అబాలిషన్) క్రింద రిజిష్టరయినట్లు లైసెన్సు పొందాలి.

కొత్తగూడెం కాలరీస్ }
తేది. 7-12-1976 }

జనరల్ మేనేజర్

100 Advt 76-77/14-12-76.

ప్రజల మిత్రులుగా పోలీసులు

శ్రీ ఓం మెహతా ఉద్ఘాటన

జైపూర్, డిసెంబర్ 19

పోలీసులు ప్రజలకు స్నేహితుల వలే మెలగాలని, పోలీసు, ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత ప్రజలకు సేవ చేయడమేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ ఓంమెహతా నిన్న ఇక్కడ చెప్పారు.

రు. 6.5 లక్షల వ్యయంతో నిర్మించే రాజస్థాన్ పోలీస్ అకాడమీ స్టేడియంకు ప్రారంభోత్సవం చేస్తూ అత్యవసర పరిస్థితి ప్రకటించిన తర్వాత మిసాతో సహా పోలీసులకు విశేష అధికారాలు లభించాయని వీటిని దుర్వినియోగం చేయరాదని ఆయనఅన్నారు.

పోలీస్ నిర్వహణ, సీనియర్ అధికారులు ఈ అధికారాలను దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయన అన్నారు.

భారత భూగర్భ సర్వే కార్యక్రమాలు

శ్రీ యాదవ్ ప్రశంస

కలకత్తా, డిసెంబర్ 18

భారత భూగర్భ సర్వే కార్యక్రమాలు విస్తృతంగా మరింత సమర్థవంతంగా వుండేందుకు తన పరిశోధనలను అభివృద్ధి చేయాలని కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ చంద్రజిత్‌యాదవ్ నేడు విజ్ఞప్తి చేశారు.

భారత భూగర్భ సర్వే 125వ వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ అనేక అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశాలు శాస్త్ర సాంకేతిక వనరుల ఆధారంగా అన్ని రంగాలలో గుత్తాధిపత్యాన్ని సంపాదించుకొనేందుకు ప్రయత్నిస్తున్నాయని, వాటిని న్యాయం, సమానత్వం ప్రాతిపదికగా పంచుకొనేందుకు కృషి చేయాలని అన్నారు.

రెండు రోజులు జరిగే ఈ ఉత్సవాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి, అల్జీరియా, కెనడా, జెకొస్లొవేకియా, హంగరీ, నేపాల్, ఫిలిప్పయిన్స్, స్పెయిన్, టాంజానియా, థాయిలాండ్‌ల నుండి ప్రతినిధులు హాజరౌతున్నారు.

మరింత న్యాయమైన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటు చేయాలన్న జాతీయ విధానం అమలులో భారత భూగర్భసంస్థ ఒక ముఖ్యమైన సాధనమని ఆయన చెప్పారు.

పట్టణం వెలుపల స్టీల్ యార్డు, టింబరు యార్డుల ఏర్పాటు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, డిసెంబరు 19

విజయవాడలోవున్న టింబరుడిపోలు, ఇనుప కొట్లను పట్టణం వెలుపలకు పంపేందుకై మునిసిపాలిటీ ప్రయత్నిస్తున్నది.

పాతబస్తీలోవున్న ఇనుము ఎగుమతి, దిగుమతుల వలన ఆ ప్రాంతం అంతా యిరుకుగా తయారయింది. విచక్షణారహితంగా ఎగుమతులు, దిగుమతులు జరుపడంవలన రోడ్లు త్వరగా పాడైపోతున్నవి.

పాలప్రాజెక్టు, రైల్వేలైను సమీపాన భవానీపురం వెనుక ప్రాంతాలలో "స్టీల్ యార్డు"ను ఏర్పాటు చేయాలని మునిసిపాలిటీ ప్రయత్నిస్తున్నది. స్టీల్ అసోసియేషన్‌తో యిందుకు సంబంధించి సంప్రదింపులు జరుపుతున్నది.

టింబరు డిపోలు, సామిల్లుల సమీపాన రోడ్లు యిరుకుగా తయారవుతున్నాయని, కలపను యథేచ్ఛగా రోడ్లపై పడవేస్తున్నట్లు మున్సిపాలిటీఅభిప్రాయపడుతున్నది. ఏలూరు రోడ్డులో యిది చాలా యిబ్బందికరంగా తయారయింది. దీనిని నివారించటానికి "టింబరుయార్డు"ను నిర్మించాలని మున్సిపాలిటీ యోచిస్తున్నది.

పూజారుల గృహం నుండి రు. 20 లక్షల సొమ్ము స్వాధీనం

బొంబాయి, డిసెంబర్ 19

మధ్యబొంబాయిలో అయిదుగురు పూజారులు వుండే ఒక ఇంటిపై ఆదాయపుపన్ను అధికారులు దాడిచేసి రు. 20 లక్షలకుపైగా విలువచేసే నగలు నాణాలు, నగదు స్వాధీనం చేసుకున్నారు.

ఈ పూజారులలో ఎవరూ ఆదాయపు పన్ను చెల్లించడం లేదు.

అధికారులు సోదాచేసి రు. 15 లక్షల విలువగల నగలు, రు. 3 లక్షల విలువగల 200 కిలోల వెండిపాత్రలు, రు. 2 లక్షల 45 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఒక లాకరును స్వాధీనం చేసుకొని యింటిలో కొంతభాగానికి సీలువేశారు.

ఈ పూజారుల గదులలో దిగుమతి చేసుకున్న టెలివిజన్ సెట్లు, ఎయిర్ కండిషనర్లు, టేప్ రికార్డర్లు, సినీమా యంత్రాలున్నాయని, నీరికి కారులు కూడా వున్నాయని ఆదాయపు పన్ను వర్గాలు తెలిపాయి.

గురువారం మధ్యాహ్నం నుండి శుక్రవారం రాత్రివరకు 30 గంటలపాటు ఇంటిని సోదా చేశారు. తిరిగి సోమవారం సోదా కొనసాగుతుందని ఆ వర్గాలు తెలిపాయి.

ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ శ్రీ రామస్వామి అనుమతితో తనిఖీ విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వి. ఆర్. వైద్య సోదా నిర్వహించారు.

కువాయత్‌లో పట్టణవాటిక నిర్మాణం

భారత్ సంస్థకు అప్పగించే యోచన

బొంబాయి, డిసెంబర్ 19

అర్దియాలో రు. 2,300 కోట్లతోనిర్మించతలపెట్టిన పట్టణ వాటిక నిర్మాణం మొత్తం పనిని కువాయత్ జాతీయ గృహ నిర్మాణ సంస్థ భారత ప్రభుత్వరంగ సంస్థ అయిన ఇంజనీర్స్ ప్రాజెక్టు అఫ్ ఇండియా (ఇ. పి. ఐ.) కి అప్పగించాలని ఆసక్తితో వున్నది.

ఇటీవల కువాయత్‌లో పర్యటించిన పౌరసరఫరాల మంత్రి శ్రీ ఎ. సి. జార్జికి కువాయత్ గృహనిర్మాణ శాఖ మంత్రి తన ఆసక్తిని వెల్లడించడం జరిగింది.

రు. 230 కోట్లు వ్యయమయ్యే ఈపట్టణ వాటిక మొదటిదశ నిర్మాణానికి అంతర్జాతీయ పోటీలో ఇ.పి.ఐ ఇప్పటికే అర్హత పొందిందని మంత్రి శ్రీ జార్జి సమాచార్ విలేకరికి నేడు తెలియచేశారు.

కువాయత్ జాతీయ గృహ నిర్మాణ సంస్థ నిర్ణయించిన కాలపరిమితిలో మొదటి దశ పని ప్రారంభం అయ్యిందని ఆ పని విధానం నచ్చడంతో మొత్తం ప్రాజెక్టుపనిని కూడా కువాయత్, ఇ.పి.ఐ. కి అప్పగించదలచిందని శ్రీ జార్జి తెలియ చేశారు.

ఈ మొత్తం ప్రాజెక్టు 10 దశలుగా విభాగం చేయబడిందని, ప్రతి దశ నిర్మాణానికి అంతర్జాతీయంగా పాట పెట్టబడుతుందని ఆయన తెలియచేశారు.

సుప్రీంకోర్టు జడ్జిగా శ్రీ కైలాసం

న్యూఢిల్లీ, డిసెంబరు 18

మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. యస్. జి. కైలాసంను సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తిగా రాష్ట్రపతి శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ నేడు నియమించారు.

వర్ధమాన దేశాల మేధావుల వలసనుండి 3 వేల కోట్ల డాలర్ల లాభంపొందిన అమెరికా

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 19

1961-7: దశాబ్దంలో "విరివిగా" వర్ధమాన దేశాలనుండి అమెరికా 3 వేల కోట్ల డాలర్ల విలువగల సాయం జర్రుకుంది.

ఎటువంటి చడీ చప్పుడూ లేకుండా ఈసాయం అందింది. లాంఛనప్రాయమైన ఎటువంటి ఒప్పందాలు లేకుండానే ఇది జరిగిపోయింది.

రుణాలు, యంత్రాలు, ఆహారధాన్యాల, రూపంలో గాదు సుమా ; అత్యంత నిపుణతగల మానవశక్తి రూపంలో అది జరిగిపోయింది. వర్ధమాన దేశాలనుండి మేధావుల వలస పోవడంవల్ల అమెరికా ఈ నికరదాయాన్ని గడించింది.

అదే విధంగా కెనడా 6 వేల కోట్ల డాలరు. బ్రిటన్ 350 కోట్లడాలర్లు గడించినటు ఐక్యరాజ్యసమితి నివేదికవల్ల తెలుస్తోంది. అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు తమ సొంత డాక్టర్లు, ఇంజనీర్లు, టెక్నీషియన్లు, యితర స్పెషలిస్టులకు శిక్షణ ఇవ్వడానికి పై మొత్తాలను ఖర్చు చేయాల్సి వుండేది.

సామాజిక అభివృద్ధికి సంబంధించి వచ్చే నెలలో జరిగే సమావేశానికి ఈ నివేదిక తయారు చేయబడింది.

దశాబ్దంలో వర్ధమాన దేశాల నుండి వలస వెళ్ళిన మొత్తం 3 లక్షల మంది శాస్త్రవేత్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు, యితర స్పెషలిస్టులలో 2,30,000 మంది అమెరికా, బ్రిటన్, కెనడాలకు వెళ్ళడం జరిగింది.

అందులో దాదాపు సగం మంది ఆసియా నుండి ప్రధానంగా భారత్, ఫిలిప్పైన్స్‌నుండి వెళ్ళినవారేనని నివేదిక తెలిపింది.

నూనెధర పెంపువల్ల భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం

న్యూఢిల్లీ, డిసెంబరు 19

నూనె ఎగుమతి దేశాలు వర్ధమాన దేశాల ప్రయోజనాలను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటే తప్ప నూనె ధరల పెంపువల్ల భారత ఆర్థిక వ్యవస్థపై ప్రతికూలమైన ప్రభావం వుంటుంది.

పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా విదేశాంగ శాఖ ప్రతినిధి పై విషయాన్ని తెలిపారు.

అయితే ఈ దిశగా కొన్ని చర్యలను ఒపెక్ దేశాలు చర్చించి, కొన్ని నిర్ణయాలు చేసినట్లు భారతదేశం భావిస్తున్నదని అన్నారు.

అందుచేత నూనెధరల పెంపుపై వ్యాఖ్యానించే ముందు ఈ నిర్ణయాల వివరాలకోసం ఎదురు చూస్తున్నామని చెప్పారు.

కేరళ మంత్రివర్గంలో ఖాళీ

లైజాన్ కమిటీచే నిర్ణయం వాయిదా

కొచ్చిన్, డిసెంబరు 18

కె.యం. జార్జి మృతివల్ల కేరళ మంత్రివర్గంలో ఏర్పడిన ఖాళీలో మరో కేరళ కాంగ్రెస్ ప్రతినిధిని చేర్చుకొనే విషయమై నిర్ణయాన్ని కేరళ అధికార ఐక్యసంఘటన లైజాన్ కమిటీ నేడు వాయిదా వేసింది.

సమావేశా నంతరం లైజాన్ కమిటీ కన్వీనర్, కె. పి. సి. సి. ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. వరదరాజన్ నాయర్ ఈ విషయాన్ని పత్రికలవారికి చెప్పారు.

తిరిగి సమావేశం జరిగే తేదీని నిర్ణయించలేదని ఆయన చెప్పారు.

సమావేశానికి హోం శాఖ మంత్రి శ్రీ కె. కరుణాకరన్ అధ్యక్షత వహించారు. కె. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంథోనీ కూడా హాజరయ్యారు.

కేరళ కాంగ్రెస్ మినహా ఐక్య సంఘటనలో భాగస్వామ్య పార్టీల ప్రతినిధులందరు సమావేశానికి హాజరయ్యారు.

భోపాల్‌లో ఎలక్ట్రానిక్ ట్రంక్ ఎక్స్ఛేంజి

మంత్రి డాక్టర్ శర్మ వెల్లడి

భోపాల్, డిసెంబరు 19

దేశంలో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ ట్రంక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజి ప్రయోగాత్మకంగా భోపాల్‌లో నెలకొల్పడం జరుగుతుందని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ శంకర్‌దయాళ్‌శర్మ నేడిక్కడ ప్రకటించారు.

సాంకేతిక పరమైన చిక్కులవల్ల దీనిని నెలకొల్పడానికి రెండు మూడు సంవత్సరాలు పట్టవచ్చని ఆయన చెప్పారు.

భోపాల్-నాలుగు జిల్లా కేంద్ర కార్యాలయాలైన రాయ్‌పూర్, గ్వాలియర్, విదిశ, హోషంగాబాద్‌ల మధ్య నేరుగా ట్రంక్ సర్వీసును ప్రారంభిస్తూ ఆయన పై విషయం వెల్లడించారు.

యిక్కడి సెంట్రల్ టెలిగ్రాఫ్ కార్యాలయం నూతన భవనానికి కూడా ఆయన శంకుస్థాపన చేశారు.

భారత ఆర్థిక వ్యవస్థలో గుణాత్మకమైన మార్పులు

ఫిక్కీ అధ్యక్షులు శ్రీ అరుణాచలం ప్రసంగం

కలకత్తా, డిసెంబరు 19

భారత ఆర్థిక వ్యవస్థలో గత సంవత్సర కాలంలో స్పష్టమైన, గుణాత్మకమైన మార్పులు తీసుకు రావడం జరిగిందని భారత వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎం. వి. అరుణాచలం తెలియజేశారు.

షెకెలా స్వర్ణోత్సవాల సందర్భంగా షెకెలా తూర్పు మండలం మహాసభను నిన్న శ్రీ అరుణాచలం ప్రారంభిస్తూ పైవిధంగా అన్నారు. త్వరలో భారత్ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోని స్థిరమైన ఆర్థిక వ్యవస్థలలో ఒకటి కాగలదని విశ్వసించటానికి బలమైన కారణాలున్నాయని అన్నారు.

ఆర్థికాభివృద్ధికి సరైన వాతావరణం కల్పించబడింది. ఉత్పత్తిని కొనసాగించడమే కాక, నూతన ఉత్పత్తి శక్తిని సృష్టించేందుకు అనేక చర్యలు తీసుకోబడ్డాయి.

ఉపాధి అవకాశాలు పెంపుచేయబడ్డాయి. వినిమయ వస్తువులకు, అదేవిధంగా పారిశ్రామిక వస్తువులకు గిరాకీ పెరిగిందని అన్నారు.

ఈ చర్యలవల్ల మంచి ఫలితాలు సాధించబడ్డాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ఆర్థిక సుస్థిరత సాధించబడింది. ప్రభుత్వ రంగ పరిశ్రమలు గుర్తించదగిన విజయాలు సాధించాయి. ఎగుమతులు నూతన దశకు చేరుకున్నాయి. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని ఉత్పత్తిని పెంచటానికి పరిశ్రమలు కృషి చేయగలవని అన్నారు. అయితే రుణాలపై ఆంక్షలు, అధిక వడ్డీరేటు ఆందోళన కలిగిస్తున్నవని చెప్పారు.

తూర్పు మండలంలో పారిశ్రామిక అభివృద్ధికి గల అవకాశాలను ఆయన వివరించారు. వాణిజ్యవేత్తల బాధ్యతలను గుర్తు చేస్తూ, పారిశ్రామిక అభివృద్ధి ద్వారా, ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలను పెంపొందించాలన్నారు.

స్వర్ణోత్సవాల కమిటీ అధ్యక్షులు శ్రీ ని ఎం. బిర్లా సమావేశాకి ప్రారంభోత్సవం చేస్తూ ప్రపంచంలో గృహ నిర్మాణం ఆటో మొబైల్ పరిశ్రమలు అధికంగా ఉపాధిని కల్పించే పరిశ్రమలని అన్నారు. జనాభా పెరుగుతున్న కొద్దీ ఇళ్ళసమస్య పెరుగుతుందని, అందుచేత ఈ సమస్యను పరిష్కరించటానికి, నిరుద్యోగ సమస్యను పరిష్కరించటానికి గృహ నిర్మాణానికి అవసరమగు పథకాలను నరఫరా చేయటానికిపెద్ద ఎత్తునపారిశ్రామికీకరణ అవసరమని అన్నారు

భారత్‌కు 75 లక్షల డాలర్ల గ్రాంట్

ఉమ్మడి మార్కెట్‌చే

లండన్, డిసెంబరు 19

యూరోపియన్ ఉమ్మడి మార్కెట్‌లో సభ్యులుకాని వర్ధమాన దేశాలకు సహాయం చేసే ప్రాజెక్టులో భాగంగా, భారత్‌కు 75 లక్షల డాలర్ల సహాయం లభిస్తుంది.

దానికి సంబంధించిన ఒప్పందంపై బ్రస్సెల్స్‌లో యూరోపియన్ కమిషనర్ శ్రీ క్లాడ్ షెస్సాన్, భారత రాయబారి కె. వి. లాల్‌లు సంతకాలు చేశారు.

భారత్‌తోపాటు ఈ సహాయం పొందేటు దేశాలలో పాకిస్తాన్ బంగ్లాదేశ్ లున్నాయి. ఈ సహాయాన్ని భారత్-ఉత్తర ప్రదేశ్, గుజరాత్‌లలోని మూడు వర్షాభావానికిగురైన జిల్లాలలో వినియోగిస్తుంది.

వర్ధమాన దేశాల అవసరాలతో పోల్చి చూసినట్లయితే ఈ సహాయం చాలా తక్కువని ఉమ్మడి మార్కెట్ గుర్తించిందని, అయితే యిది ప్రారంభం మాత్రమే కొబట్టి భవిష్యత్తులో ఈ సహాయం పెరిగే అవకాశముందని షెస్సాన్ చెప్పారు.

తెల్ల మచ్చలు
తెల్లమచ్చలపై మా మందు వాడిన 3 రోజులకే మామూలు రంగుకు వచ్చును. ఒక మోతాదుమందు ఉచితంగా పొందండి. మొత్తం కోర్సుకు మీ ఆర్డర్లను పంపండి. మీ పూర్తి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.
Kanchan Aushdhalaya. 5
P.o. Katrisarai (gaya)


డిసెంబర్ 24 విడుదల!
బాల్యకాలం తర్వాత రాజ్‌కుమార్ యాక్షన్ హీరోగా నటించి బొంబాయి బాక్సాఫీసు రికార్డులను బ్రేక్ చేసాడు!
బ్రిజ్ దర్శకత్వంలో
డైనమో ఇంటర్నేషనల్స్
ఏక్ సే బఢ్‌కర్ ఏక్
నవీన్‌నిశ్చల్, అశోక్‌కుమార్ మరియు షర్మిలాటాగోర్, దేవేన్‌వర్మ
సంగీతం కళ్యాణ్‌జీ ఆనందీజీ
రాజశ్రీ పిక్చర్స్
ఈస్ట్‌మన్‌కలర్


రావుగోపాలరావు రసాల రహస్యం!
నిత్యయవ్వనానికి యాపిల్‌రసం-
ధాతుపుష్టికి ఖర్జూరపురసం-
కులాసాలకి, విలాసాలకి అనాస్‌సాహారసం-
ఆయాసానికి, ఆనందానికి అనాసరసం-
అన్నిరసాల సమ్మేళన సారం.....
మారుతీ ప్రొడక్షన్స్
రాజా
ఈస్ట్‌మన్‌కలర్
చిత్రంలో చూడండి!
నిర్మాత ఎ.లక్ష్మీకుమార్ B.Sc.
దర్శకత్వం కె.రాఘవేంద్రరావు B.A.
లక్ష్మీ ఫిలింస్
LAKSHMI PUBS



సహాయం చేయండి!
అది విదేశ పర్యాటకులకు ఆకర్షణ

భారతదేశం ఎల్లప్పుడు స్నేహదాయకమైన దేశంగానే ఉంది. అప్పుడప్పుడు మీ వంటి స్నేహితులనుంచి లభించే చిన్నచిన్న సహాయం విదేశ పర్యాటకులకు ఎంతో తోడ్పడుతుంది. వారు మనదేశం చూడటానికి తమ దేశాలను వదిలివచ్చిన అతిథులు కదా !

అందువల్ల, సహాయపడటానికి ప్రయత్నించండి. తద్వారా మీరు, విదేశ పర్యాటకులకు స్వాగతం చెప్పడంలో దేశానికి సహాయపడతారు. వారు గత ఏడాది విదేశ మారక ద్రవ్య రూపేణా మన దేశానికి రు. 104 కోట్లకు పైగా ఆర్జించి పెట్టారు. ఈ ఆదాయం మరింతగా పెరిగే అవకాశం ఉంది.

అదీగాక, పరులకు సహాయపడటం ఆనంద దాయకం కదూ ? అది విదేశ పర్యటకులను మనం ఆకర్షించే గొప్ప మార్గాలలో ఒకటి.

భారత ప్రభుత్వపు పర్యాటక విభాగం తరపున
ఇండియా టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్

CM-415 (1) Tel

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖ, సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయము,
ఇరిగేషన్ సర్కిల్, గుంటూరు,

టెండరు నోటీసు

No. 5E/DB/DI/17—76-77/2642 M   Dt. 16—12—76

1. ఈ దిగువ నుదహరించిన పనికి లంప్సమ్ ఫారములతో సీల్డు టెండరు రిజిష్టర్డ్ కంట్రాక్టర్లనుండి పేర్కొనిన వరమును నుండి దిగువ సంతకముదారుచే ది. 12-1-77 సాయంత్రము 3-00 గంటల వరకు తీసుకొని అదేరోజు సాయంత్రము 4-00 గంటలకు గుంటూరు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు పెట్టుటకు అర్హతగల కంట్రాక్టరు	దరావత్తు సొమ్ము	బ్యాంకు గ్యారంటీ ఇవ్వ వలసినసొమ్ము	పని పూర్తి చేయవలసిన కాలం	అమ్మకపు పన్నుతో సహా టెండరు షెడ్యూలు ఖరీదు. (వాపసు చేయ బడదు)
I	ప్రకాశంజిల్లా, కనిగిరి తాలూకాలో గొల్లపల్లి గ్రామమువద్ద పాలేరుమీద కొత్త తటాకము నిర్మించుట					
(1)	చెరువుకట్ట 225 మీటర్ల నుండి 445 మీటర్లవరకు నిర్మించుట.	2 వ తరగతి ఆపైన	రు. 12,560	రు. 8,370	9 నెలలు	రూ. పై. 92 18
II	హెచ్. వి. వియరు నిర్మించుట	డిటో	12,375	8,200	9 నెలలు	92.1[illegible]

2. టెండరు డాక్యుమెంట్ల కొరకు దరఖాస్తులు ఈ కార్యాలయములో 6-1-77 వరకు ఆఫీసు పనిచేయు దినములలో ఉదయము 10-30 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు తీసుకొనబడును. సదరు తేదీ తరువాత చేయు దరఖాస్తులు అంగీకరించబడవు. దరఖాస్తుదారులు సదరు దరఖాస్తునకు తాము రిజిష్టర్డు కాంట్రాక్టరు అయిన విషయము తెలుపుకొను నకలు జతపరచవలెను. లేదా టెండరు షెడ్యూలు తీసుకొను లోపల ఇవ్వవలెను. లేని యెడల టెండరు షెడ్యూల్సు ఇవ్వబడవు. సరియైన చలానా లేకుండా ఇచ్చు దరఖాస్తులు అంగీకరించబడవు. టెండరు షెడ్యూలు సూపరింటెండింగు ఇంజనీరు గుంటూరు వారి కార్యాలయములో 8-1-77 నుండి 10-1-77 వరకు ఆఫీసు పనిచేయువరకు అమ్మబడును.

3. టెండరు షెడ్యూలు ఖరీదు 882 క్యాష్ రెమిటెన్సు, ప. డబ్ల్యు. డి. రెమిటెన్సు, 111 అదర్ రెమిటెన్సెస్ ను సదరు కంట్రాక్టరు ఇరిగేషన్ డివిజను ఒంగోలు వారి పేర సబ్ ట్రెజరీలో చెల్లించి సదరు చలానాను టెండరు షెడ్యూలు కొరకు పెట్టుకొను దరఖాస్తుకు జతపరచవలెను. టెండరు షెడ్యూలు స్వయముగా గాని, అధికారము పొందిన ఏజంట్ల ద్వారా గాని పొందవచ్చును. టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసుయివ్వబడదు. టెండరు షెడ్యూలు పోస్టుద్వారా పంపబడవు.

4. ఎటి కారణము తెలుపకుండా ఏ టెండరునైనను, లేదా అన్ని టెండర్లనైనను ఏ దశయందైనా నిరాకరించుటకు గుంటూరు ఇరిగేషన్ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వారికి సంపూర్ణాధికారము కలదు.

5. ఇతర వివరములు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నందు ఆఫీసు పనిచేయు దినములలో చూడను కొన వచ్చును.

(సం) ఎ. కె. రాజు
సూపరింటెండింగు ఇంజనీరు
ఇరిగేషన్ సర్కిలు, గుంటూరు

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటరు, అండ్ పబ్లిషరు : టి. వెంకటేశ్వరరావు. ఎడిటరు : ప. రాఘవాచారి, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 620004. R. No. 1138/57